ఈనాడు నిజామాబాద్

మంగళవారం 2 జనవరి 2018 | 16 పేజీలు



కొత్త ఏడాదిని పురస్కరించుకొని మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి సోమవారం హైదరాబాద్‌లో సీఎం కేసీఆర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. **- న్యూస్‌టుడే, నిజామాబాద్ అర్బన్**



కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు.. ఇన్‌ఛార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి కేక్ కోశారు. సంక్షేమ పథకాలకు అర్హులైన వారికి అందేవిధంగా చూడాలని అధికారులను కోరారు. **- న్యూస్‌టుడే, ప్రగతి భవన్**



ఆలయాల్లో సందడి

.. వివరాలు 16లో ..

పోలీసులకు గ్రేడింగ్

- ఠాణాల్లో అందుతున్న సేవలపై అభిప్రాయ సేకరణ
- వీటి ఆధారంగా ర్యాంకులు, కౌన్సెలింగ్

ఈనాడు డిజిటల్, కామారెడ్డి

ఠాణాల్లో ఫిర్యాదుదారుల పట్ల పోలీసులు ఏవిధంగా ప్రవర్తిస్తున్నారు ? సేవలు ఎలా ఉన్నాయి ? పారదర్శకంగా ఉంటున్నారా ? విషయాలపై ఫిర్యాదుదారుల నుంచి థర్డ్ పార్టీతో అభిప్రాయ సేకరణకు సిటిజన్ ఫీడ్‌బ్యాక్ **(మిగతా 2లో)**



ఖమ్మం జిల్లా అశ్వారావుపేట మండలం ఊట్లపల్లిలో జరిగిన ప్రమాదంలో బిచ్కుందకు చెందిన సందీప్(17) మృతిచెందగా.. సతీష్ గాయపడ్డాడు. బాన్సువాడ పట్టణంలో వృత్తివిద్యా కళాశాలలో చదువుతున్న వీరు స్నేహితులతో కలిసి విహారయాత్రకు వెళ్లారు. **వివరాలు 7లో**



ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో కొత్త ఏడాది సంబరాల్లో రూ.8 కోట్ల వరకు మద్యం విక్రయం అయ్యింది. ఊహించని రీతిలో ఆబ్కారీ శాఖకు ఆదాయం వచ్చింది. 2016 ఏడాది డిసెంబరులో ఎక్సైజు శాఖ రూ. 66.64 కోట్ల ఆదాయం రాగా 30,31 రెండు రోజుల్లో రూ.6 కోట్ల వరకు ఆదాయం వచ్చింది. 2017 డిసెంబరులో రూ.80.38 కోట్ల వరకు విలువైన మద్యం అమ్ముడు పోయింది. నిజామాబాద్ జిల్లాలో 93 మద్యం దుకాణాలు, 17 బార్లు, 2 క్లబ్బు, కామారెడ్డి జిల్లాలో 36 మద్యం దుకాణాలు, 3 బార్లు ఉన్నాయి. వీటికి మాక్లూర్ మండలం మాదాపూర్‌లోని ఇండియన్ మేడ్ లిక్కర్ (ఐఎంఎల్) డిపో నుంచి మద్యం సరఫరా చేస్తారు. **- న్యూస్‌టుడే, మాక్లూర్**

జాతీయస్థాయి కళా ఉత్సవాలకు విద్యార్థినులు

భోపాల్‌లో వారం రోజుల పాటు ప్రదర్శనలు

న్యూస్‌టుడే, బోధన్

ఎడపల్లి మండల కేంద్రంలోని బాలికల గురుకులం పాఠశాల విద్యార్థినులు అరుదైన గుర్తింపు సొంతం చేసుకున్నారు. భోపాల్ నగరంలో జనవరి 1వ తేదీ నుంచి వారం రోజు పాటు జరిగే కళా ఉత్సవాల్లో భాగస్వామ్యం తీసుకుంటున్నారు. గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాన్ని ప్రతిబింబించే జానపద గేయాన్ని ఇతివృత్తంగా తీసుకొని ప్రదర్శన ఇవ్వబోతున్నారు. జిల్లా, రాష్ట్ర పోటీలను దాటి విద్యార్థినులు జాతీయ కళా ఉత్సవాలకు అర్హత సాధించారు. కేంద్ర మానవ వనరుల శాఖ ఆధ్వర్యంలో వారికి ఉచిత రైలు ప్రయాణం, బస ఏర్పాటు చేశారు.

శ్రేష్ఠ భారత్‌లో భాగంగా..

కేంద్ర సర్కారు మానవ వనరుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటోంది. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ప్రోత్సహించే కార్యక్రమాలు రూపొందిస్తోంది. కిందటేడు 'బేటీ బచావో, బేటీ పడావో' నినాదాన్ని ప్రచారం చేసిన కేంద్రం ఈఏడాది 'ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్'తో ముందుకు సాగుతోంది. అందులో భాగంగా సర్కారు బడుల విద్యార్థులలో దాగి ఉన్న కళలను వెలికితీస్తోంది. సంగీతం, నృత్యం, విజువల్ ఆర్ట్స్, థియేటర్ నాటికలను ఐచ్ఛికాలుగా ఎంపిక చేసింది. ఈ అంశాలలో ఆసక్తిగల విద్యార్థినీ విద్యార్థులను జిల్లా, రాష్ట్ర, జాతీయ పోటీల నిర్వహణతో గుర్తిస్తోంది. జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఒకే జట్టును ఎంపిక చేస్తూ జాతీయ పోటీల్లో భాగస్వామ్యం కల్పిస్తున్నారు. అక్కడ ప్రథమ, ద్వితీయ, తృతీయ ఉత్తమ ప్రదర్శనలను ఎంపిక చేస్తారు. ఆ పోటీలకు ఎడపల్లి గురుకులం బాలికల పాఠశాల పదో తరగతి విద్యార్థినులు సరిత, అపూర్వ, ప్రేమ, సబిత, జ్యోతి, స్నేహ, 9వ తరగతి విద్యార్థినులు అఖిల,



జాతీయ కళ ఉత్సవాలకు వెళ్లిన విద్యార్థినులు

వేదశ్రీ అర్హత పొంది వెళ్లారు. అక్టోబరు నెలలో హైదరాబాద్‌లో నిర్వహించిన కళా ఉత్సవ్‌లో వీరు జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. దేశం నుంచి కేవలం సర్కారు పాఠశాలలకు చెందిన ఐదు వేల మంది విద్యార్థులు భోపాల్‌లో ప్రదర్శనలు ఇస్తున్నారు. వారిలో ఎడపల్లి విద్యార్థినులు ఒక జట్టు. గిరిజన సంస్కృతి, సంప్రదాయాలపై జానపద గేయాన్ని జాతీయ వేదికపై ఆలపించనున్నారు. గిరిజన మహిళల వేషాధారణతో ప్రదర్శన ఇవ్వనున్నారు. ఇందుకోసం వారు ఉమ్మడి జిల్లాలోని తండాలు తిరిగి అక్కడి మహిళలను కలిసి అవగాహన పెంచుకున్నారు. వారికి ప్రత్యేకమైన రోజులు, ఆ సందర్భాంగా పాడే పాటలను ఆకళింపు చేసుకున్నారు. పాఠశాలకు చెందిన హిందీ ఉపాధ్యాయిని సంధ్య గైడ్ టీచర్‌గా నియమితులయ్యారు. కళా ఉత్సవ్‌లో ప్రదర్శన ఇవ్వబోతున్న విద్యార్థినిల కోసం గిరిజన మహిళలు ధరించే సంప్రదాయ వెండి ఆభరణాలు సేకరించారు. ఒక్కో విద్యార్థినీ కిలోకు మించి వీటిని ధరించేలా 9 కిలోల వెండి ఆభరణాలు సేకరించారు. దుస్తులు సిద్ధం చేయించారు. 7 కేంద్రపాలిత రాష్ట్రాలతో పాటు 29 రాష్ట్రాల నుంచి ఎంపిక చేసిన విద్యార్థులు ఉత్సవాలలో పాల్గొంటున్నారు. శ్యామల హిల్స్‌లోని కేంద్ర విద్యా సంస్థలో ఉచిత భోజనం, వసతి ఏర్పాటు చేశారు.

జాతీయస్థాయి పోటీలకు రెండోసారి

- సంధ్య, గైడ్ టీచర్

భిన్న కులమతాలు, సంస్కృతి కలిగిన దేశం మనది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలంటే నాకు చాలా ఇష్టం. వాటిని కళా రూపంలో ప్రదర్శిస్తే ప్రత్యేకంగా ఉంటుంది. ఆ ఆసక్తి నన్ను కళా ఉత్సవాలకు గైడ్ టీచర్‌ను చేసింది.



కిందటేడు రంగారెడ్డి జిల్లాలో విధులు నిర్వహించినప్పుడు నా సారథ్యంలో శిక్షణ తీసుకున్న విద్యార్థినుల ప్రదర్శన జాతీయ వేదికపై స్థానం పొందింది. బతుకమ్మ పాటను, జోగినీలను తయారు చేసే పోతురాజుల తీరుపై దిల్లీ బాల్‌భవన్‌లో ప్రదర్శన ఇచ్చాం. అందరూ అబ్బురపోయారు. ఈసారి గిరిజన సంస్కృతిని జానపద గేయం ద్వారా విభిన్నంగా చూపబోతున్నాం. రెండు నెలల కసరత్తుతో విద్యార్థినులకు శిక్షణ ఇచ్చాను.

పోలీసులకు గ్రేడింగ్

(మొదటిపేజీ తరువాయి) కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. దీని ఆధారంగా పోలీసులకు గ్రేడింగ్‌లు ఇవ్వనున్నారు. ఇవే పోలీసుల పనితీరుకు ప్రామాణికం కానున్నాయి.

బాధితులు నిర్భయంగా ఠాణాలకొచ్చి ఫిర్యాదు చేయాలి... మధ్యవర్తులు లేకుండా నేరుగా తమ సమస్యలను చెప్పుకోవాలి... వారికి న్యాయం జరగాలి. పోలీసులపై నమ్మకం కలగాలి. ఇలా జరగాలి అంటే ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను అమలు చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయించారు. సీఎం ఆశయానికి అనుగుణంగా.. ప్రజలు మెచ్చే విధంగా ఉండాలనే లక్ష్యంతో పోలీస్‌శాఖ మరో నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా ఫీడ్‌బ్యాక్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారు.

మొదటగా రాజధానిలో

ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం అమలుపై సిటిజన్ ఫీడ్‌బ్యాక్ కేంద్రం ద్వారా ఫిర్యాదు దారుల నుంచి అభిప్రాయసేకరణకు శ్రీకారం చుట్టారు. రాష్ట్రంలో మొదటగా రాజధాని నగరంలో ఈ కేంద్రంను ఏర్పాటు చేశారు. వెస్ట్ జోన్ జిల్లాల పరిధిలోని ఠాణాల్లో అందుతున్న సేవల ప్రక్షాళనకు కామారెడ్డి జిల్లా కేంద్రంలో మరో కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. వెస్ట్‌జోన్ జిల్లాలు (నిజామాబాద్, మెదక్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నల్గొండ)దీని పరిధిలోకి వస్తాయి.

పనిచేయు విధానం ఇలా

▼ ఠాణాల్లో తమ సమస్యల గురించి ఫిర్యాదు చేసేందుకు వచ్చిన వారి నుంచి ఫిర్యాదుతో పాటు చరవాణి నంబరును స్టేషన్ హౌస్ అధికారి తప్పనిసరిగా సేకరించాలి. ▼ ఎఫ్‌ఐఆర్ నమోదు చేసిన వెంటనే ఫిర్యాదు దారుని వివరాలతో పాటు చరవాణి నంబరును స్థానిక పోలీసు అధికారి ఫీడ్ బ్యాక్ కేంద్రంకు అందించాలి. ▼ ఠాణాలో నమోదైన ఫిర్యాదు పరిష్కారం కోసం తీసుకున్న చర్యల వివరాలను సైతం స్థానిక పోలీసు అధికారులు ఫీడ్‌బ్యాక్ కేంద్రంకు ఆన్‌లైన్‌లో అందించాలి. ▼ ఠాణాలో ఫిర్యాదు నమోదైన వెంటనే అందించిన చరవాణి నంబరు ఆధారంగా ఫీడ్ బ్యాక్ కేంద్రం సిబ్బంది పోలీసుల సేవల గురించి ఆరా తీసి దానికి అనుగుణంగా గ్రేడులు నిర్ణయిస్తారు.

పారదర్శక సేవలే లక్ష్యంగా..

గతంలో ఠాణాల నిర్వహణకు ప్రభుత్వం నుంచి నిధుల మంజూరు అంతంత మాత్రంగానే ఉండేది. కానీ తెలంగాణ రాష్ట్రంలో ప్రతినెల నిధులు కేటాయిస్తుండటంతోపాటు స్టేషన్ హౌస్ అధికారికి అత్యాధునిక సాంకేతికతతో కూడిన వాహనాలను సమకూర్చారు. ఇప్పుడు ఈ కేంద్రం ఏర్పాటు ద్వారా పోలీసుల సేవలు పారదర్శకంగా ఉండేందుకు చర్యలు తీసుకోనున్నారు.

పనితీరుకు ప్రామాణికం

రాష్ట్ర రాజధానిలో రెండున్నరేళ్ల కిందట సిటిజన్ ఫీడ్‌బ్యాక్ కేంద్రం ఏర్పాటు చేశారు. దాని సూచనలకు అనుగుణంగా పోలీసులకు కౌన్సెలింగ్, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. దీనితో రాష్ట్ర రాజధానిలో పోలీసుల పనితీరులో గణనీయంగా మార్పు వచ్చింది. ఇలా ఈ కేంద్రం అందించే సూచనలు పోలీసుల పనితీరుకు ప్రామాణికంగా మారింది. దీంతో పోలీసులు సైతం ఠాణాలకు వచ్చే ఫిర్యాదు దారుల పట్ల స్నేహపూర్వకంగా ప్రవర్తిస్తున్నారు. పనితీరు సరిగ్గా లేని పోలీసులకు ప్రత్యేకంగా కౌన్సెలింగ్ నిర్వహించేందుకు ప్రతి జిల్లా పోలీసు కార్యాలయంలో శిక్షణ కేంద్రాలను సైతం ఏర్పాటుకు చర్యలు చేపట్టారు.

మెరుగైన సేవలందించడమే లక్ష్యం : శ్వేత, ఎస్పీ

ప్రజలకు మెరుగైన సేవలందించడమే లక్ష్యంగా సిటిజన్ ఫీడ్‌బ్యాక్ కేంద్రం ఏర్పాటు చేశాం. ఈ కేంద్రం ద్వారా పోలీసుల పనితీరు, ప్రజలకు అందుతున్న సేవల గురించి తెలుసుకొంటాం. నాణ్యమైన సేవలందించేందుకు ఎప్పటికప్పుడు తక్షణ చర్యలు తీసుకొంటాం. పోలీసు శాఖతో సంబంధం లేకుండా థర్డ్‌పార్టీతో అభిప్రాయ సేకరణ నిర్వహిస్తున్నాం. ఈ ఫీడ్ బ్యాక్ కేంద్రం ద్వారా వచ్చిన సూచనలను ఎప్పటికప్పుడు పరిగణనలోకి తీసుకుని అందుకనుగుణంగా చర్యలు చేపడతాం.

కామారెడ్డి ప్రయాణ ప్రాంగణంలో అగ్నిప్రమాదం

రెండు దుకాణాలు, ఐదు ద్విచక్రవాహనాలు దగ్ధం ● విద్యుదాఘాతమేనని భావిస్తున్న పోలీసులు

కామారెడ్డి, కామారెడ్డి పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండు ప్రాంగణంలో సోమవారం రాత్రి అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో రెండు దుకాణాలు పూర్తిగా దగ్ధం కాగా, మరో దుకాణం పాక్షికంగా కాలింది. ఐదు ద్విచక్రవాహనాలు తగులబడిపోయాయి. విద్యుదాఘాతం వల్లే ప్రమాదం జరిగి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. కామారెడ్డి కొత్త బస్టాండు ప్రవేశ ద్వారం పక్కన పలు దుకాణాలు, వాహన స్టాండు ఉంది. బస్టాండులో ప్రయాణికుల రద్దీ, రహదారిపై జన సంచారం ఉంది. అకస్మాత్తుగా ఒక్కసారిగా పండ్ల దుకాణ సముదాయం వైపు నుంచి మంటలు చెలరేగాయి. మొదట ఒక ద్విచక్రవాహనం అంటుకుంది. ఆ మంటలు ఆర్పే ప్రయత్నం చేసేలోపే పెద్ద ఎత్తున మంటలు వ్యాపించాయి. సమాచారం అందడంతో పోలీసు, అగ్నిమాపక యంత్రాంగం చేరుకుంది. స్థానికులు సైతం ఇసుక, అందుబాటులో ఉన్న నీటితో మంటలార్పే ప్రయత్నం చేశారు. ఈ ఘటనలో చరవాణి దుకాణం, ఒక పండ్ల దుకాణం పూర్తిగా కాలిపోయాయి. మరో పండ్ల దుకాణం పాక్షికంగా దగ్ధమైంది. సైకిల్ స్టాండులో నిలిపి ఉంచిన ద్విచక్రవాహనాలకు సైతం మంటలు అంటుకున్నాయి. స్టాండులో నాలుగు వాహనాలు, ఆరుబయట నిలిపి ఉంచిన మరో ద్విచక్రవాహనం పూర్తిగా కాలిపోయాయి. స్థానికులు అప్రమత్తమై స్టాండులో నిలిపి ఉన్న వాహనాలను బయటకు తీసుకెళ్లారు. పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు. అగ్నిమాపక శకటం వచ్చి మంటల్ని అదుపుచేసింది. ఘటన స్థలాన్ని ఎస్పీ శ్వేత పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. సీఐ శ్రీధర్‌కుమార్, ఎస్సైలు రవికుమార్, యాదగిరిగౌడ్, సంతోష్ తదితరులు చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. సకాలంలో సహాయక చర్యలు అందడంతో ప్రమాద తీవ్రత తగ్గింది.



ఘటన వివరాలు తెలుసుకుంటున్న ఎస్పీ శ్వేత



మంటలను అదుపు చేస్తున్న అగ్నిమాపక శాఖ సిబ్బంది

రవాణా శాఖ మంత్రి ఆరా

కామారెడ్డి బస్టాండు ప్రాంగణంలో చోటు చేసుకున్న అగ్నిమాపక ఘటనపై రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి ఆరా తీశారు. ఘటన జరిగిన వెంటనే 'ఈటీవీ-తెలంగాణ'లో తాజా సమాచారాన్ని మంత్రి చూశారు. వెంటనే ఆర్టీసీ అధికారులతో మాట్లాడి అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఎవరికీ ఇబ్బందులు రాకుండా చూడాలని ఆదేశించారు.

వివాహిత యువతి అనుమానస్పద మృతి

పెళ్లై నెలలు గడవక ముందే దుర్ఘటన

చింతలపూడి : వివాహం జరిగి పట్టుమని ఆరు మాసాలు గడవక ముందే ఆమెకు నూరేళ్లు నిండాయి. ఇంట్లో పంకాకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. నూతన సంవత్సరం వేల సోమవారం ఈ దుర్ఘటన చింతలపూడి ఘంటా వారివీధిలో చోటుచేసుకుంది. ఎస్సై వెంకటేశ్వరరావు తెలిపిన వివరాలు ప్రకారం. .. బాణావతు కైలాశ్, ఇతని భార్య వర్ష తెలంగాణా రాష్ట్రం కామారెడ్డి జిల్లా బాన్సువాడ గ్రామానికి చెందినవారు. కైలాశ్ టి.నరసాపురం మండలం బొర్రంపాలెంలోని సిండికేట్ బ్యాంకులో క్షేత్రాధికారిగా పనిచేస్తూ చింతలపూడిలో నివాసం ఉంటున్నారు. వర్షతో ఇతనికి 2017 మే 19న వివాహం జరిగింది. ఉదయాన్నే వర్ష(21) ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఆమె భర్త చెబుతున్నాడు. భర్త కైలాశ్‌ను విలేకరులు ప్రశ్నించగా తామిద్దరం ప్రేమించి పెళ్లి చేసుకున్నట్లు చెప్పాడు. వర్ష తన మేనమామ కూతురని తెలిపాడు. ఉదయం తాను లేవగానే ఆమె తనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పిందని, కాసేపటికి తాను బజారుకు వెళ్లానని చెప్పాడు. తాను తిరిగి వచ్చేసరికి తన భార్య పంకాకు ఉరి వేసుకుని ఉందన్నాడు. ఆ వెంటనే ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే ఆమె మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారని తెలిపాడు. ఎస్సై మాట్లాడుతూ అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశామన్నారు. వర్ష తల్లిదండ్రులు మార్గమధ్యలో ఉన్నారని వారు వస్తే కాని పూర్తి వివరాలు తెలియవని చెప్పారు. మృతదేహాన్ని శవపరీక్షకు తరలించినట్లు ఆయన వెల్లడించారు.

వ్యాపారుల ములాఖత్‌కు ముకుతాడు

ప్రైవేటు మార్కెట్లతో మారనున్న పరిస్థితి ◆ 'ఒప్పంద సేద్యం'తో విత్తనోత్పత్తికి భరోసా

7 జిల్లాలోని మార్కెట్ యార్డులు | **రూ. 12 కోట్లు** ఏటా 1 శాతం రూపంలో వచ్చే ఆదాయం (సుమారుగా) | **145** ప్రస్తుతం ఉన్న కమీషన్ ఏజెంట్లు | **200** వ్యాపారులు



నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డు

న్యూస్‌టుడే, నిజామాబాద్ వ్యవసాయం

దశాబ్దాల తరబడి మార్కెట్ మాయాజాలంలో చిక్కిశల్యమవుతున్న రైతును ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం మార్కెటింగ్ శాఖలో సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. ఇక మీదట వ్యవసాయ మార్కెట్ యార్డులోనే కాకుండా ప్రైవేటు యార్డుల్లో కూడా న్యాయబద్ధంగా పంటను అమ్ముకునేందుకు, కొనేందుకు నిబంధనలను సవరించింది. దీంతో వ్యాపారులు, కమీషన్ ఏజెంట్ల కబంధహస్తాలలో ఉండిపోయిన ధరల నియంత్రణ ఇక సరళీకృతం కానుంది. కొత్త విధానం అమల్లోకి వస్తే మార్కెట్ కమిటీల ఆదాయం సైతం గణనీయంగా పెరగనుంది.

జిల్లాలో ఏటా సుమారు లక్ష ఎకరాల్లో విత్తనోత్పత్తి జరుగుతోంది. తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థతో పాటు ప్రైవేటుగా బహుళజాతి సంస్థలకు వరి, మొక్కజొన్న, జొన్న, సజ్జ విత్తనాలను పండించి ఇస్తారు. ముఖ్యంగా ఎర్రజొన్న, తెల్లజొన్న సాగుచేసే రైతులకు పండించిన పంటకు ఎంత ధర దక్కుతుందనేది కూడా తెలియని పరిస్థితి ఉంది. అసలు కొంటారా? కొనరా? అని కూడా అంచనా వేయలేని దుస్థితి. కానీ ఇప్పుడు 'ఒప్పంద వ్యవసాయం' చేయించాలనుకునే వ్యాపారులు ముందుగా మార్కెటింగ్ సంచాలకుల కార్యాలయంలో రిజిష్టర్ చేసుకోవాలి. కొనదలచిన పంట విలువలో 20 శాతం సొమ్మును బ్యాంకు పూచీకత్తుగా చూపవలసి ఉంటుంది. ఎంత ధరకు కొంటారో అనేది నిబంధనలో పొందుపరచాలి. రైతులను మోసం చేస్తే మార్కెట్ చట్టాల ప్రకారం శిక్షార్హులవుతారు.

కమీషన్ ఏజెంట్ల మధ్య పెరిగిన పోటీ..

జిల్లాలోని వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో ఉన్న కమీషన్ వ్యవస్థకు ఈ కొత్త సంస్కరణలు ఇరకాటంలో పడే పరిస్థితి కనిపిస్తోంది. చాలా ఏళ్లుగా కొత్తగా లైసెన్సులు ఇవ్వడం లేదు. ఉన్నవారే పంటను ఎంతో కొంత ధర పెట్టి కొనవలసిందే. బయట అమ్ముకోలేక, ఇక్కడికే వచ్చి అంటగట్టిపోయే రైతులే అధికంగా ఉండేవారు. యార్డుల్లో సరకు కొనుగోళ్లు జరగాలంటే వారి కనుసన్నలలోనే ఉండేది. సీజన్‌లో సరకు ఒక్కసారిగా వచ్చిందంటే ధర అమాంతం పడిపోయేది. దీనికి కమీషన్ ఏజెంట్లే సిండికేట్‌గా మారడం ఒక కారణమని ప్రచారం ఉంది. డబ్బులు చెల్లించే విషయంలో కూడా వెంటనే చెల్లించాలంటే వడ్డీ పేరిట కోత విధించి ఇచ్చే సంస్కృతికి తెరపడనుంది. బయట దళారులు కొనే ధర కంటే కూడా యార్డుల్లో సరకు అమ్మితే తక్కువ ధర వస్తుందని అటు వైపుగా రైతులు చూడడమే మానేశారు. సగానికి పైగా పంట బయటే అమ్ముడవుతుంది. ఇక ప్రైవేటు మార్కెట్లు ఏర్పడితే కమీషన్ ఏజెంట్ల కథ ముగిసినట్లేనని భావిస్తున్నారు. మరి అమలు, ఆచరణ ఎలా ఉంటుందో వేచిచూడాలి.


మార్కెట్‌కు వచ్చిన పసుపు

విస్తృత వ్యాపారంతో పెరగనున్న ఆదాయం

గ్రామాల్లోనే గోదాములు, కల్లాల వద్ద కొనుగోలు చేసి నిబంధనలకు అనుగుణంగా అమ్మే అవకాశం కలిగింది. దీంతో సంబంధిత కమిటీకి ఒక శాతం మార్కెట్ ఫీజు రూపంలో ఆదాయం వచ్చే వీలుంది. ఇదివరకు గ్రామ, మండల స్థాయిలో కూడా కమీషన్ ఏజెంట్లు, వ్యాపారులు కొత్తగా పుట్టుకొచ్చే అవకాశం ఏర్పడింది. కొనుగోలుదారుల మధ్య పోటీ పెరిగి రైతులకు గిట్టుబాటు ధర వస్తుందని భరోసా కలుగుతోంది.

రైతుల మేలుకే మార్పు



ప్రభుత్వం పంటల కొనుగోలులో రైతుల ప్రయోజనాల కోసం పలు సంస్కరణలు చేసింది. ఇందుకు సంబంధించి నోటిఫికేషన్ జారీ చేశారు. కొత్త మార్గదర్శకాల ప్రకారం అధికార యంత్రాంగం నడుచుకోవలసి ఉంటుంది. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరతో పాటు సౌకర్యంగా ఉండేలా ఈ నిర్ణయం తీసుకున్నట్లు భావిస్తున్నాం. మార్కెట్ పరిధిలో గల ప్రాంతంలో కొనుగోళ్ల పరిధి విస్తరిస్తే ఫీజు రూపంలో వచ్చే ఆదాయం మరింత పెరుగుతుంది. **- దివ్య కులచారి, ఛైర్‌పర్సన్, నిజామాబాద్ మార్కెట్ కమిటీ**

ఇవీ సంస్కరణలు..

ఈ-నామ్ నిబంధనలకు లోబడి వ్యవసాయోత్పత్తుల కొనుగోలుకు ఈ-పర్మిట్ల ద్వారా అనుసంధానం జరగాలి. ● కొత్త కమీషన్ ఏజెంట్లు లైసెన్సు తీసుకోవాలంటే పంటను బట్టి రూ.1-10 లక్షల వరకు పూచీకత్తు చూపాలి. ● పాత ఏజెంట్లకు మూడు నెలల వరకు గడువు ఇవ్వడం జరిగింది. మళ్లీ కొత్త నిబంధనల ప్రకారమే వీరు కూడా లైసెన్సు ఫీజు, బ్యాంకు పూచీకత్తులు ఇవ్వవలసి ఉంటుంది. ● గతంలో ఐదేళ్లకోసారి లైసెన్సులు నవీకరణ జరిగేవి. ఇప్పుడు ప్రతి మూడేళ్లకోసారి నవీకరణ చేసుకోవాలని ఆదేశాలున్నాయి. ● గోదాములు, విత్తనశుద్ధి కేంద్రాలు, శీతల గిడ్డంగులు.. ఇలా నిబంధనల మేర స్థలంతో ఉంటే ప్రైవేటు మార్కెట్‌గా ప్రకటించుకోవచ్చు. అందుకు స్వంత స్థలం ఉండాలి. లేదంటే ఐదేళ్ల లీజుకు తీసుకోవాలి. ● నేరుగా పంట కొనుగోలు చేయాలనుకునే వ్యక్తి రూ.50 వేలు చెల్లించి ముందుగా లైసెన్సు తీసుకోవాలి. రూ.10 లక్షలు బ్యాంకు పూచీకత్తు ఇవ్వాలి. ● పంట ఎక్కడ కొంటున్నారు? ఎవరి దగ్గర కొంటున్నారు? ఎక్కడికి రవాణా అవుతుందనే విషయాలు సమగ్రంగా రవాణా పర్మిట్లలో పొందుపరచాలి. ● ఒప్పంద వ్యవసాయం చేయాలనుకునే వారు ముందుగా మార్కెటింగ్ కార్యాలయం నుంచి లైసెన్సు పొందాలి. ● రైతుకు ఒప్పంద ధర కంటే తక్కువ చెల్లించకుండా ఉండాలి. అందుకోసం సాగు చేయదలచిన పంట, కొనే పంటలో 20 శాతం సొమ్మును బ్యాంకు పూచీకత్తుగా చూపాలి. ● కొనుగోలు చేస్తున్న పంటల వివరాలు, లావాదేవీలు ప్రతి నెల 5వ తేదీలోగా మార్కెటింగ్ కార్యాలయంలో నివేదించాలి. ● రైతులకు చెల్లించే డబ్బులను నేరుగా వారి ఖాతాల్లోకి జమ చేయాలి.

నేడు జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ ఆస్పత్రుల బంద్

ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 వరకు

నిజామాబాద్ వైద్యవిభాగం, న్యూస్‌టుడే: మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(ఎంసీఐ)కి బదులుగా నేషనల్ మెడికల్ కౌన్సిల్(ఎన్‌సీఐ) ఏర్పాటు చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ ఆసుపత్రులు బంద్ పాటించనున్నట్లు ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ కౌలయ్య సోమవారం రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జిల్లాలోని ప్రతి ఆసుపత్రి మూసి ఉంటుందని చెప్పారు. గ్రామాల నుంచి వచ్చేవారు ఈ విషయం గమనించి వైద్యులకు సహకరించాలని కోరారు. అత్యవసరమైన వారు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలని చెప్పారు. ప్రస్తుతం ఉన్న ఎంసీఐ స్థానంలో ఎన్‌సీఐ ఏర్పాటు చేసేందుకు మంగళవారం నుంచి పార్లమెంటులో చర్చించి ఒక నిర్ణయం తీసుకునేందుకు ఏర్పాట్లు చేయడాన్ని నిరసిస్తూ ఐఎంఏ ఆసుపత్రులు బందు పాటిస్తున్నట్లు తెలిపారు. ఎంసీఐలో పూర్తిస్థాయిలో వైద్యులు ఉండేవారు. ప్రస్తుతం ఎన్‌సీఐ ఏర్పాటు చేస్తే కమిటీ సభ్యులుగా ఐదుగురు మాత్రమే వైద్యులు ఉంటే మిగిలిన 10 మంది వైద్యులు కానివారు ఉంటారని, ఇలా చేయడం వల్ల వైద్యం గురించి అవగాహన లేక ఇబ్బందికరమైన సమస్యలు ఏర్పడడంతో పాటు రాజకీయ జోక్యం పెరిగే అవకాశం ఉందన్నారు. ప్రైవేట్ కళాశాలలకు ఎక్కువ సీట్లు అప్పగించడం, ఇక చిన్నచిన్న ఆస్పత్రులు కాకుండా కేవలం కార్పొరేట్ ఆస్పత్రులు మాత్రమే ఉండే అవకాశం ఉంటుందన్నారు. ఇలా అనేక సమస్యలు ఏర్పడే ప్రమాదం ఉండడంతో ఎన్‌సీఐను వ్యతిరేకిస్తూ ప్రైవేట్ ఆస్పత్రులు బందు పాటించాలని నిర్ణయించినట్లు తెలిపారు. అత్యవసర సేవలు మాత్రమే చూస్తారని చెప్పారు. ఈ విషయంలో రోగులు వైద్యులకు సహకరించాలని కోరారు. సాయంత్రం 6 గంటల తరువాత యథావిధిగా వైద్యసేవలు అందిస్తామని తెలిపారు.


సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న అర్సపల్లి గ్రామస్థులు

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

నిజామాబాద్ అర్బన్ : వ్యవసాయానికి 24 గంటల విద్యుత్తు సరఫరాను ఆదివారం అర్ధరాత్రి నుంచి ప్రారంభించిన సందర్భంగా సోమవారం అర్సపల్లికి చెందిన రైతులు, తెరాస నాయకులు ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసారు. తెరాస అర్సపల్లి డివిజన్ అధ్యక్షుడు ముచ్కూరి నవీన్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు గంగాధర్, అబ్బన్న, గంగాధర్, నాగయ్య, రౌరారం పాల్గొన్నారు.

కొనసాగుతున్న నీటి విడుదల

పోచంపాడ్, (మెండోరా), న్యూస్‌టుడే: శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి ప్రధాన కాల్వలకు నీటి విడుదల కొనసాగుతున్నట్లు ప్రాజెక్టు ఈఈ రామారావు తెలిపారు. ప్రాజెక్టులో పూర్తిస్థాయి నీటిమట్టం 1091 అడుగులు కాగా ప్రస్తుతం 1076.40 అడుగులు (43.201 టీఎంసీలు) ఉంది. ప్రాజెక్టు నుంచి కాకతీయ కాల్వకు 5500, లక్ష్మీ కాల్వకు 250 , సరస్వతి కాల్వకు 500, అలీసాగర్ గుత్ప ఎత్తిపోతలకు 315 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. గతేడాది ఇదేరోజు ప్రాజెక్టులో 1087.70 అడుగులు (75.465 టీఎంసీలు) నీరు నిల్వ ఉంది.


కాకతీయ కాలువకు నీటి విడుదల

జెన్‌కోలో విద్యుదుత్పత్తి

పోచంపాడ్ జెన్‌కోలో విద్యుదుత్పత్తి కొనసాగుతోన్నట్లు డీఈ శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం కాకతీయ కాలువ నీటిని వినియోగించి 3 టర్బయిన్ల ద్వారా 0.3555 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేసినట్లు ఆయన చెప్పారు.

పూల గుభాళింపు..

కొత్త సంవత్సరం కానుకగా కొనుగోళ్లు

ఖలీల్‌వాడి, కంఠేశ్వర్, న్యూస్‌టుడే: నూతన సంవత్సరం.. నూతన ఉత్తేజంతో ముందుకు సాగుతు జీవితంలో స్థిరపడాలని ప్రతి ఒక్కరి అభిలాష. అందుకని పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతు కొత్త సంవత్సరాన్ని స్వాగతిస్తూ ప్రతి ఒక్కరు శుభాకాంక్షలు తెలుపుకుంటారు. ఇందులో వివిధ రంగు రంగు పూలతో తయారు చేసిన పుష్పగుచ్ఛాలకు మొదటి ప్రాధాన్యత ఉంటుంది. ఎందుకంటే పుష్పం వలే అందంగా.. ఆనందంగా కొత్త సంవత్సరం సాగాలని కోరుకుంటూ పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలుపుతారు. ఈ విక్రయాలకు నగరంలోని రైల్వే స్టేషన్ ప్రాంతంలో ప్రత్యేకంగా కేంద్రాలు ఏర్పాటు చేశారు. చూడనే మనస్సు ఉప్పొంగిపోయేలా వివిధ రకాల పుష్పగుచ్ఛాలు తయారు చేశారు. ఉదయం నుంచి వీటి కొనుగోళ్లతో కేంద్రాలు కిటకిటలాడాయి.


చూపరులను ఆకట్టుకుంటున్న పుష్పగుచ్ఛం





పూలతో నూతన సంవత్సర శుభాకాంక్షల అలంకరణ ■■■ రంగురంగు పూలతో తయారు చేసిన నెమలి

నేడు విధుల్లో చేరనున్న ఉపకలెక్టర్

బోధన్, న్యూస్‌టుడే: బోధన్ ఉప కలెక్టర్ సిక్తాపట్నాయక్ మంగళవారం విధుల్లోకి రానున్నట్లు తెలిసింది. గత నెల 24న క్రిస్మస్ పండగకు సెలవుల్లో వెళ్లారు. మరో వైపు బోధన్ ఉప కలెక్టర్‌గా సిక్తాపట్నాయక్ ఏడాది పాలన పూర్తి చేశారు. త్వరలో పదోన్నతితో కూడిన బదిలీ జరుగనున్నట్లు ప్రచారం జరుగుతోంది. గతంలో డివిజన్‌లో తహసీల్దార్‌గా పనిచేసి ఆర్డీవో పదోన్నతిపై మరో జిల్లాకు ఆరు నెలల కిందట వెళ్లిన అధికారి బోధన్ రావడానికి ఉన్నత స్థాయి పైరవీలు చేస్తున్నట్లు సమాచారం.

బోధన్

నేడు తెలంగాణ సాంస్కృతిక సంబరాలు

బాన్సువాడ పట్టణం, న్యూస్‌టుడే: తెలంగాణ సాంస్కృతిక సంబరాలు బాన్సువాడలో మంగళవారం నిర్వహిస్తున్నట్లు మార్కెట్ కమిటీ ఛైర్మన్ నార్లసురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల విద్యార్థులతోపాటు ఆసక్తి గల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి ముఖ్యతిథిగా విచ్చేస్తునట్లు తెలియజేశారు.

స్థాయి పెరిగినా.. వసతులు కరవు

● అసౌకర్యాల మధ్య అప్‌గ్రేడ్ పాఠశాల ● పాఠశాల తీరు ఇలా ఉంది

న్యూస్‌టుడే, బోధన్ గ్రామీణం

కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడిందన్న చందంగా అప్‌గ్రేడ్ పాఠశాల పరిస్థితి ఉంది. కొత్తగా వస్తున్న మార్పులతో విద్యావ్యవస్థ పటిష్ఠం చేయవలసిందిపోయి అధ్వాన స్థితికి చేరుతోంది. పాలకుల ఆర్భాటం.. ప్రచారం.. అధికారుల నిర్లక్ష్యం.. వెరసి లక్ష్యం గాడితప్పుతోంది. అందరికీ విద్య అనుకూలమైన వాతావరణంలో అందించే దిశగా బోధన్ మండలంలోని హున్సా ప్రాథమికోన్నత పాఠశాలను ఉన్నతీకరణ చేశారు. కానీ స్థాయి పెరిగిన పాఠశాలలో సౌకర్యాలు కల్పించడంలో విఫలమవుతున్నారు. ఫలితంగా అవస్థల నడుమే విద్యార్థుల బోధన కొనసాగిస్తున్నారు.

గ్రామీణ విద్యార్థులకు ఉన్నత విద్యనందించేందుకు ప్రభుత్వం ప్రాథమికోన్నత పాఠశాలల స్థాయిని పెంచి ఉన్నత పాఠశాలలుగా మారుస్తోంది. ప్రభుత్వం ఆలోచన మంచిదైన స్థాయి పెరిగిన పాఠశాలలో తగ్గట్లుగా తరగతి గదులు నిర్మించడం, అన్ని అంశాలకు సబ్జెక్టు వారిగా ఉపాధ్యాయులను నియమించడంలేదని తెలుస్తోంది. బోధన్ మండలంలోని మారుమూల గ్రామమైన హున్సా ప్రాథమికోన్నత పాఠశాలను అప్‌గ్రేడ్‌గా మార్చి ఏళ్లు గడుస్తున్న ఇంత వరకు పూర్తిస్థాయిలో సౌకర్యాలకు నోచుకోలేదు. ప్రస్తుతం ఒకటో తరగతి నుంచి 9వ తరగతి వరకు మొత్తం 240మంది విద్యార్థులు చదువుతున్నారు. తరగతిగదులు లేక 7వ తరగతి విద్యార్థులు వరండాలోనే పాఠాలు చదువుకోవలసి వస్తోంది.

హున్సాలోని ప్రాథమికోన్నత స్థాయి వరకు చదివిన విద్యార్థులు పైచదువుల కోసం దూర ప్రాంతాలకు వెళ్లలేక మధ్యలో చదువు మానేస్తున్నారని స్థానికుల అభ్యర్థన మేరకు ప్రాథమికోన్నత స్థాయిని 2012లో అప్‌గ్రేడ్ చేశారు. 2017జూన్‌లో రెండోసారి అప్‌గ్రేడ్ అయింది. పాఠశాలలో అప్‌గ్రేడ్ స్థాయికి సరిపోను తరగతి గదులు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. 8వ తరగతి గదులు మూడు శిథిలావస్థకు చేరాయి. వర్షాకాలంలో విద్యార్థుల ఇబ్బందులు చెప్పలేనివిగా ఉన్నాయి. ఆవరణలో ఉన్న ఉర్దూ మాధ్యమ ప్రాథమిక పాఠశాలకు చెందిన ఒక గది, వరండాను తరగతి గదులుగా తెలుగు మాధ్యమానికి ఉపయోగిస్తున్నారు. ఇరుకైన పాఠశాల స్థలంలో విద్యార్థులు ఆటలు ఆడుకోలేకపోతున్నారు. ఏటా విద్యార్థుల సంఖ్య పెరుగుతున్న పాఠశాలలో సౌకర్యాలు మాత్రం పెరగడంలేదు. ఇరుకైన పాఠశాల ప్రాంగణంలోనే ఉర్దూమాధ్యమ ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం ఉంది. పాఠశాలలో మొత్తం 9 పోస్టులకు గాను హిందీపండిత్ గత మూడేళ్లుగా ఖాళీ ఉంటోంది. ఈ ఏడాది ఒకటో తరగతి విద్యార్థులకు ఇంత వరకు ఏకరూప దుస్తులు అందలేదు. అన్ని పాఠశాలలో ఏకరూప దుస్తులు పంపిణీ చేసిన అప్‌గ్రేడ్ పాఠశాలలో మాత్రం ఇవ్వకపోవడం అధికారులకే తెలియాలి. స్థాయి పెంచిన పాఠశాల్లో కనీస సౌకర్యాలు కల్పించి విద్యార్థులకు మంచి నాణ్యమైన విద్య అందించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

ప్రభుత్వానికి నివేదించాం

- శాంతకుమారి, ఇన్‌ఛార్జి ఎంఈవో, బోధన్

పాఠశాలలో గదుల కొరత వాస్తవమే. ప్రస్తుతం ఉన్న సదుపాయాలతోనే విద్యాబోధనను కొనసాగిస్తున్నాం. డైస్‌ఫాం ద్వారా పాఠశాల వివరాలను సేకరించి వాటి ఆధారంగా సౌకర్యాల కల్పనకు ప్రభుత్వానికి నివేదించాం. అప్ గ్రేడ్ అయినా పాఠశాలలో హిందీపండిత్ పోస్టు నియామకం ప్రభుత్వ పరిధిలోని అంశం.



హున్సాలో అప్‌గ్రేడ్‌గా మారిన పాఠశాల



అవసరం మేర తరగతులు లేకపోవడంతో వరండాలో పాఠాలు



స్లాబుపైభాగం శిథిలావస్థకు చేరిన పాఠశాలలోని గది




అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన నాయకులు

కొవ్వొత్తులతో నివాళి

బోధన్, న్యూస్‌టుడే: సమానత్వం, మానవహక్కుల కోసం స్వాతంత్ర్యాని ముందు జరిగిన మహార్ సైనికుల యుద్ధం చారిత్రలో నిలిచిపోయిందని సోమవారం సాలూరా గ్రామంలో విజయోత్సవ దినం నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. కొవ్వొత్తులతో నివాళి అర్పించారు. బ్రిటిష్ పాలకులు దళితులను పోలీసు, సైన్యంలో చేర్చుకోకపోవడాన్ని వ్యతిరేకిస్తూ అంబేడ్కర్ ఇచ్చిన పిలుపునకు స్పందించి దేశం నలుమూలల నుంచి లక్షలాది ప్రజలు తరలివచ్చి భారీ ప్రదర్శన నిర్వహించినట్లు చరిత్ర చెబుతోందని వక్తలు తెలిపారు. కొత్త సంవత్సరం అంటే సంబురాలు కాదని, ఆత్మాభిమానంతో బతకడమన్నారు. జనవరి 1 విజయోత్సవ దినంగా పాటించాలని ఇచ్చిన పిలుపు మేరకు వేడుక చేశామన్నారు. దళిత సంఘం అధ్యక్షుడు సాలెన్, పాండు, తెరాస నాయకులు బుద్దె రాజేశ్వర్, కేజీ గంగారాం, రసూల్, వెంకటేశ్వర్లు, శివరాజ్, లాలయ్య, లక్ష్మణ్, నగేష్, గోపి తదితరులు ఉన్నారు.

భాజపాలో చేరిక

వీరన్నగుట్ట(రెంజల్), న్యూస్‌టుడే: ప్రధానమంత్రి మోదీ చేపడుతున్న ప్రజాసంక్షేమ పథకాలకు యువత ఆకర్షితులై భాజపాలో చేరుతున్నట్లు రాష్ట్రకార్యవర్గ సభ్యుడు నర్సింహారెడ్డి పేర్కొన్నారు. రెంజల్ మండలం వీరన్నగుట్ట గ్రామంలో పలువురు యువకులు సోమవారం భాజపాలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దేశాభివృద్ధి యువత కీలకమన్నారు. యువత భాజపా వైపు చూడడం అభినందనీయమన్నారు. మోదీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్నో కీలక సంస్కరణలు చేపట్టారని తెలిపారు. యువత వచ్చే ఎన్నికల్లో సైనికుల్లా పనిచేసి కేంద్రంతోపాటు రాష్ట్రంలో అధికారంలోకి తీసువచ్చేలా కృషి చేయాలన్నారు. ఇందులో రాష్ట్రకౌన్సిల్ సభ్యుడు దామోదర్, మండలాధ్యక్షుడు సంతోష్ నాయకులు బుజ్జి, రమేష్, యోగేష్, రామారావు, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.



వీరన్నగుట్టలో యువతకు భాజపా కండువాలు వేస్తున్న నాయకుడు నర్సింహారెడ్డి

పల్లెకబుర్లు

బెల్లాల్(బోధన్ గ్రామీణం), న్యూస్‌టుడే: బోధన్ మండలం బెల్లాల్ గ్రామంలో సోమవారం మహాత్మాగాంధీ విగ్రహ నిర్మాణానికి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో సర్పంచి సంజీవ్, గ్రామస్థులు పాల్గొన్నారు.

కల్దుర్కి(బోధన్ గ్రామీణం): మండలంలోని కల్దుర్కిలో ట్రాన్స్‌కో అధికారులు బోరుబావులకు ఉన్న విద్యుత్తు ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగించాలని సోమవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాగుకు 24గంటల పాటు నిరంతర విద్యుత్తు సరఫరా చేస్తున్నందున భూగర్భజలాల పరిరక్షణకు రైతులు సహకరించాలని కోరారు.

కాలమానిని ఆవిష్కరణ

తుంగిని(నవీపేట గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని తుంగినిలో 2018 ఏడాది కాలమానిని యువజన సంఘం సభ్యులు ఆవిష్కరించారు. గ్రామంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో పూలే, అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన కాలమానిని ఆవిష్కరించిన కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు గైని గంగాధర్, నీరడి రాజేందర్, రాజేశ్వర్, బ్యాగరి దత్తు, గంగాధర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

బాన్సువాడలో సినిమా సందడి

బాన్సువాడ గ్రామీణం, న్యూస్‌టుడే: అమృతం టీవీ సీరియల్ హాస్యనటుడు హర్షవర్ధన్ దర్శకత్వంలో శ్రీముఖి హీరోయిన్‌గా నిర్మిస్తున్న గుడ్ అగ్లీ బ్యాడ్ సినిమా బాన్సువాడ శివారులో సోమవారం చిత్రీకరించారు. హీరోయిన్ శ్రీముఖి పల్లెవెలుగు బస్సు దిగి రిక్షా కోసం ఎదురుచూస్తున్న సన్నివేశాన్ని దర్శకుడు చిత్రీకంచారు. షూటింగ్ జరుగుతున్న విషయం తెలుసుకున్న స్థానికులు చిత్రీకరణను చూడడానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. హీరోయిన్ను చూడడానికి స్థానికులు ఆరాట పడ్డారు. సెల్ఫీలు దిగడానికి ప్రయత్నించారు. షూటింగ్‌ను రహస్యంగా చిత్రీకరించాలనుకున్న యూనిట్ బృందానికి ఇబ్బందులు ఎదురయ్యాయి.

లక్ష్యాన్ని నిర్దేశించుకుని చదవాలి

అమ్దాపూర్(బోధన్ గ్రామీణం), న్యూస్‌టుడే: విద్యార్థినులు క్రమశిక్షణతో లక్ష్యాన్ని నిర్దేశించుకుని చదవాలని బోధన్ రూరల్ ఎస్సై అశోక్‌రెడ్డి సూచించారు. సోమవారం బోధన్ మండలం అమ్దాపూర్‌లోని కస్తూర్బా విద్యాలయంలో ఆప్యులెంట్ సాఫ్ట్‌వేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'హెల్పింగ్‌హ్యాండ్' అనే కార్యక్రమంలో భాగంగా 45మంది పదోతరగతి విద్యార్థినులకు రూ.10వేల విలువ గల పరీక్ష అట్టలు, పెన్నులు, కంపాక్స్‌పెట్టెలను అందజేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బాలికలు ఉన్నత చదువులు చదవాలని, పరీక్షలంటే భయాందోళనలు చెందకుండా సానుకూల దృక్పథాన్ని అలవర్చుకోవాలన్నారు. రానున్న వార్షిక పరీక్షలో మంచి ప్రతిభ కనబర్చి ఉత్తమ మార్కులు సాధించాలని ఆకాక్షించారు. నూతన సంవత్సరం సందర్భంగా సంస్థ తరఫున విద్యార్థినులకు మిఠాయి, బిస్కెట్లు అందజేశారు. ఇందులో సంస్థ సీఈవో పవన్‌రాజా తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు పరీక్ష అట్టలు,పెన్నులను అందజేస్తున్న ఎస్సై అశోక్‌రెడ్డి

బాసరకు దారి ఎటు..?

నవీపేట గ్రామీణం, న్యూస్‌టుడే: నవీపేట మీదుగా బాసర సరస్వతీదేవి పుణ్యక్షేత్రానికి నిత్యం వందలాది మంది భక్తులు వెళ్తుంటారు. మండల కేంద్రంలో బాసర మూల మలుపు వద్ద రెండు రహదారులు కలిసిన చోట కుడి వైపు రోడ్డుకు వెళ్తే నందిపేట మండలం, ఎడమ వైపునకు ప్రయాణిస్తే బాసరకు వెళ్తుంది. మూల మలుపు వద్ద బాసర దారిని తెలిపే సూచికలు ఏర్పాటు చేయకపోవడంతో దూర ప్రాంతాల నుంచే భక్తులు, ప్రయాణికులు ఇబ్బందుల పడుతున్నారు. బాసర వెళ్లాల్సిన వారు నేరుగా నందిపేట వైపు తర్వాత మళ్లీ వెనక్కు రావల్సివస్తోంది. ర.భ.శాఖాధికారులు నవీపేటలోని బాసర మూల మలుపు వద్ద సూచికలు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.



నవీపేటలో మూల మలుపు వద్ద కనిపించని బాసర వెళ్లి సూచికలు

నవీపేట సమాచారం

మహాంతం(నవీపేట గ్రామీణం): మండలంలోని మహాంతం గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని సర్పంచి సునీతతో పాటు పలువురు గ్రామస్థులు కోరుతున్నారు.

లింగాపూర్(నవీపేట గ్రామీణం): లింగాపూర్‌లోని ఎస్సీకాలనీలో అధ్వానంగా ఉన్న అంతర్గత రహదారులు, మురుగు కాల్వలకు మరమ్మతులు చేపట్టాలని కాలనీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

కమలాపూర్(నవీపేట గ్రామీణం): మండలంలోని కమలాపూర్‌లో 350 పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేసినట్లు పశువైద్యాధికారి రతన్ సోమవారం తెలిపారు.

తడగామ(నవీపేట గ్రామీణం): తడగామ ఎస్సీకాలనీలోని మురుగుకాల్వల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించడంలో పంచాయతీ సిబ్బంది జాప్యం చేస్తున్నారని కాలనీవాసులు పేర్కొన్నారు. అధికారుల స్పందించాలని కోరారు.

బోధన్

19 మద్యం కేసులు నమోదు

బోధన్, న్యూస్‌టుడే: మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 19మందిపై బోధన్ ఠాణాలో కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఆదివారం రాత్రి నుంచి సోమవారం సాయంత్రం వరకు బ్రీథింగ్ అనలైజర్స్‌తో వాహన చోదకులను పరీక్షించారు. కొత్త సంవత్సరం వేడుకల్లో మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారిని గుర్తించి కేసులు నమోదు చేశారు. కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఆదివారం యువత విందుల్లో మునిగితేలారు. మద్యం దుకాణాలు కిటకిటలాడాయి. రెంజల్ మండలం సాటాపూర్ మద్యం దుకాణం వద్ద ఒక పోలీస్ కానిస్టేబుల్‌ను విధుల కోసం ప్రత్యేకంగా నియమించారు. దుకాణం వద్ద కొనుగోలు కోసం వచ్చిన వారిని వరుసలో పోలీసు నిలబెట్టించారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

నవీపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలో 2018 నూతన ఏడాది వేడుకలను ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. అర్ధరాత్రి దాటిన తర్వాత కేకు కోసి సంబరాలు జరుపుకొన్నారు. వీధుల్లో యువకులు కేరింతలతో సంబరాలు అంబరాన్ని అంటాయి. ఒకరినొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. బాణాసంచా కాల్చి ఆనందాన్ని తెలిపారు.


బోధన చేస్తున్న ఫాదర్

రెంజల్: రెంజల్ మండలంలో యువత, ప్రజలు ఆదివారం అర్ధరాత్రి నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ కొత్త ఏడాదిని స్వాగతిస్తూ కేక్ కోసి సంబరాలు జరుపుకొన్నారు. ఆంగ్ల నూతన సంవత్సరం కావడంతో భాజపా, ఆరెస్సెస్ యువకులు ఈ వేడుకలకు దూరంగా ఉన్నారు. ఏఎస్సైలు వెంకన్న, రఫీయొద్దీన్ గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహించారు.

50లక్షల వ్యాపారం

నూతన సంవత్సర వేడుకలకు మండలంలో సుమారు రూ.50లక్షల వ్యాపారం జరిగినట్లు మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. మండలంలోని వైన్స్‌తోపాటు గ్రామాల్లో 30కిపైగా గొలుసుదుకాణాల్లో మద్యం విక్రయాలు జోరుగా సాగాయి. పదిలక్షల విలువచేసే మద్యం విక్రయాలు అమ్మకాలు జరుగగా మరో 40లక్షల విలువచేసే మాంసం కొనుగోలు చేశారు. 2017లో చివరి ఆదివారం కావడంతో అన్ని వ్యాపారాలు కొనుగోలుదారులతో కళకళలాడాయి.

కల్లుదుకాణంపై దాడి

నీలా(రెంజల్): మండలంలోని నీలాగ్రామంలో కల్లుదుకాణంపై సోమవారం ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించి శాంపిళ్లను సేకరించారు. కల్తీ, కృత్రిమ కల్లు తయారు చేసి విక్రయిస్తున్నారనే సమాచారం మేరకు సీఐ రాములు, ఎస్సై విజయ్ దాడులు చేసినట్లు పేర్కొన్నారు. పదివేల విలువచేసే కల్లును ధ్వంసం చేశారు. పరీక్షల్లో కల్తీ ఉన్నట్లు తేలితే నిర్వాహకులపై పీడీయాక్టు కింద కేసులు నమోదు చేస్తామని సీఐ తెలిపారు.

ఆలయాల్లో పూజలు

బోధన్ పట్టణం: పట్టణంలోని ఆలయాలు నూతన సంవత్సరం సందర్భంగా భక్తులతో కిటకిటలాడాయి. సోమవారం ఉదయం శ్రీచక్రేశ్వర స్వామి ఆలయంలో భక్తులు అభిషేకాలు నిర్వహించారు. స్వామివారి దర్శనంతోపాటు హారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొనేందుకు భక్తులు తరలివచ్చారు. పట్టణంలోని ఇతర ఆలయాల్లోనూ భక్తులు తమ దైవాన్ని దర్శించుకున్నారు.

చర్చిల్లో ప్రార్థనలు

బోధన్ పట్టణం: నూతన సంవత్సరం సందర్భంగా పట్టణంలోని చర్చిల్లో సోమవారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అర్ధరాత్రి నుంచి ప్రత్యేక ప్రార్థనలు, వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మతపెద్దలు మాట్లాడుతూ.. గడిచిన ఏడాదంతా దేవుడు కాపాడిన విధానాన్ని స్మరించుకుంటూ నూతన సంవత్సరంలో మరిన్ని ఆశీస్సులు పొందడానికి ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలని సూచించారు. రాకాసిపేట్, ఆచన్‌పల్లి సీఎస్ఐ చర్చిల్లో ఫాదర్లు రెవరెండ్ జకర్యా, రెవరెండ్ దేవసహాయం, బాప్టిస్టు, పెంతెకోస్తు, అపోస్తలిక్ చర్చిల్లో థామస్, విన్సెంట్, అంతయ్యచౌదరి తదితరులు ప్రార్థనలు నిర్వహించారు.


ప్రార్థనల్లో పాల్గొన్న భక్తులు


చక్రేశ్వరాలయంలో అభిషేకాలు చేస్తున్న భక్తులు


దర్శనం కోసం భక్తులు


తహసీల్దారు కార్యాలయం వద్ద వేలిముద్ర తీసుకుంటున్న సిబ్బంది

పింఛన్ల పంపిణీకి అవస్థలు

నవీపేట గ్రామీణం, న్యూస్‌టుడే: బయోమెట్రిక్ ద్వారా సామాజిక పింఛన్లు పంపిణీ చేయాలంటే గ్రామంలో సదరు కంపెనీకి చెందిన సిమ్‌కు సిగ్నల్ ఉంటేనే సాధ్యమైతుంది. నవీపేట మండలం అభంగపట్నంలో పింఛన్ల పంపిణీకి తపాలా సిబ్బంది, పంచాయతీ అధికారులు సోమవారం స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాట్లు చేసుకున్నారు. కార్యాలయంలో గంటల తరబడి సిగ్నల్ కోసం ఎదురు చూసినా ఫలితం లేకపోవడంతో మండల తహసీల్దారు కార్యాలయానికి తరలివచ్చి సిగ్నల్ రావడంతో అక్కడ పింఛను అందజేశారు. గ్రామాల్లో సిగ్నల్స్ లేక ప్రతినెలా ఇబ్బందులు పడుతున్నట్లు అధికారులు ఇఫ్తెఖరొద్దిన్, విఠల్ పేర్కొన్నారు. మరోవైపు పింఛన్‌దారులు సైతం మండల కేంద్రానికి వెళ్లి తీసుకోవడం ఆర్థిక భారం పడుతుందని వాపోయారు.

అలీసాగర్‌లో నూతన ఏడాది సందడి


బోటింగ్ పాయింట్ వద్ద పర్యాటకుల రద్దీ

రాణాకలాన్(ఎడపల్లి): ఎడపల్లి మండలంలోని అలీసాగర్ ఉద్యానవనంలో పర్యాటకుల సందడి నెలకొంది. ఆహ్లాద వాతావరణంలో కుటుంబసమేతంగా తరలివచ్చి ఉదయం నుంచి సాయంత్రం వరకు అక్కడే గడిపారు. సోమవారం నూతన సంవత్సర కావడంతో జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి పర్యాటకులు వచ్చారు. పాఠశాలలకు చెందిన విద్యార్థులు అలీసాగర్‌లో సందడి చేశారు. కుందేళ్లను తిలకించేందుకు ఆసక్తి కనబర్చారు. ఆటవిడుపుతో చిన్నారులు అల్లరి కేరింతలతో కుటుంబసమేతంగా సరదాగా గడిపారు. బోటింగ్ షికారు చేయడానికి వరుసలో బారులుతీరారు. .

గుండెపోటుతో మాజీ ఎంపీపీ మృతి

బోధన్ గ్రామీణం, న్యూస్‌టుడే: బోధన్ మండల మాజీ ఎంపీపీ ఇస్లాంపూర్ శంకర్(70) గుండెపోటుతో మృతిచెందారు. మండలంలోని హున్సా గ్రామానికి చెందిన శంకర్ ఆదివారం నందిపేట్‌లో బంధువుల ఇంటికి వెళ్లిన ఆయనకు ఆదివారం అర్ధరాత్రి గుండెపోటుకు గురై మృతిచెందినట్లు స్థానికులు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన పార్థివదేహానికి స్వగ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. 2006లో ఎంపీటీసీ సభ్యుడుగా ఎన్నికైన శంకర్ పదవీ కాల పరిమితి ముగింపునకు ముందు ఆరు నెలలపాటు బోధన్ ఎంపీపీగా పనిచేశారు. అంత్యక్రియ కార్యక్రమంలో ఎంపీపీ గంగాశంకర్, వైస్ ఎంపీపీ సంతోషి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు బుద్దెరాజేశ్వర్, మాజీ ఎంపీపీ గంగారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పీఆర్టీయూ నాయకుడు ఇ.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

షిరిడీకి పాదయాత్ర


పాదయాత్రగా షిరిడికి వెళ్తున్న సాయి భక్తులు

ఎడపల్లి, న్యూస్‌టుడే: ఎడపల్లి మండల కేంద్రంలోని సాయిబాబా ట్రస్టు ఆధ్వర్యంలో సాయి భక్తులు షిరిడీ సాయినాథుడి దర్శనానికి సోమవారం పాదయాత్రగా తరలివెళ్లారు. ఉదయం 6గంటలకు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పాదయాత్రను ప్రారంభించారు. 16రోజుల పాటు భక్తుల పాదయాత్ర కొనసాగుతుందని ట్రస్టు సభ్యులు తెలిపారు. సాయిబాబా నామస్మరణతో భక్తుల యాత్ర కొనసాగించారు. భజనలు, సాయికీర్తనలు ఆలపిస్తూ తరలివెళ్లారు.


సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

రెంజల్, న్యూస్‌టుడే: వ్యవసాయ బోరుబావులకు ఆదివారం అర్ధరాత్రి నుంచి 24గంటల విద్యుత్తు సరఫరా చేయడంపై తెరాస నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం రెంజల్‌లో వ్యవసాయ బోరుబావుల వద్ద సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. తెరాస ప్రభుత్వం రైతుల పక్షపాతిగా మరోసారి నిరూపించుకున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో తెరాస ప్రభుత్వం మరోసారి విజయకేతనం ఎగురవేస్తుందని పేర్కొన్నారు. ఇందులో తెరాస అధ్యక్షుడు భూమారెడ్డి, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు ధనుంజయ, నాయకులు రఫీక్, మౌలానా, సాయిలు, శంకర్, రాఘవేందర్ తదితరులు ఉన్నారు.

సాలూర(బోధన్ గ్రామీణం): రాష్ట్ర ప్రభుత్వం నూతన సంవత్సర కానుకగా సాగుకు 24గంటల విద్యుత్తు సరఫరా చేస్తున్నందునకు బోధన్ మండలం సాలూరలో తెరాస శ్రేణులు సంబురాలు నిర్వహించారు. సోమవారం స్థానిక గ్రామ శివారులోని విద్యుత్తు ఉప కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు బుద్దెరాజేశ్వర్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నిరంతర ఉచిత విద్యుత్ అందించడంతో పాటు వచ్చే ఖరీఫ్ సీజన్ నుంచి ఎకరానికి రూ.4వేలు పెట్టుబడిని అందించనున్నారన్నారు. అన్ని వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. నూతన సంవత్సర కానుకగా సాగుకు నిరంతర విద్యుత్తు సరఫరా అమలు చేసినందుకుగాను కార్యకర్తలు మిఠాయి పంచుకున్నారు. కార్యక్రమంలో తెరాస మండల కార్యదర్శి షకీల్, నాయకులు కేజీ గంగారాం, రాజేశ్వర్ పటేల్, వీరయ్య, వెంకటి, సాయిలు, పాండు, తదితరులు పాల్గొన్నారు.

నవీపేట గ్రామీణం: ప్రభుత్వం వ్యవసాయానికి 24 గంటల విద్యుత్తు సరఫరా చేయడంపై పలువురు రైతులు, తెరాస నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని వ్యవసాయ సహకార సంఘ కార్యాలయ ఆవరణలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందరర్భంగా తెరాస మండల ప్రధాన కార్యదర్శి అల్లం రమేశ్, నవీపేట సొసైటీ అధ్యక్షుడు న్యాలకంటి అబ్బన్న మాట్లాడుతూ... దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో వ్యవసాయానికి 24 గంటల నిరంతర విద్యుత్తు సరఫరా చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. కార్యక్రమంలో నాయకులు నర్సింలు యాదవ్, ఉమర్, పోతన్న, అల్తాఫ్, చిన్నారెడ్డి, భీంరావు, రుక్మయ్య, పలువురు రైతులు పాల్గొన్నారు.


నవీపేట్‌లో ...


సాలూరలో ...

నేడు మంత్రి పర్యటన

బాన్సువాడ గ్రామీణం: మండలంలోని దేశాయిపేట్, చిన్నరాంపూర్, పోచారం, తాడ్కోల్ గ్రామాల్లో మంగళవారం మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి పలు అభివృద్ధి పనులను శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నట్లు తెరాస మండల అధ్యక్షుడు మోహన్‌నాయక్ తెలిపారు. దేశాయిపేట్‌లో మిషన్ భగీరథ పథకంలో ఇంటింటికి నల్లాల ప్రారంభోత్సవం, రాంపూర్‌తండాల గ్రంథాలయం, పోచారం తండాలో పాలీహౌజ్‌కు శంకుస్థాపన, తాడ్కోల్‌లో డ్వాక్రా సంఘ భవనం ప్రారంభం, సీసీ రోడ్లకు శంకుస్థాపన ఉంటాయన్నారు.

కొత్త ఆహార పట్టిక అమలు

బీర్కూర్, న్యూస్‌టుడే: కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో కొత్త ఆహార పట్టిక అమలు చేపట్టారు. సోమవారం బీర్కూర్ మండలంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో కొత్త ఆహార పట్టికను ప్రారంభించి విద్యార్థినులకు భోజనం పెట్టామని పాఠశాల ప్రత్యేకాధికారిణి గీత తెలిపారు. ప్రతి నెలలో 1,3,5వ ఆదివారాల్లో మధ్యాహ్నం, 2,4 బుధవారాల్లో రాత్రి పూట చికెన్‌తో భోజనం, నెలలో 2,4వ ఆదివారాల్లో మధ్యాహ్నం మేక మాంసం, వారంలో ఆరు రోజులు బుధవారం మినహా అరటి పండు లేదా సీజనల్ పండ్లను విద్యార్థినులకు అందిస్తామన్నారు.

నయా సాల్



2017 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతు కొత్త ఏడాదికి స్వాగతం చెబుతూ జిల్లా వాసులు వేడుకల్లో మునిగితేలారు. కేవలం మద్యానికి రూ.6 కోట్లకు పైగా ఖర్చు చేశారు. కోడి, మేక మాంసంతో పాటు వేడుకల్లో భాగమైన కేక్‌ల కోసం రూ.3 కోట్లపైనే వెచ్చించారు. మొత్తంగా 31 వేడుకల పేరిట జిల్లా వాసులు రూ.9 కోట్లకు పైగానే వెచ్చించినట్లు తెలుస్తోంది.

☛ మద్యానికి అత్యధికంగా
☛ మాంసం, కేక్‌లకు మరో రూ.3 కోట్లు
☛ వేడుకల్లో మునిగి తేలిన జిల్లావాసులు

న్యూస్‌టుడే, ఇందూరు సిటీ, నిజామాబాద్ అర్బన్

డిసెంబరు 31 వేడుకలు అంటేనే మద్యం, మాంసం అమ్మకాలకు డిమాండు ఉంటుంది. ప్రత్యేకించి ఈ రోజున ప్రభుత్వం సైతం నిర్ణీత సమయానికంటే గడువుని పెంచి మరీ మద్యం అమ్మకాలకు అనుమతినిస్తోంది. ఈ ఏడాది మద్యం దుకాణాలకు అర్ధరాత్రి 12 గంటలు, బార్లకు ఒంటి గంట వరకు అనుమతినిచ్చారు. జిల్లా మొత్తంలో 95 మద్యం దుకాణాలు, సుమారు 10 బార్లు ఉన్నాయి. కేవలం మద్యం దుకాణాల్లోనే రూ.4 కోట్లకు పైగా మద్యం అమ్మకాలు జరిగినట్లు తెలుస్తోంది. ఇక బార్లల్లో రూ.2 కోట్ల వరకు విక్రయాలు జరిగాయి. మందుబాబులతో అన్ని మందు దుకాణాలు, బార్లు కిక్కిరిసిపోయాయి. పలు దుకాణాల్లో మద్యం నిల్వలు లేక ముందుగానే కట్టేశారు.



నగరంలోని శివాజీనగర్‌లో బ్రీథ్ ఎన్‌లైజర్‌తో తనిఖీలు చేస్తున్న సీఐ సుభాష్ చంద్రబోస్, ఎస్సై ఆంజనేయులు

122 మందిపై కేసులు

గతంతో పోలిస్తే ఈసారి కమిషనరేట్ పోలీసులు మందుబాబులపై ఉక్కుపాదం మోపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన వారిని అదుపులోకి తీసుకున్నారు. తాగి ద్విచక్ర వాహనం నడిపే వారిపై ఎక్కడికక్కడ కొరడా ఝులిపించారు. సీపీ కార్తికేయ ఆదేశాలనుసారం ఏసీపీ సుదర్శన్ నేతృత్వంలో నగరం నలుదిక్కుల పోలీసు పికెట్లు ఏర్పాటు చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలతో మందుబాబులను హడలెత్తించారు. మొత్తం 122 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసి వాహనాలు తాత్కాలికంగా జప్తు చేశారు.

మాంసం కోసం వరుస

కోడి, మేక మాంసం కోసం జనాలు దుకాణాల వద్ద వరుస కట్టారు. నిజామాబాద్‌లోని వీక్లీ మార్కెట్‌తో పాటు కోడి మాంసం దుకాణాల వద్ద జనాలు ఎగబడ్డారు. పలు కోడి మాంసం దుకాణాల నిర్వాహకులు ప్రత్యేక ఆఫర్లు ప్రకటించారు. మొత్తంగా రూ.1.50 కోట్ల మేర కోడి మాంసం, రూ.50 లక్షల మేర మేక మాంసం విక్రయాలు జరిగాయి.

కేక్‌ల దుకాణాల వద్ద సందడి

కేక్‌లు విక్రయించే దుకాణాల వద్ద సందడి నెలకొంది. దీంతో పలు కాలనీల్లో నిర్వాహకులు తాత్కాలికంగా దుకాణాలు తెరిచారు. ఆఫర్లు ప్రకటించటంతో జనాలు ఎగబడి మరి కేక్‌లు కొనుక్కొని వెళ్లారు.

కలిసివచ్చిన ఆదివారం

ఒకవైపు 31 డిసెంబరు మరోవైపు ఆదివారం కాస్త ఈసారి కలిసివచ్చింది. దీంతో ప్రతీ ఇంటి మాంసం తప్పనిసరిగా అయ్యింది. మందుబాబులు మామూలు రోజుతో పోలిస్తే రెండింతలు అదనంగానే తీసుకున్నారు. సెలవుదినం కావటంతో ఉదయం నుంచి వేడుకల్లో ప్రజలు మునిగి తేలిపోయారు.



రాష్ట్రస్థాయి టోర్నీకి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లా జట్లు

బాస్కెట్ బాల్ టోర్నీకి ప్రాతినిధ్యం

నిజామాబాద్ క్రీడావిభాగం, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి సీనియర్ బాస్కెట్ బాల్ టోర్నీకి జిల్లా పురుషులు, మహిళల జట్లు ప్రాతినిధ్యం వహిస్తున్నాయని జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి యం.రఘునందన్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రస్థాయి టోర్నీ ఖమ్మంలో ఈ నెల 2వ తేదీ నుంచి 4వ తేదీ వరకు జరగనుందన్నారు. జిల్లా జట్లను ఇటీవలే ఎంపిక చేశామన్నారు. ఎంపికైనా క్రీడాకారులు, క్రీడాకారిణుల జాబితాను వెల్లడించారు. వివరాలిలావున్నాయి.

పురుషుల జట్టు: టి.శరత్‌రెడ్డి, జె.నిఖిల్, సీహెచ్.దయాకర్, టి.రాకేష్, ప్రీతం బెన్న, ఎం.ఉదయ్, సృజన్, ఎం.సంప్రీత్, దివాకర్, అరుణ్‌కుమార్, పవన్, రేవంత్‌గౌడ్‌లు ఎంపికయ్యారు. కోచ్ బొబ్బిలి నరేష్‌కుమార్.

మహిళల జట్టు: జి.నూతన, జి.కావ్య, డి.శ్రీవిద్య, జి.ఆర్యా, సీహెచ్ రిక్కీ రెడ్డి, పి.నందిని, పి.సంకీర్తన, అవనిక, నిశిత, జబేర్‌పర్వాన్, జి.రక్షితలు జట్టుకు ఎంపికయ్యారు. కోచ్ సీహెచ్ బాగారెడ్డి.

ఈ నెల 3న వెయిట్‌లిఫ్టింగ్ ఎంపికలు

వినాయక్‌నగర్: ఈ నెల 3న వెయిట్‌లిఫ్టింగ్ ఎంపికలు జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని ఎంపికల నిర్వాహకులు డి.సాయిలు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 6, 8 తేదీల్లో నిర్వహించే తెలంగాణ స్టేట్ మీట్‌లో పాల్గొంటారని తెలిపారు. 13, 20 సంవత్సరాల్లోపు ఉన్న క్రీడాకారులు అర్హులన్నారు. ఈ ఎంపికలు నగరంలోని వినాయక్‌నగర్‌లో గల స్ట్రాంగ్ జిమ్‌లో ఉంటాయన్నారు.

జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు న్యాయ నిర్ణేతగా ఎంపిక

వినాయక్‌నగర్, న్యూస్‌టుడే: హైదరాబాద్‌లోని బాలయోగి ఇండోర్ స్టేడియంలో ఈ నెల 5 వరకు జరిగే 65వ సీనియర్ మహిళ, పురుషుల జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఇందూరు సీనియర్ కబడ్డీ ఆటగాడు, శిక్షకుడు బి.చంద్రప్రకాశ్ న్యాయనిర్ణేతగా వ్యవహరించనున్నారు. ఈ మేరకు జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి లింగయ్య వెల్లడించారు. జాతీయస్థాయికి న్యాయనిర్ణేతగా వ్యవహరించనున్న చంద్రసేన్‌ను అసోసియేషన్ సభ్యులు అభినందించారు.



చంద్రప్రకాష్

భాజపా నాయకుడు పవార్‌కు నివాళి

నాందేడ్: భాజపా సీనియర్ నాయకులు, మాజీ జిల్లాధ్యక్షుడు దివంగత సంబాజీ పవార్ ఇటీవల మృతి చెందారు. ఆదివారం పవార్ నివాసానికి వెళ్లిన ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట భాజపా రాజేష్ పవార్ తదితరులు ఉన్నారు.



పవార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీఎం ఫడణవీస్



పాలిథిన్ వాడకంపై చర్యలు

నాందేడ్, న్యూస్‌టుడే: కొత్త సంవత్సరం జనవరి 1 నుంచి పాలిథిన్‌కు సంబంధించిన ఎలాంటి వాటిని 50 మైక్రోన్ల కంటే తక్కువ ఉన్న వాటిని పూర్తిగా నిషేధించాలని కార్పొరేషన్ అధికారులు తెలిపారు. సోమవారం నుంచి ప్రత్యేక సిబ్బందిని నియమించి నగరంలో తనిఖీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఏప్రిల్ ఒకటి వరకు నగరాన్ని పాలిథిన్ వాడకాన్ని పూర్తిగా తగ్గించనున్నమన్నారు. అందుకు కార్పొరేషన్ ఆధ్వర్యంలో అవగాహన కల్పిస్తామని తెలిపారు. వ్యాపారులు, నగర వాసులు, సంస్థలు నిషేధిత పాలిథిన్ వాడితే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

నీటి పన్నులను వసూలు చేయాలి

నాందేడ్: నగర కార్పొరేషన్ ఆర్థిక స్థితి బాగుండలంటే నల్లా బిల్లులు వసూల్ చేయాలని కమిషనర్ గణేశ్ దేశ్‌ముఖ్ తెలిపారు. సోమవారం పన్ను వసూల్, నీటి సరఫరా విభాగాల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రూ.కోట్లల్లో పన్నుల బకాయిలు పేరకపోవడంతో ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. మార్చి 31 వరకు పన్నులన్నింటిని వసూల్ చేయాలని సూచించారు. నీటి పన్ను గత మూడేళ్ల నుంచి రూ.13 కోట్ల బకాయిలు ఉన్నాయని పేర్కొన్నారు. మార్చి నాటికి పన్నులు వసూల్ చేయాలని లేని పక్షంలో ఆర్థిక నష్టం వాటిల్లి సిబ్బందికి జీతాలు చెల్లించడానికి ఇబ్బందులు ఎదురవుతాయని తెలిపారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

నాందేడ్: జిల్లా పర్యటనకు వచ్చిన సీఎం దేవేంద్ర ఫడణవీస్ ఆదివారం కందార్ తాలూకా కేంద్రంలో నూతనంగా నిర్మించిన డీఎస్పీ కార్యాలయంతోపాటు ఇతర అభివృద్ధి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో మంత్రి బబన్ లోనికర్, ఎంపీ సునిల్ గైక్వాడ్, ఎమ్మెల్యేలు ప్రతాప్ పాటిల్ చికిలికర్, డాక్టర్ తుషార్ రాథోడ్, ఐజీ చిరంజీవి ప్రసాద్, భాజపా నాందేడ్ పట్టణాధ్యక్షుడు శాంతూక్ రావు హంబర్డే తదతరులు పాల్గొన్నారు. దళితులపై జరుగుతున్న దాడులపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, యువ పాంతారన్ కార్యకర్తలు సీఎం వాహనాన్ని అడ్డు కోవడానికి ప్రయత్నించగా పోలీసులు ఆందోళన కారులను అదుపులోకి తీసుకున్నారు.

సీఎంకు సన్మానం

నాందేడ్, న్యూస్‌టుడే: కందార్ తాలూకాలో ఆదివారం పర్యటించిన సీఎం దేవేంద్ర ఫడణవీస్‌ను ఎమ్మెల్యే ప్రతాప్‌పాటిల్ చికిలికర్, తుషార్ రాథోడ్, జడ్పీ సభ్యురాలు ప్రణితదేవ్‌రే శాలువతో సన్మానించారు. గ్రామీణ నీటి పారుదల పనులు, పోలీస్ కార్యాలయం నిర్మాణం, ఇతర కార్యాలయాలు, వివిధ అభివృద్ధి పనలకు నిధులు మంజూరు చేసినందుకు ప్రజల తరపున సీఎంను సత్కరించినట్లు పేర్కొన్నారు.

దళితుల ర్యాలీ

నాందేడ్: బీమా కోరే గ్రామంలో దళితులపై దాడులు జరిగి ఏళ్లు గడుస్తున్న సందర్భంగా సోమవారం దళిత నాయకులు నగరంలో ర్యాలీ నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహం నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీని చేపట్టారు. అంతకు ముందు మృతుల స్థూపం వద్ద పుష్పాలు సమర్పించి నివాళులర్పించారు.



నగరంలో ర్యాలీ నిర్వహిస్తున్న దళిత నాయకులు



ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏసియన్)

స్క్రీన్1: ఒక్క క్షణం : 10.40, ఎంసిఎ 1.30, 4.20, 7.15, 10.10 (రాత్రి)

స్క్రీన్2: టైగర్ జిందాహై(హిందీ) 10.30, 1.30, 7.30 ఒక్క క్షణం 4.30, 10.30 (రాత్రి)

స్క్రీన్3: 2 కంట్రీస్ 10.45, 4.30 హలో 1.50, 7.40, 10.20 (రాత్రి)

నటరాజ్ (ఏసియన్ ముక్తా) – హలో
11:00, 2:00 6:00, 9:00 (రాత్రి)

విజయ్ – ఎంసీఏ
11:15, 2:15 6:15, 9:15 (రాత్రి)

లలితామహల్ – జవాన్
11:15, 2:15 6:15, 9:15 (రాత్రి)

అశోక్ – 2 కంట్రీస్
11:15, 2:15 6:15, 9:15 (రాత్రి)

దేవి – సప్తగిరి ఎల్ఎల్బీ
11:15, 2:15 6:15, 9:15 (రాత్రి)

శ్రీదేవి – టైగర్ జిందాహై (హిందీ
11:15, 2:15 6:15, 9:15 (రాత్రి)

న్యూస్‌టుడే, నిజామాబాద్ సాంస్కృతికం

విహారయాత్ర.. విషాదం

☛ విద్యుదాఘాతంతో విద్యార్థి దుర్మరణం ☛ అపస్మారక స్థితిలో మరో విద్యార్థి

అశ్వరావుపేట, బాన్సువాడ పట్టణం, బిచ్కుంద, న్యూస్‌టుడే: ఉల్లాసంగా ఉత్సాహంగా విహారయాత్రకు బయలుదేరిన కళాశాల బృందంలో ఒక విద్యార్థి మృతితో విషాదంగా మారింది. మూడు రోజులుగా కలిసిమెలిసి సంతోషంగా గడిపిన స్నేహితుడు ఊహించని విధంగా మృతి చెందడంతో కొత్త సంవత్సరంలో తోటి విద్యార్థి మృతితో శోకసంద్రంలో మునిగిపోయారు. బాన్సువాడ పట్టణంలోని రేణుక ఒకేషనల్ కళాశాలకు చెందిన 70 మంది విద్యార్థులు గత నెల 29న విహారయాత్రలకు బయలుదేరారు. 70 మంది విద్యార్థులు కావడంతో ఒక బస్సుతో పాటు తుపాన్ వాహనంలో యాత్రకు బయలుదేరివెళ్లారు. బాన్సువాడ నుంచి విజయవాడ, అన్నవరం, విశాఖపట్నం వెళ్లారు. తిరుగు ప్రయాణంలో భద్రాచలం వెళ్తుండగా ఖమ్మం జిల్లాలోని అశ్వరావుపేట మండలం ఊట్లపల్లి వద్ద విషాదం నెలకొంది. విద్యార్థులు ఊట్లపల్లి వద్ద స్నానం కోసం దిగారు. రోడ్డుపక్కనే ఆలయం వద్ద బోర్లు ఉండడంతో స్నానానికి అనువుగా ఉంటుందని వాహనాలను నిలిపారు. విద్యార్థులంతా ఆలయం వైపు వెళ్లగా దుస్తుల బ్యాగు తూఫాన్ వాహనంపై ఉండడంతో మోడె సందీప్(17) వాహనంపైకి ఎక్కాడు. వాహనంపై బ్యాగు తీసుకుని తలపైకి ఎత్తడంతో పైనుంచి వెలుతున్న 11 కె.వి. విద్యుత్తు తీగలు తగలడంతో సందీప్ విద్యుదాఘాతంతో కిందపడిపోయాడు. ఇది గమనించిన సందీప్‌ను స్నేహితుడు సతీష్ పట్టుకునే ప్రయత్నం చేయగా ఇద్దరు విద్యుదాఘాతానికి గురయ్యారు. సందీప్ అక్కడికక్కడే మృతి చెందగా సతీష్‌కు తీవ్రమైన గాయాలు కావడంతో ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. అటునుంచి హైదరాబాద్‌కు తరలించారు. ఘటనా స్థలంలో విద్యార్థుల ఆర్తనాదాలు మిన్నంటాయి. వాహనం నుంచి మిగతా విద్యార్థులు స్నానాలకు వెళ్లడంతో పెనుప్రమాదం తప్పింది. కొత్త ప్రాంతం కావడంతో ఏం చేయాలో అర్థంకాని స్థితిలో ఉపాధ్యాయులు విద్యార్థులు ఆందోళన లోనయ్యారు.

వాజీద్‌నగర్‌లో విషాదఛాయలు

బిచ్కుంద మండలం వాజీద్‌నగర్‌కు చెందిన వ్యవసాయ కుటుంబమైన మోడె విఠల్, లక్ష్మీల మొదటి కుమారుడు సందీప్. ఆ విద్యార్థి మృతి విషయం తెలిసి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. చేతికి వచ్చిన కొడుకు విద్యావంతుడు అవుతాడనుకుంటే తీరని లోకాలకు వెళ్లావా అంటూ తల్లిదండ్రుల కన్నీటి పర్యంతమయ్యారు. అదే గ్రామానికి చెందిన సతీష్ సైతం విద్యుదాఘాతంతో తీవ్రంగా గాయపడ్డాడు. విహారయాత్రలో ఒకే గ్రామానికి చెందిన ఇద్దరు విద్యార్థులు ప్రమాదానికి గురయ్యారు.


తీవ్ర గాయాలైన గుండ సతీష్


విద్యుదాఘాతంతో మృతిచెందిన మోడే సందీప్ (17)


ప్రమాదానికి కారణమైన తుఫాన్ వాహనం ముందు రోదిస్తున్న విద్యార్థులు

ట్రాక్టర్: బైక్ ఢీకొని ఒకరి మృతి


బేగరి గంగారం మృతదేహం

బీర్కూర్, న్యూస్‌టుడే: బీర్కూర్ మండలంలోని తిమ్మాపూర్ గ్రామ శివారులో సోమవారం రాత్రి ట్రాక్టర్, ద్విచక్ర వాహనం ఢీకొని బేగరి గంగారం (47) మృతి చెందారు. ఎస్సై సంపత్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. నస్రుల్లాబాద్ మండలంలోని సంగెం గ్రామానికి చెందిన బేగరి గంగారం సోమవారం రాత్రి తన ద్విచక్ర వాహనంపై బీర్కూర్‌లోని బంధువుల వద్దకు వస్తుండగా ఎదురుగా తిమ్మాపూర్ గ్రామ సమీపంలో ట్రాక్టర్ ట్రాలీ వెనుక భాగాన ఢీకొట్టారు. దీంతో గంగారం తలకు తీవ్రగాయాలై సంఘటన స్థలంలోనే మృతి చెందాడు. ఇది గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. మృతి చెందిన గంగారం తలకు శిరస్త్రాణం ధరించి ఉంటే ప్రాణాలతో బయటపడేవాడు. అది లేకపోవడంతో తలకు తీవ్ర గాయమై మృతి చెందారు.

మూత్రపిండాల వ్యాధితో చిన్నారి మృతి

నవీపేట గ్రామీణం, న్యూస్‌టుడే: నిండు నూరేళ్లు జీవించాల్సిన చిన్నారి మాయ రోగంతో 40 రోజుల పాటు పోరాడి చివరకు తనువు చాలించింది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. నవీపేటకు చెందిన ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయుడు క్యాతం శ్రీనివాస్, సౌజన్య దంపతులకు ఇద్దరు వేదశ్రీ, వేదాంత్ సంతానం. స్థానిక లిటిల్‌ఫ్లవర్ పాఠశాలలో రెండో తరగతి చదువుతున్న వేదశ్రీ (8) మూత్రపిండాల వ్యాధితో బాధ పడుతుండగా రెండు నెలల క్రితం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించారు. చిన్నారి వైద్యం కోసం సుమారుగా రూ.6 లక్షలకుపైగా ఖర్చు చేసినా ఫలితం లేకుండా పోయింది. సోమవారం చికిత్స పొందుతూ వేదశ్రీ ఆస్పత్రిలో మృతి చెందడంతో కుటుంబీకులు తల్లడిల్లిపోయారు. చిన్నారి మృతి చెందడం స్థానికులను కలచి వేసింది. మంగళవారం వేదశ్రీ అంత్యక్రియలు నిర్వహించనున్నారు.


వేదశ్రీ

వివాహిత అదృశ్యం


సునీత

జలాల్‌పూర్, వర్ని, (రుద్రూర్), న్యూస్‌టుడే: మండలంలోని ఒక వివాహిత అదృశ్యమైన సంఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. ఎస్సై చంద్రశేఖర్ కథనం ప్రకారం. . జలాల్‌పూర్ గ్రామానికి చెందిన వివాహిత సునీత డిసెంబర్ 30న ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు గాలింపు చర్యలు చేపట్టారు. అయినా ఆచూకీ లభించలేదు. దీంతో భర్త సాయిలు వర్ని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి దుర్మరణం

పిట్లం (నిజాంసాగర్), న్యూస్‌టుడే: పిట్లం-బాన్సువాడ రహదారిలో సోమవారం కారు, ద్విచక్రవాహనాన్ని ఢీకొన్న ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. ఇద్దరికి గాయాలయ్యాయి. ఎస్సై అంతిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం బాన్సువాడ నుంచి పిట్లం వైపునకు వస్తున్న కారు ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహనాన్ని ఢీకొనడంతో పెద్దకొడప్‌గల్ తండాకు చెందిన పాల్య భజన్‌లాల్ (45)కు కాలు విరిగి తీవ్రగాయాలయ్యాయి. అతన్ని పిట్లం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందారు. ద్విచక్రవాహనంపై వెళ్తున్న భజన్‌లాల్ కుమారుడు దేవిసింగ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. కారు బైక్‌ను వేగంగా ఢీకొనడంతో ద్విచక్రవాహనం ముందు వెళుతున్న ఆటోపై పడటంతో అందులో ప్రయాణిస్తున్న రాంపూర్‌కు చెందిన చాకలి మైశయ్యకు గాయాలయ్యాయి. బాధితుల ఫిర్యాదు మేరకు కారు డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.


రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన భజన్‌లాల్

అదుపు తప్పి ఆటో బోల్తా

☛ వెంకన్న కొండపై నుంచి కింద పడిన వాహనం ☛ 13 మందికి గాయాలు

బీర్కూర్, న్యూస్‌టుడే: కొత్త సంవత్సరంలో తమకు అంత మంచి జరగాలని దేవున్ని పూజించేందుకు వారంతా చిన్నారులతో కలిసి దైవ దర్శనానికి వచ్చారు. ఈ ఏడాది అంత శుభం జరగాలని భగవంతున్ని ప్రార్థించి తిరిగి వస్తుండగా వారు ప్రయాణిస్తున్న ఆటో అదుపు తప్పి బోల్తా పడటంతో పిల్లలతో సహా 13 మందికి గాయాలయిన సంఘటన సోమవారం బీర్కూర్ శివారులోని వెంకన్న కొండ దిగువ ప్రాంతం వద్ద చోటు చేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు, స్థానికుల కథనం ప్రకారం.. పిట్లం మండలంలోని తిమ్మానగర్ గ్రామానికి చెందిన శ్రీనివాస్ తన సొంత ఆటోలో భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి ఇరుగు పొరుగున ఉండే మరో ఇద్దరు కుటుంబాల పిల్లలతో కలిసి మొత్తం 13 మంది దైవ దర్శనానికి బీర్కూర్‌లోని తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానానికి వచ్చారు. పూజలు చేసి ఆటోలో వెంకన్న కొండపై నుంచి కిందకు వేగంగా వస్తుండగా ఆటో అదుపు తప్పడంతో ఆలయం ముఖద్వారం వద్ద ఉన్న వేగనిరోధకం వద్ద బ్రేక్ వేయడంతో ఆటో పైకి లేచి కొండ కింద ఉన్న 10 అడుగుల లోతులో మూడు పల్టీలు కొట్టి పొలంలోని గుంతలో బోల్తా పడింది. ఆటోలో ఇరుక్కున్న 7 గురు చిన్నారులు, 6 గురు పెద్దలను బయటకు తీసి 108 వాహనంలో ఆస్పత్రికి తరలించారు. గాయపడిన చిన్నారులు సంధ్య, వరుణ్, శ్రీవత్స, రక్షిత, అమ్ములు, అనిత, శ్రీనివాస్, భూలక్ష్మీ, లలితలను చికిత్స నిమిత్తం బాన్సువాడ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. ఇందులో డ్రైవర్ శ్రీనివాస్‌కు తలకు బలమైన గాయమైంది. అతని భార్య అనితకు భుజం తీవ్రంగా గాయాలయ్యాయి. బోల్తా పడ్డ ఆటో పొలంలోని గుంతలో పడటంతో స్వల్ప గాయాలతో అందరు బయట పడ్డారు. అదే పక్కనే ఉన్న పెద్ద బండరాళ్లకు ఢీకొంటే పెను ప్రమాదం జరిగేది.


కొండపై నుంచి బోల్తా పడిన ఆటో


గాయపడ్డ చిన్నారులను చికిత్స నిమిత్తం తరలిస్తున్న స్థానికులు





ఈనాడు, హైదరాబాద్

నగరంలో పండ్ల వినియోగం భారీగా పెరుగుతోంది. టోకునే కాకుండా చిల్లరగానూ ఎక్కువ మంది కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఒకప్పుడు ఎక్కడో ఒక చోట వీటి స్టాళ్లు కన్పిస్తే.. నేడు ఏ గల్లీలో చూసినా పండ్లు విక్రయించే చిల్లర వ్యాపారులు కనిపిస్తున్నారు. ఆరోగ్యంపై స్పృహ పెరగడం వీటి అమ్మకాలు ఊపందుకోవడానికి ఒక కారణం.

దేశవాళితో పాటు విదేశీ రకాలు ఎక్కువగా అమ్ముడు పోతున్నాయి. ఇవి ఒకప్పుడు పెద్దపెద్ద వాణిజ్య కేంద్రాల్లో కన్పించేవి. ప్రస్తుతం వాటిని దాటి ఇళ్ల ముంగిట తోపుడు బండ్లపైనా దర్శన మిస్తున్నాయి. గతంతో పోల్చితే ధరలు దిగి రావడం ఇందుకు కారణమని వ్యాపారులు చెబుతున్నారు.





ఆరోగ్య 'ఫలం' ప్రాప్తిరస్తు

✦ నిత్యం 12 వేల టన్నుల వినియోగం ✦ విదేశీ పండ్లపై నగర వాసుల మక్కువ ✦ వాణిజ్య కేంద్రాలను దాటి తోపుడు బండ్లపైనా అమ్మకాలు

అమెరికా స్ట్రాబెర్రీ... న్యూజిలాండ్ కివి... వాషింగ్టన్ ఆపిల్.. కాలిఫోర్నియా ద్రాక్ష.. ఆస్ట్రేలియా లియన్ పియర్.. డ్రాగన్.. ఎడారి దేశాల ఖర్జూరాలు.. ఇలా అనేక రకాల విదేశీ పండ్లు ప్రస్తుతం భాగ్యనగర సందు సందుల్లోనూ దర్శనమిస్తున్నాయి. విదేశీ రకాలైన జామ, బొప్పాయి, హిమాచల్ ప్రదేశ్, కాశ్మీర్ ఆపిల్, దానిమ్మ, నేల పనస, కర్బూజ తదితర రకాలు మార్కెట్‌ను ముంచెత్తుతున్నాయి. అన్ని రకాల రుచులను ఆస్వాదించడానికి భాగ్యనగర వాసులు ఆసక్తి చూపుతున్నారు. కివీ, స్ట్రాబెర్రీ లాంటి విదేశీ రకాలను ఇళ్ల వద్దకు తెచ్చి విక్రయిస్తుండటం విశేషం. ఆరోగ్యవంతులైనా... అనారోగ్యంతో బాధపడే వారైనా పండ్లను తినవచ్చు. కొన్నిటిలో పీచు పదార్థం ఎక్కువ ఉండటం వల్ల మలబద్ధక సమస్య ఉండదు. మరికొన్ని రకాలు అధిక రక్తపోటును నియంత్రిస్తాయి. అధిక బరువుతో ఇబ్బంది పడే వారు పండ్లను తీసుకోవడం వల్ల బరువును తగ్గించుకోవచ్చని వైద్యులు చెబుతున్నారు.



ఉమ్మడి జిల్లాలో సాగు ఇలా

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఆర్మూర్, మోర్తాడ్, బోధన్, కోటగిరి, డిచ్‌పల్లి, కమ్మర్‌పల్లి, బాల్కొండ, భిక్కనూర్, ఎడపల్లి, భీమ్‌గల్ మండలాల్లో పదేళ్ల కిందట 4,200 ఎకరాల్లో పండ్ల తోటలు సాగు అయ్యేవి. ప్రస్తుతం 5,800 ఎకరాల్లో సాగవుతున్నాయి. ఇందులో 4,200 ఎకరాల్లో మామిడి తోటలే ఉన్నాయి. జామ, బొప్పాయి, అరటి, పెద్ద రేను పండ్లు సాగవుతున్నాయి.

వినియోగంలో హైదరాబాద్ తర్వాత మనమే

పండ్ల వినియోగంలో హైదరాబాద్ తర్వాత ఉమ్మడి నిజామాబాద్ జిల్లానే ఎక్కువ. ఎందుకంటే నిజామాబాద్, బోధన్, కామారెడ్డి, బాన్సువాడ, ఆర్మూర్ పట్టణాల్లో ముస్లిం జనాభా ఎక్కువ. వీరు పండ్లు తినడానికి ఆసక్తి చూపుతుంటారు. రంజాన్ మాసంలో వినియోగం రెట్టింపుస్థాయిలో ఉంటుంది. నిత్యం ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో రూ.1 నుంచి 1.5 కోట్ల పండ్ల వ్యాపారం జరుగుతుందని ఉద్యానశాఖ అధికారుల అంచనా.

ఎక్కడ నుంచి వస్తున్నాయంటే..

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో పండ్ల వినియోగం పెరుగుతోంది. ఒకప్పుడు మహానగరాల్లో లభ్యమయ్యేవి విదేశీ పండ్లు కూడా ఇప్పుడు జిల్లాకు వచ్చేస్తున్నాయి.

– న్యూస్‌టుడే, చైతన్యపురి, నిజామాబాద్ వ్యవసాయం



● **గ్రీన్ ఆపిల్..** దీనికి ఇటీవల ఆదరణ పెరిగింది. నెదర్లాండ్స్, కెనడా, చైనా నుంచి ఇక్కడి హోల్‌సేల్ వ్యాపారులు దిగుమతి చేసుకుంటారు. నెలకు 10 వేల పెట్టెలు ఇక్కడికి దిగుమతి చేసుకుంటున్నారు. సిమ్లా నుంచి కూడా గ్రీన్ ఆపిల్ వస్తుంది



● **ఆపిల్..** ప్రధానంగా కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్‌ల నుంచి ఎక్కువగా వచ్చే ఆపిల్‌తో పాటు యూఎస్, చైనాకు చెందినవి కూడా ఇక్కడ లభ్యమవుతున్నాయి. స్వదేశీ, విదేశీ రకాల ధరల్లో కొంత వ్యత్యాసం ఉంటుంది. కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్‌లకు చెందిన ఆపిల్ పెట్టె (60-100 పండ్లు) సీజన్‌లో ధర రూ.1200 నుంచి 2వేల వరకు ఉంటే విదేశీ రకాల పెట్టె రూ.3వేల వరకు అమ్ముడుపోతోంది.



● **కివి..** యూఎస్, కెనడా, నెదర్‌లాండ్స్ ప్రాంతాల నుంచి వచ్చే కివి పండ్లకు గిరాకీ బాగా ఉంటోంది. 15 కిలోల పెట్టె ధర రూ.1000 వరకు పలుకుతోంది.



● **పియర్స్‌లో ఆకుపచ్చ, ఎరుపు రకాలు..** వీటిలో విదేశీ రకం కెనడా నుంచి దిగుమతి అవుతున్నాయి. స్వదేశీ రకం సిమ్లా నుంచి ఎక్కువగా వస్తున్నాయి. ఆకుపచ్చ, ఎరుపు రకాల్లో ఇవి ఆకట్టుకుంటున్నాయి. ఈ రెండింటికి ఆదరణ ఉంది. 32 పండ్లు ఉండే పెట్టె విదేశీ రకం అయితే రూ.2వేలు, స్వదేశీ రకం రూ.15 వందల వరకు అమ్ముడుపోతున్నాయి.



● **సంత్రాలు..** కెనడా, చైనా, నెదర్‌లాండ్స్ నుంచి వస్తున్నాయి. ఈ రకాలు ఎక్కువగా జూస్‌కు వినియోగిస్తారు. విదేశీ కావడంతో ధర ఎక్కువే 10 కిలోల పెట్టె ధర రూ.2వేల వరకు ఉంది. దేశవాళి రకాలు మహారాష్ట్ర, కర్ణాటక నుంచి వస్తాయి. ధర విదేశీ రకంతో పోలిస్తే సగాని కంటే తక్కువే.





పోషకాలు.. ఔషధ గుణాల సమ్మేళనం...

ప్రతి పండు పోషకాల సమ్మేళనమే. ఆయా సీజన్‌లో వచ్చే ఫలాలను తినడం ఎంతో మేలని పౌష్టికాహార నిపుణులు సూచిస్తున్నారు. కొన్ని రకాల పండ్లు రోగాలను నయం చేస్తాయి. అధిక రక్తపోటు, అల్జీమర్స్ లాంటి జబ్బులకు ఔషధాలుగా పనిచేస్తాయని చెబుతున్నారు.



● విటమిన్ సి, కె., రకరకాల పోషకాలతో నిండిన దానిమ్మ, జామ వంటి సీజనల్ పండ్లు శరీరంలోని రోగ నిరోధక శక్తిని పెంచుతాయి.

● జామపండులోని పీచు పదార్థం వల్ల మలబద్ధకం ఉత్పన్నం కాదు. జీర్ణ వ్యవస్థ సక్రమంగా పనిచేసేందుకు దోహదం చేస్తుంది. ఇది శరీర బరువును నియంత్రిస్తుంది. ఈ పండును తీసుకోవడం కడుపు నిండిన భావన కలుగుతుంది. సరైన పోషకాలు అందుతాయి. దీంతో ఇతర ఆహారం తక్కువగా తీసుకోవడం వల్ల అధిక బరువు సమస్య తగ్గుతుంది. ఏ విటమిన్ ఉండటం వల్ల కంటి ఆరోగ్యానికి మేలు చేస్తుంది.



● దానిమ్మలో పొటాషియం, ఏ, సి, బి6 విటమిన్లు, ఫోలిక్ యాసిడ్ పుష్కలంగా ఉంటాయి. ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు రొమ్ము, ప్రోస్టేట్ ఇతర కేన్సర్లు రాకుండా నివారిస్తాయి. గర్భిణులు దానిమ్మ పండ్లు తీసుకుంటే శిశువు ఎదుగుదలకు ఉపకరిస్తుంది. కాలేయ సమస్యలు నివారిస్తుంది. దానిమ్మ వివిధ రకాల అలెర్జీలను నియంత్రణలో ఉంచుతుంది.

● నేరేడు పండులో కాల్షియం, ఐరన్, పొటాషియం, విటమిన్ సి అధికంగా ఉండటం వల్ల ఆరోగ్యానికి మేలు చేస్తుంది. వ్యాధి నిరోధక శక్తి పెంచడటంతోపాటు కళ్లు, చర్మ సౌందర్యానికి మంచివి. శరీరంలో హిమోగ్లోబిన్ శాతం పెంచడానికి ఇవి దోహదం చేస్తాయని అధ్యయనంలో తేలింది. అధిక రక్తపోటును నియంత్రణలో ఉంచడానికి నేరేడు పండ్లు ఉపయోగపడతాయని నిపుణులు చెబుతున్నారు.

● బొప్పాయిలో ఉండే పీచు పదార్థం చెడు కొలెస్ట్రాల్‌తో పాటు పెద్దపేగు కేన్సర్ ముప్పును తప్పిస్తుంది. వీటిలో సి, ఎ విటమిన్లు ఉంటాయి. ఇందులో ఉండే బీటా కెరోటిన్ వ్యాధి నిరోధక శక్తిని ఇనుమడింపజేస్తుంది. కంటి ఆరోగ్యానికి మేలుచేస్తుంది.

● అన్ని ఫలాల కంటే చౌక అరటి పండు. దీనిలో తక్షణం శక్తిని ఇచ్చే గుణం ఉంటుంది. కాలంతో పని లేకుండా అన్ని సీజన్లలో ఇవి దొరుకుతాయి. యాంటీ ఆక్సిడెంట్లుతోపాటు విటమిన్లు, మినరల్లు పుష్కలంగా ఉంటాయి. 100 గ్రాముల అరటి పండులో 90 కాలరీల శక్తి, 10 గ్రాముల పీచు, 12 గ్రాముల చక్కెర లభిస్తుంది. జీవక్రియలకు ఉపయోగపడే పోషకాలతోపాటు కాల్షియం, ఐరన్ ఉంటుంది. రక్తపోటును నియంత్రించి గుండె పనితీరును మెరుగు పరుస్తుంది.

వినియోగం గణనీయంగా పెరిగింది

రవూస్ లాలా, పండ్ల వ్యాపారి, నిజామాబాద్ బస్టాండు

ముప్పై ఏళ్లుగా పండ్ల వ్యాపారం చేస్తున్నాను. ప్రస్తుతం వ్యాపారం పూర్తిగా మారిపోయింది. అప్పట్లో నాలుగైదు రకాలే దొరికేవి. ఇప్పుడు విదేశాల్లో పండే పండ్లన్నీ మార్కెట్‌కు వస్తున్నాయి.

15 ఎకరాలలో ప్రత్యేక మార్కెట్

దివ్య కులాచారి, చైర్‌పర్సన్, మార్కెట్ కమిటీ, నిజామాబాద్.

స్థానికంగా కూరగాయలతో సమానంగా పండ్ల వ్యాపారం జరుగుతోంది. నగరంలోని శ్రద్ధానంద్‌గంజ్‌లో పండ్ల హోల్‌సేల్, రిటైల్ వ్యాపారం నిర్వహించుకునేందుకు 15 ఎకరాల స్థలాన్ని గుర్తించాం. స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చాం. వ్యాపారులు కూడా మార్కెట్‌కు వచ్చి చూశారు.

పండ్ల సాగుకు ప్రత్యేక శ్రద్ధ

సునందారాణి, ఉద్యానశాఖ ఉపసంచాలకులు

పండ్లసాగుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం. ఉద్యానశాఖ నుంచి హరితహారంలో పండ్ల మొక్కలు పంపిణీ చేయడంతో ఉభయజిల్లాల్లో సాగు బాగా పెరిగింది. జిల్లా అవసరాలకు సరిపోయే పండ్లు పండించాలనే లక్ష్యంతో రైతులకు అవగాహన కల్పిస్తున్నాం.

విదేశీ పండ్లలో.. పోషకాలు భలే...

● **కివి:** ద్రాక్షలాగానే ఇది తీగకు వేలాడే పంట. పులుపు తీపి కలిగిన రుచి ఉంటుంది. విటమిన్ సి, కె, ఇ అధికంగా ఉంటాయి. ఔషధ గుణం సంపన్నం.

● **ప్లమ్:** చూడటానికి చిన్న ఆపిల్, చిన్న సైజు టమాటాలా కనిపిస్తుంది. పెద్ద రేగు పండు సైజులో ఉంటుంది. ఇందులో క్యాల్షియం, సి, బి విటమిన్లు, మెగ్నీషియంతోపాటు ఇతర పోషకాలు ఈ పండులో మెండుగా ఉంటాయి. ఫైబర్ వల్ల జీర్ణశక్తి పెంచుతుంది.

● **డ్రాగన్:** క్యాబేజీ సైజులో పైకి గులాబి రంగులో ఉండే ఈ పండుకు దళసరి తొక్క ఉంటుంది. లోపల ఎక్కువగా తెలుపు, కొన్ని ఎరుపు రంగులో కనిపిస్తాయి. చిన్న గింజలు ఉంటాయి. విటమిన్ సి, ఫాస్ఫరస్, కాల్షియం, ఫైబర్‌తోపాటు యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ. వ్యాధి నిరోధక శక్తితోపాటు కేన్సర్లను నియంత్రిస్తుంది.

● **చెర్రీ:** ఇవి నగరానికి అధికంగా దిగుమతి అవుతుంటాయి. ఇందులో కార్బొహైడ్రేట్లు, షుగర్స్, విటమిన్ సి, పొటాషియం పుష్కలంగా లభిస్తాయి.

● **స్ట్రాబెర్రీ:** విదేశాలతోపాటు మన వద్ద కూడా ఇది పండుతుంది. ఇందులోనూ విటమిన్ సి, కాల్షియం అధిక స్థాయిలో ఉంటాయి. యాంటీ ఆక్సిడెంట్లు లభిస్తాయి.

మైనపు పూత, కార్బైడ్‌లతో జాగ్రత్త...

చాలా విదేశీ పండ్లను విదేశాల నుంచి రప్పిస్తున్నారు. ఆపిల్‌ను పలు దేశాల నుంచి నేరుగా ముంబయి నౌకాశ్రయానికి దిగుమతి చేస్తున్నారు. అక్కడ శీతల గిడ్డంగుల్లో నిల్వ చేసి దేశంలోని ఇతర నగరాలకు పంపుతున్నారు. అమెరికా నుంచి ఆపిల్స్ హైదరాబాద్ మార్కెట్‌కు రావాలంటే తక్కువలో తక్కువ 40 రోజులు పడుతుంది. ఈ నేపథ్యంలో తాజాదనం కాపాడడానికి మైనం(వ్యాక్స్) పూత పూస్తున్నారు. ఇది మరీ ఎక్కువైతే అనారోగ్య సమస్యలకు దారి తీస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. తొక్క తీయకుండా నేరుగా తినే ఏ పండ్లు అయినా సరే బాగా శుభ్రం చేసిన తర్వాత తీసుకోవడం మంచిదని సూచిస్తున్నారు. నల్లా నుంచి ధారగా పడుతున్న నీటి కింద ఉంచి బాగా కడిగితే మైనపు పూతతోపాటు రసాయన అవశేషాలు లేకుండా చేసుకోవచ్చు. విదేశాల నుంచి వస్తున్న పండ్లను కొని తినాలంటే దుకాణం నుంచి తెచ్చాక తినే వరకు చాలా భద్రంగా కాపాడాలి. 2 డిగ్రీల ఉష్ణోగ్రత లోపు నిల్వ చేయాలి. ఏ మాత్రం ఆలస్యమైనా వాటిపై ఉన్న మైనపు పూత కరిగి త్వరగా పాడయ్యేందుకు ఆస్కారం ఉంది. మామిడి పండ్ల సీజన్‌లో వాటిని ఎక్కువగా మగ్గించడానికి కార్బైడ్ వినియోగిస్తుంటారు. శరీర అవయవాలను ఇది తీవ్రంగా దెబ్బ తీస్తుంది. అయితే ప్రస్తుత రకాల్లో దీనిని వినియోగించడం తక్కువ. మైనపు పూత విషయంలో మాత్రం జాగ్రత్తగా ఉండాలి.

ఎన్నో ఉపయోగాలు ఉన్నాయి...

● పండ్లలో సహజంగానే ఫ్యాట్, సోడియం, కేలరీలు చాలా తక్కువగా ఉంటాయి. చెడు కొలస్ట్రాల్ అసలు ఉండదు. అతి ప్రధానమైన పోషకాలు లభిస్తాయి. వివిధ రోగాలతో బాధపడే వారికి పండ్లు తినాలని వైద్యులు సూచిస్తుంటారు.

● అరటి పండ్లు, కమలాల్లో పొటాషియం అధిక స్థాయిలో లభ్యమవుతుంది. ఇది ఎక్కువగా ఉన్నవి తీసుకోవడం వల్ల రక్తపోటు నియంత్రణలో ఉంటుంది.

● పండ్లలోని పీచు పదార్థాల వల్ల శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ప్రమాణాలు నియంత్రణలో ఉంటాయి. దీని వల్ల గుండె జబ్బుల బారిన పడే ముప్పు తగ్గుతుంది. జీర్ణక్రియకు సహాయపడి మలబద్ధకం రాదు.

● సి విటమిన్ శరీరంలోని కణాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. గాయాలు తొందరగా మానేలా చేస్తుంది. దంతాలను, చిగుళ్లను ఆరోగ్యంగా ఉంచుతుంది.

ఇక్కడి నుంచే దిగుమతి

జిల్లాకు కశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్ నుంచి యాపిల్ పండ్లు, నాగ్‌పూర్, పుణె నుంచి ద్రాక్ష, బెంగళూరు నుంచి అరటి, దానిమ్మ, పెద్ద జామ, నారింజ, ఆంధ్రా నుంచి జామ, బొప్పాయి, మామిడిపండ్లను జిల్లాకు భారీగా దిగుమతి చేసుకుంటాం. దుబాయ్ నుంచి ఖర్జూరా, అమెరికా స్టాబెర్రీ, వాషింగ్టన్ యాపిల్, కాలిపోర్నియా ద్రాక్ష న్యూజిలాండ్ కివిస్, ఆస్ట్రేలియా నుంచి డ్రాగన్, లియన్ పియర్, లాంటి విదేశీ పండ్లు జిల్లాకు వస్తున్నాయి. ఒక్కప్పుడు ప్రత్యేక కేంద్రాల్లో మాత్రమే దొరికే విదేశీ పండ్లు ఇప్పుడు తోపుడుబండ్లు, రోడ్లపై ఉన్న దుకాణాలలో కూడా దర్శనమిస్తున్నాయి..

అలర్జీలు ఉంటే.. 'అవి' తినొద్దు

-డాక్టర్ రమణప్రసాద్, శ్వాసకోశ వ్యాధి నిపుణులు, కిమ్స్



సాధారణ జలుబు నుంచి కాపాడుకోవడానికి నిమ్మజాతి పండ్లు నిమ్మకాయ, బత్తాయి, ఆరెంజ్, ఉసిరి కాయ మంచిది. వీటిలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. శరీరంలో వ్యాధి నిరోధక శక్తి పెంచుతుంది. తీవ్రమైన శ్వాసకోశ వ్యాధులైన బ్రాంకైటీస్, అలర్జిక్ బ్రాంకైటిస్, ఆస్తమా ఉన్న వారు వీటిని తీసుకుంటే మాత్రం కొందరిలో సమస్య పెరిగే అవకాశం ఉంటుంది. కాబట్టి శ్వాసకోశ అలర్జీలు ఉన్నవాళ్లు ఈ రకాల పండ్లకు దూరంగా ఉండటమే మంచిది. కొందరు అప్పటి వరకు మంచిగా ఉన్నా సరే... ఈ రకాల పండ్లు తిన్నా, జ్యూస్ తాగినా.. కొంత సేపటికి ఒక్కసారిగా గొంతులో నస, దగ్గు, జలుబు, ముక్కు కారడం తదితర ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఇలాంటి వారు వాటి జోలికి వెళ్లకుండా ఉండటమే మేలు. సీతాఫలం కూడా ఆస్తమా ఉన్నవారిలో సమస్యను ఎక్కువ చేస్తుంది. సాధారణంగా ఆపిల్, బొప్పాయి, సపోటా, దానిమ్మ పండ్లు అలర్జీలకు గురి చేయవు. ఇవి తినవచ్చు. ముఖ్యంగా శీతాకాలంలో పండ్లను ఫ్రిజ్‌లో పెట్టకుండా శుభ్రంగా కడిగి తీసుకోవాలి. సిట్రస్ అధికంగా ఉండే వాటిని ఖాళీ కడుపుతో తింటే ఎసిడిటీ పెరిగి ఆస్తమా తీవ్రతకు కారణమవుతుంది. బెర్రీ పండ్లు కూడా అలర్జీలకు కారణమవుతాయి.

కిడ్నీ రోగులు వీటికి దూరంగా ఉండాల్సిందే..

-డాక్టర్ శ్రీభూషణ్‌రాజు, సీనియర్ నెఫ్రాలజిస్టు, నిమ్స్



కిడ్నీ సమస్యలతో బాధపడే వారు ఆపిల్, బొప్పాయి తప్ప అన్ని రకాల పండ్లకు దూరంగా ఉండటమే మేలు. ఎందుకంటే పండ్లలో పొటాషియం శాతం ఎక్కువగా ఉంటుంది. ఆరోగ్యవంతమైన వ్యక్తుల్లో ఇది అవసరం. అదే కిడ్నీ వ్యాధి ఉన్నవారిలో పొటాషియంను మూత్రపిండాలు వడ పోయలేవు. ఫలితంగా రక్తంలో పేరుకు పోతుంది. దీంతో గుండె పనితీరుపై ప్రభావం పడుతుంది. పుచ్చకాయ, దానిమ్మ, అరటి, మామిడి పండ్లు, సపోటాల్లో ఎక్కువగా పొటాషియం ఉంటుంది. వీటికి దూరంగా ఉండాలి. అధిక రక్తపోటు ఉన్నవాళ్లు ఎక్కువ పండ్లు తీసుకోవాలి. కాల్షియం, పొటాషియం ఉన్నవి తీసుకోవడం వల్ల రక్త నాళాలు బాగా పనిచేస్తాయి. 5-10 శాతం బీపీ తగ్గించుకోవచ్చు. నిత్యం వ్యాయామం, పండ్లు తీసుకోవడం వల్ల బీపీని నియంత్రణలో పెట్టుకోవచ్చు. మధుమేహం ఉన్నవాళ్లు అన్ని రకాల పండ్లు మితంగా తినొచ్చు. అయితే భోజనంతో పాటు తినకూడదు. భోజనంలో చాలా కేలరీలు ఉంటాయి. శరీరంలో సుగర్ స్థాయి పెంచుతాయి. స్నాక్స్, అల్పాహారం సమయంలో వీటిని తీసుకోవాలి. ఒక్కసారిగా ఎక్కువగా తీసుకోకూడదు.

చెరువుకు నీరు.. పల్లెకు పని!

పెరిగిన భూగర్భ జలం | **రైతులకు అధిక దిగుబడులు** | **మెరుగైన ఉపాధి అవకాశాలు**

న్యూస్‌టుడే, సదాశివనగర్

రాష్ట్రప్రభుత్వం చేపట్టిన మిషన్‌కాకతీయ ఫలాలు ప్రజలకు అందుతున్నాయి. కాకతీయుల కాలంలో నిర్మాణం చేసిన చెరువులు ఉమ్మడి రాష్ట్రంలో పునరుద్ధరణకు నోచుకోకపోవడంతో పూడికతో నిండిపోయాయి. గంగాళం వలే ఉండాల్సిన చెరువులు తాంబాలవలే మారాయి. ఈ నేపథ్యంలో స్వరాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం మిషన్‌కాకతీయ పేరుతో చెరువుల పునరుద్ధరణకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా జిల్లాలోని సదాశివనగర్ మండల కేంద్రంలోని పాతచెరువును పునరుద్ధరించారు. దీనితో ఈ ప్రాంతంలో భూగర్భజలాలు పెరగడంతో పాటు మత్సకారులకు, రజకులకు ఉపాధి అవకాశాలు మెరుగయ్యాయి. పునరుద్ధరణ చేపట్టకముందు కేవలం మూడు నెలల పాటు మాత్రమే చెరువులో నీరు నిల్వ ఉండేది. ప్రస్తుతం చెరువులో ఏడాది పాటు నీరు నిల్వ ఉంటోంది. దీనితో పాడిపశువులకు తాగునీటి సమస్యతోపాటు చేపల పెంపకానికి అనుకూలంగా మారింది. చెరువు పునరుద్ధరణలో భాగంగా తొలగించిన పూడిక మట్టిని పంటపొలాలకు తరలించడంతో భూసారం పెరిగి దిగుబడులు సైతం గణనీయంగా పెరిగాయి. చెరువు పునురుద్ధరణ పల్లెవృత్తులకు పట్టం కట్టడంతో పాటు రైతన్న పాలిట దరువుగా మారింది.

పునరుద్ధరణకు సీఎం శ్రీకారం

మిషన్‌కాకతీయ పనుల ప్రారంభంలో భాగంగా రాష్ట్రముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలోనే మొదటగా ఈ చెరువులో పునరుద్ధరణ పనులకు శ్రీకారం చుట్టారు. దీనితో అధికారులు, స్థానిక ఎమ్మెల్యే రవీందర్ రెడ్డి ప్రత్యేక పర్యవేక్షణలో పనులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేశారు. దీనితో పాటు గత 50 సంవత్సరాలనుంచి పూడికతొలగించకపోవడంతో పూడిక మట్టిలో పోషకాలు సమృద్ధిగా ఉన్నాయని వ్యవసాయాధికారులు వెల్లడించారు. దీంతో రైతులు పోటీపడి పంటపొలాల్లోకి ట్రాక్టర్లతో మట్టిని తరలించుకున్నారు. ఈ పూడిక మట్టితో భూసారం పెరగడంతో పాటు చెరువులో నీటి నిల్వసామర్థ్యం గణనీయంగా పెరిగింది. పూడిక మట్టిలో పోషకాల శాతం అధికంగా ఉండడంతో ఈ ప్రాంత రైతులే కాకుండా ఇతర ప్రాంతాల రైతులు సైతం పూడిక మట్టిని తమ తమ పంట పొలాలకు తరలించుకున్నారు.



పాత చెరువులో పునరుద్ధరణ పనులను ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ (దాచిన చిత్రం)

చెరువు పునరుద్ధరణకు మంజూరైన నిధులు, ఆయకట్టు వివరాలు

చెరువు పేరు	: పాతచెరువు
ఆయకట్టు	: 300 ఎకరాలు
విస్తీర్ణం	: 112 ఎకరాలు
పునరుద్ధరణకు మంజూరైన నిధులు	: రూ. 1.88 కోట్లు
పూర్వపు సాగువిస్తీర్ణం	: 56 ఎకరాలు
పునరుద్ధరణ తరువాత సాగువిస్తీర్ణం	: 300 ఎకరాలు



జలకళను సంతరించుకున్న పాతచెరువు

దీనితో జిల్లాలోనే అత్యధికంగా పూడిక మట్టిని తొలగించినట్లు అధికారులు పేర్కొన్నారు. దీనిలో భాగంగా జిల్లాలోని సదాశివనగర్ పాత చెరువు పునరుద్ధరణపనులను స్వయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించారు.

భూగర్భజలాల వృద్ధి

పూడిక మట్టితో నిండి ఉండడంతో నీటి నిల్వ సామర్థ్యం లేక చెరువు పూర్తిగా ఆనవాళ్లను కోల్పోయింది. దీంతో ఆయకట్టు రైతులు చెరువుకింది పంటలు సాగుకు వెనుకంజవేసేవారు. ఆయకట్టు రైతులు ప్రధానంగా బోరుబావుల నీటిపైనే ఆధారపడి పంటలు సాగుచేస్తుండేవారు. దీనికి తోడు వర్షాలు కురిసినా నీటిని నిల్వచేసుకునే సౌకర్యం లేకపోవడంతో బోరుబావులు కేవలం రెండు నెలల పాటే సమృద్ధిగా నీరు పోసేవి. ప్రస్తుతం చెరువు పునరుద్ధరణతో చెరువులో నీరు సమృద్ధిగా నిల్వఉండడంతో పాటు భూగర్భజలాలు సైతం గణనీయంగా వృద్ధి చెందాయని భూగర్భనిపుణులు పేర్కొంటున్నారు. గతంలో ఈ ప్రాంతంలో 12మీటర్ల లోతులో ఉండే భూగర్భజలాలు ప్రస్తుతం 9మీటర్లలోతులో ఉన్నాయని భూగర్భశాస్త్రవేత్తలు వెల్లడించారు.

మత్స్యకారులకు...

చెరువు పల్లెకు దరవు అనే నానుడిని ఈ చెరువు పునరుద్ధరణ నిజం చేస్తోంది. ప్రస్తుతం ఈపనులు చేపట్టడంతో మత్స్యకారుల చేపల పెంపకం చేపడుతున్నారు. దీనిలో సుమారుగా లక్షన్నర చేపపిల్లలను పెంచుతున్నారు. గతంలో నీటి నిల్వ సామర్థ్యంలేక బరువు తక్కువగా ఉండడంతో పాటు వర్షాకాలం తదుపరి చేపలు మృత్యువాత పడేవి. ప్రస్తుతం నీటి నిల్వ సామర్థ్యం పెరగడంతో చేపలు గణనీయంగా వృద్ధి చెందుతున్నాయని మత్స్యకారులు ఆనందం వ్యక్తంచేస్తున్నారు. దీంతో పాటు ప్రభుత్వం వందశాతం రాయితీపై చేపపిల్లల పంపిణీ చేస్తుండడంతో సుమారు 60 కుటుంబాల మత్సకారులు ఉపాధి పొందుతున్నారు. దీనికి తోడు పశువులు, గొర్రెలు, మేకలకు తాగునీటి సమస్య తీరింది. రజకులు దుస్తులు ఉతకడానికి బోరుబావులు వద్దకు వెళ్లవలసి ఉండేది. రైతులు రజకులను అన్ని వేళల్లో అనుమతించేవారు కాదు దీంతో రజకులు ఇబ్బందులు పడేవారు. చెరువులో సమృద్ధిగా నీరు ఉండడంతో అన్ని వర్గాల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

నీటి నిల్వ సామర్థ్యం పెరిగింది

\- కమలాకర్‌రావు



చెరువులో పూడికతీత చేపట్టడంతో నీటి నిల్వసామర్థం పెరిగింది. దీంతో ఈ ప్రాంతంలో భూగర్భజలాలు గణనీయంగా పెరిగాయి. బోరుబావుల నుంచి పుష్కలంగా నీరు వస్తోంది. రెండు పంటలు పండించుకోగలుగుతున్నాం. భూమి మీద పడ్డ ప్రతి వర్షపు నీటి చుక్కను నిల్వచేసుకోగలుగుతున్నాం. సాగునీటి వనరులు లేని ఈ ప్రాంత రైతులకు మిషన్ కాకతీయ వరంగా మారింది.

భూసారం పెంపుదలకు దోహదం

\- దేవారెడ్డి



చెరువులోని పూడిక మట్టి పంట పొలాలకు తరలించారు. ఈ పూడిక మట్టిలో పోషకాలు ఉండడం మూలంగా భూసారం పెరిగింది. దీంతో రసాయనిక ఎరువుల వినియోగం తగ్గించాం. పెట్టుబడులు తగ్గి దిగుబడులు పెరిగాయి. చెరువులో పూడికతీతతో రెండు విధాలుగా రైతులకు ప్రయోజనం కలిగింది. భూగర్భజలాలు పెరగడంతో పాటు భూసారం పెంపుదలకు దోహదపడింది.

మత్స్యకారులకు ఉపాధి

\- సుభాష్, మత్సకారుడు



చెరువులో పూడిక తొలగించడంతో పాటు వర్షాలు కురవడంతో చెరువు నిండింది. దీనితో గత రెండు సంవత్సరాలుగా చెరువులో చేపపిల్లల పెంపకం చేపట్టాం. ఈ ప్రాంతంలోని మత్స్యకారులకు ఏడాది పాటు ఉపాధి లభిస్తోంది. పూడిక తీతకు ముందు వీరికి ఉపాధి లేక పట్టణాలకు వలసలు పోవాల్సిన పరిస్థితి. ప్రస్తుతం మేమే మరో నలుగురికి ఉపాధి కల్పించే స్థితికి చేరుకున్నాం.

మిషన్‌తో బహుళ ప్రయోజనాలు

\- రవీందర్‌రెడ్డి, ఎమ్మెల్యే, ఎల్లారెడ్డి



రాష్ట్ర ముఖ్యమంత్రి బంగారు తెలంగాణ సాధనే లక్ష్యంగా మిషన్‌కాకతీయను చేపట్టారు. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని చెరువులు, కుంటలను విడతల వారీగా పునరుద్ధరణ చేపడుతున్నాం. దీనితో రైతులు, మత్స్యకారులతో పాటు సబ్బండ వర్గాలకు ప్రయోజనం చేకూరుతోంది. చెరువులో నీటి నిల్వ సామర్థ్యం పెరగడంతో తాగు, సాగు నీటి సమస్యలు తీరుతున్నాయి

వర్సిటీలో శౌర్య దివస్

తెవివి క్యాంపస్(డిచ్‌పల్లి), న్యూస్‌టుడే: తెలంగాణ విశ్వవిద్యాలయంలో సోమవారం అంబేడ్కర్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శౌర్య దివస్ నిర్వహించారు. బాలుర వసతి గృహంలో కేక్ కోశారు. పుణె దగ్గరలోని భీమా కోరెగాం పోరాటాలు 200 ఏళ్లు పూర్తి చేసుకున్నందున విజయోత్సవం జరిపినట్లు ఏఎస్ఏ కన్వీనర్ జగన్ తెలిపారు. కార్యక్రమంలో కమిటీ నాయకులు ధీరజ్, ప్రవీణ్, ఉదయ్, జగన్, అశోక్, భాస్కర్, దినేశ్, వినోద్ తదితరులు ఉన్నారు.

సీసీ కెమెరాలు తొలగింపు

తెవివి క్యాంపస్(డిచ్‌పల్లి): తెవివి బాలిక వసతి గృహంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను తొలగించాలని ఆదివారం విద్యార్థినులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగడంతో అధికారులు స్పందించారు. వసతి గృహంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను సోమవారం తొలగించారు. దీంతో విద్యార్థినులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

తెవివి క్యాంపస్(డిచ్‌పల్లి): వ్యవసాయానికి 24 గంటల విద్యుత్తు ఇస్తున్నందున తెవివిలో సోమవారం టీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. బాలుర వసతి గృహం ఎదుట జరిగిన ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్వీ అధ్యక్ష, కార్యదర్శులు సంపత్, విజయ్, నాయకులు అజయ్, గోవర్ధన్ తదితరులు ఉన్నారు.



కేక్ కోస్తున్న అంబేద్కర్ స్టూడెంట్స్ అసోసియేషన్ సభ్యులు



వర్సిటీలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న టీఆర్ఎస్వీ నాయకులు



మాట్లాడుతున్న ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సుధీర్

తిరుపతిరావు కమిటీని రద్దు చేయాలి

కామారెడ్డి పట్టణం, న్యూస్‌టుడే: ప్రైవేటులో ఫీజుల దోపిడీపై అధ్యయనానికి నియమించిన తిరుపతిరావు కమిటీని వెంటనే రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సుధీర్ పేర్కొన్నారు. సోమవారం జిల్లాకేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలకు వత్తాసు పలికేలా ప్రభుత్వం వ్యవహరించడం శోచనీయమన్నారు. అధిక ఫీజులు వసూలు చేసుకోవడానికి తిరుపతిరావు కమిటీ పచ్చజెండా ఊపడం సిగ్గుచేటన్నారు. ఏటా 10 శాతం ఫీజులను పెంచుకోవాలని కమిటీ సూచించడం తగదన్నారు. కమిటీని రద్దు చేయకుంటే విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సంస్థ ప్రతినిధులు నరేష్, పవన్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



బౌండరీల మోత..

- స్ప్రైట్ ఈసీసీ కప్-2017
- నేడు క్వార్టర్ పోటీలు
- సీనియర్స్‌లో సెమిస్‌కు చేరిన ఆర్.కె.డిగ్రీ కళాశాల కామారెడ్డి జట్టు

న్యూస్‌టుడే, నిజామాబాద్ క్రీడావిభాగం

నారాయణ విద్యా సంస్థల సౌజన్యంతో నిర్వహిస్తున్న "స్ప్రైట్ ఈనాడు ఛాంపియన్ క్రికెట్ కప్" 2017 టోర్నీ క్వార్టర్ పోరుకు సిద్ధమయింది. సీనియర్స్‌లో కామారెడ్డి ఆర్. కె. డిగ్రీ, పీజీ కళాశాల జట్టు సెమిస్‌కు చేరింది. జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో జరుగుతున్న క్రికెట్ పోరులో అయిదో రోజైన సోమవారం జరిగిన మ్యాచ్‌లు ఉత్కంఠభరితంగా సాగాయి. సీనియర్స్, జూనియర్స్ మ్యాచ్‌ల్లోనూ బ్యాటింగ్ జోరు కొనసాగి బౌండరీల మోత మోగింది. టోర్నీకి జిల్లా ప్రాయోజకులుగా ఎస్ఎస్ఆర్ విద్యాసంస్థలు, కేర్ డిగ్రీ కళాశాల వ్యవహరిస్తోంది. క్రీడాకారులకు వైద్యసేవలను అందించేందుకు జయ ఆసుపత్రి సిబ్బంది సునీల్, ఆనంద్ హాజరయ్యారు. మ్యాచ్‌లను క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధులు శ్రీనివాస్‌రావు, ఫారస్ పర్యవేక్షించారు. సీనియర్ మ్యాచ్‌లకు ఎ.రమేష్ ఆకుల నాగరాజు, మహేందర్ అంపైర్లుగా, జి.సందీప్ స్కోరర్‌గా వ్యవహరించారు. జూనియర్ మ్యాచ్‌లకు మహేష్, మణి అంపైర్లుగా, వేణు, విశాల్ స్కోరర్‌గా ఉన్నారు. మ్యాచ్‌ల ఫలితాలు ఇలావున్నాయి.



వికెట్ తీసిన ఆనందంలో క్రీడాకారులు

సీనియర్స్ విభాగం

క్షత్రియ విజయకేతనం..

వికెట్-ఏ పై జరిగిన మొదటిమ్యాచ్‌లో క్షత్రియ ఇంజినీరింగ్ కళాశాల, చేపూర్ జట్టు 9 వికెట్ల తేడాతో వాగ్దేవి డిగ్రీ కళాశాల నిజామాబాద్ జట్టుపై విజయకేతనం ఎగురవేసింది. మొదట బ్యాటింగ్ చేసిన వాగ్దేవి జట్టు 9.5 ఓవర్లలో 61 పరుగులకు ఆలౌటైంది టి.నరేష్ 26 పరుగులు చేశాడు. క్షత్రియ బౌలర్స్ అష్రఫుద్దీన్ 3 వికెట్లు, అజారుద్దీన్ 2 వికెట్లు తీశారు. క్షత్రియ జట్టు 7.5 ఓవర్లలో కేవలం ఒక వికెట్ కోల్పోయి 62 పరుగులు చేసింది. అష్రఫుద్దీన్ 20 పరుగులు చేశాడు. వాగ్దేవి బౌలర్ సేవాలాల్ ఒక వికెట్ తీశాడు

ఆర్కే ఇంజినీరింగ్ బోధన్ గెలుపు..

వికెట్-ఏపై జరిగిన రెండోమ్యాచ్‌లో ఆర్కే ఇంజినీరింగ్ కళాశాల బోధన్ జట్టు 29 పరుగుల ఆధిక్యంతో సీఎస్ఐ కళాశాల నిజామాబాద్ జట్టుపై గెలుపొందింది. ఆర్కే జట్టు 10 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 92 పరుగులు చేసింది. జట్టులో ఫిరోజ్ 36 పరుగులు, ఇమ్రాన్ 20 పరుగులు చేశాడు. సీఎస్ఐ బౌలర్ హరీష్ 2 వికెట్లు తీశాడు. సీఎస్ఐ కళాశాల 9.1 ఓవర్లలో 63 పరుగులకే ఆలౌటై ఓటమి చవిచూసింది. ఆర్కే బౌలర్ ఖలీల్ 2 వికెట్లు తీశాడు.

సాందీపని కామారెడ్డి విజయం..

వికెట్-ఏపై జరిగిన మూడో మ్యాచ్‌లో సాందీపని డిగ్రీ కళాశాల కామారెడ్డి జట్టు 26 పరుగుల ఆధిక్యంతో ఎస్ఎస్ఆర్ డిగ్రీ కళాశాల, నిజామాబాద్ జట్టుపై విజయం సాధించింది. సాందీపని జట్టు 10 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 86 పరుగులు చేసింది. రమేష్ 36 పరుగులు చేశాడు. ఎస్ఎస్ఆర్ బౌలర్ రవీందర్ 3 వికెట్లు, అవినాష్ 2 వికెట్లు తీశారు. ఎస్ఎస్ఆర్ జట్టు 10 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 55 పరుగులు చేసి ఓటమి పాలైంది. జట్టులో శివచరణ్ 29 పరుగులతో రాణించాడు. సాందీపని బౌలర్ షేక్ ఫిరదౌస్ 2 వికెట్లు తీశాడు.

వీఆర్ఈసీ గెలుపు

వికెట్-బిపై జరిగిన నాలుగో మ్యాచ్‌లో వీఆర్ఈసీ నిజామాబాద్ జట్టు 30 పరుగుల ఆధిక్యంతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆర్మూర్ జట్టుపై నెగ్గింది. వీఆర్ఈసీ 10 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 91 పరుగులు చేసింది జట్టులో నబీల్ 42 పరుగులు చేశాడు. ఆర్మూర్ బౌలర్స్ సక్యా 2 వికెట్లు తీశాడు. ఆర్మూర్ జట్టు 10 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 61 పరుగులు చేసి ఓటమి చెందింది. వీఆర్ఈసీ బౌలర్ అర్షద్ 2 వికెట్లు తీశాడు.

ఆర్.కె.కామారెడ్డి గెలుపు..

వికెట్-బిపై జరిగిన అయిదో మ్యాచ్‌లో ఆర్. కె. డిగ్రీ కళాశాల కామారెడ్డి జట్టు 25 పరుగుల ఆధిక్యంతో గిరిరాజ్ కళాశాల, నిజామాబాద్ జట్టుపై గెలిచింది. ఆర్. కె. జట్టు 10 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 95 పరుగులు చేసింది. జట్టులో రామ్‌రెడ్డి 48 పరుగులు చేశాడు. గిరిరాజ్ బౌలర్ భీల్‌సింగ్ 2 వికెట్లు తీశాడు. గిరిరాజ్ జట్టు 10 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 70 పరుగులు చేసి పరాజయం పొందింది. రాజేందర్ 15 పరుగులు చేశాడు. ఆర్. కె. బౌలర్ అఖిలేష్ 2 వికెట్లు తీశాడు.



భీమ్‌గల్ ఐటీఐ ఆటగాడు భాస్కర్ (55 పరుగులు)



బాన్సువాడ ఠాకూర్ జూనియర్ కళాశాల ఇలియాస్ (48 పరుగులు)



కామారెడ్డి ఆర్.కె. డిగ్రీ కళాశాల రామ్‌రెడ్డి (48 పరుగులు)

జూనియర్స్ విభాగం

శ్రీశారద నందిపేట్ విజయబావుటా..

వికెట్-బీపై జరిగిన మొదటిమ్యాచ్‌లో శ్రీశారద జూనియర్ కళాశాల నందిపేట్ జట్టు 7 వికెట్ల తేడాతో జీజేసి గాంధారి జట్టుపై విజయబావుటా ఎగురవేసింది. జీజేసీ గాంధారి జట్టు 10 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 65 పరుగులు చేసింది. శ్రీశారద బౌలర్స్ శ్రీరాం 3 వికెట్లు, మనోహర్ 2 వికెట్లు తీశారు. శ్రీశారద జట్టు 8.1 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 66 పరుగులతో విజయాన్ని అందుకుంది. అజహార్ 16 పరుగులు చేశాడు. జీజేసీ గాంధారి బౌలర్ పీర్‌సింగ్ 2 వికెట్లు తీశాడు.

ఠాగూర్ బాన్సువాడ జయకేతనం

వికెట్-బీపై జరిగిన రెండోమ్యాచ్‌లో ఠాగూర్ బాన్సువాడ జట్టు 6 వికెట్ల తేడాతో విజయ్ కళాశాల ఆర్మూర్ జట్టుపై గెలుపొందింది. విజయ్ జట్టు 10 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 96 పరుగులు చేసింది. సోహేల్ 24 పరుగులు చేశాడు. బాన్సువాడ బౌలర్ ప్రశాంత్‌రెడ్డి 2 వికెట్లు తీశాడు. ఠాగూర్ జట్టు 10 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 78 పరుగులు చేసింది. జట్టులో ఇలియాస్ 48 పరుగులతో రాణించాడు. విజయ్ జట్టు బౌలర్ శేఖర్ 3 వికెట్లు తీశాడు.

శ్రీఆర్యభట్ట కామారెడ్డి విజయభేరి..!!

వికెట్-బీపై జరిగిన మూడోమ్యాచ్‌లో శ్రీఆర్యభట్ట కామారెడ్డి జట్టు 36 పరుగుల ఆధిక్యంతో కాకతీయ కళాశాల నిజామాబాద్ జట్టుపై విజయభేరి మోగించింది. శ్రీ ఆర్యభట్ట జట్టు 10 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 102 పరుగులు చేసింది. జట్టులో పరుశురాం 38 పరుగులు, శ్రీనివాస్ 34 పరుగులు చేశారు. కాకతీయ బౌలర్ ఆదర్శ్ 2 వికెట్లు తీశాడు. కాకతీయ జట్టు 10 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 66 పరుగులు చేసి ఓటమి చెందింది. సాయివైభవ్ 30 పరుగులు చేశాడు.



శ్రీ ఆర్యభట్ట, శ్రీ కాకతీయ జూనియర్ కళాశాల జట్ల మధ్య టాస్ వేస్తున్న దృశ్యం

ఆదర్శ డిచ్‌పల్లి గెలిచింది..

వికెట్-బీపై జరిగిన నాలుగోమ్యాచ్‌లో ఆదర్శ కళాశాల డిచ్‌పల్లి జట్టు 9 పరుగుల ఆధిక్యంతో ప్రభుత్వ ఐటీఐ భీమ్‌గల్ జట్టుపై గెలిచింది. డిచ్‌పల్లి జట్టు 10 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 99 పరుగులు చేసింది. పవన్‌కళ్యాణ్ 22 పరుగులు, సాయికిరణ్ 18 పరుగులు చేశారు. భీమ్‌గల్ జట్టు 10 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 90 పరుగులు చేసి ఓటమిపాలయింది. జట్టులో భాస్కర్ 55 పరుగులతో అర్ధసెంచరీ చేసి రాణించాడు.

శ్రీభారతీ విజయదుంధుభి

వికెట్-బీపై జరిగిన అయిదోమ్యాచ్‌లో శ్రీభారతీ కళాశాల కామారెడ్డి జట్టు 7 వికెట్ల తేడాతో ఆర్కే ఇంజినీరింగ్ డిప్లొమా బోధన్ జట్టుపై విజయదుందుభి మోగించింది. ఆర్కే జట్టు 10 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 64 పరుగులు చేసింది. శ్రీభారతి జట్టు 8 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 66 పరుగులు చేసి విజయాన్ని చెజిక్కించుకుంది. వికాస్ 18 పరుగులు చేశాడు.

నేటి మ్యాచ్‌లు

సీనియర్స్ మ్యాచ్‌లు

ఉదయం 8 గంటలు: ప్రభుత్వ వైద్య కళాశాల, నిజామాబాద్ × ఎస్వీ డిగ్రీ కళాశాల, బోధన్
ఉదయం 10 గంటలు: క్షత్రియ ఇంజినీరింగ్ కళాశాల, చేపూర్ × సాందీపని డిగ్రీ కళాశాల కామారెడ్డి
మధ్యాహ్నం 12 గంటలు: ఆర్కే ఇంజినీరింగ్ కళాశాల బోధన్ × వీఆర్ఈసీ నిజామాబాద్
మధ్యాహ్నం 2 గంటలు: ఎస్పీఆర్ డిగ్రీ కళాశాల డిచ్‌పల్లి × ఉదయం 8 గంటల మ్యాచ్ విజేత

జూనియర్స్ మ్యాచ్‌లు

ఉదయం 8 గంటలు: ఎస్ఎస్ఆర్ జూనియర్ కళాశాల నిజామాబాద్ × ప్రభుత్వ పాలిటెక్నిక్ నవిపేట్
ఉదయం 10 గంటలు: ప్రభుత్వ పాలిటెక్నిక్ నిజామాబాద్ × శ్రీశారద కళాశాల నందిపేట్
మధ్యాహ్నం 12 గంటలు: క్షత్రియ ఇంజినీరింగ్ డిప్లొమా చేపూర్ × ఠాగూర్ కళాశాల బాన్సువాడ
మధ్యాహ్నం 2 గంటలు: శ్రీఆర్యభట్ట కళాశాల కామారెడ్డి × శ్రీభారతీ కళాశాల కామారెడ్డి
మధ్యాహ్నం 3.30 గంటలు: ఆదర్శ కళాశాల డిచ్‌పల్లి × ఉదయం 8 గంటల మ్యాచ్ విజేత

ముదిరాజ్‌ల్లో రాజకీయ చైతన్యం రావాలి



మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు గోపి

కుర్నాపల్లి(ఎడపల్లి), న్యూస్‌టుడే: రాజకీయ చైతన్యంతోనే ముదిరాజ్‌లు ఆర్థికంగా అభివృద్ధి చెంది అన్ని రంగాల్లో రాణించే అవకాశం కలుగుతుందని ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు ఇమ్మడిగోపి పిలుపు నిచ్చారు. మండలంలోని కుర్నాపల్లి గ్రామంలో సోమవారం తెలంగాణ ముదిరాజ్ సంఘం ఆత్మగౌరవ మహాసభను నిర్వహించారు. ఎడపల్లి మండల పరిషత్ కార్యాలయం నుంచి కుర్నాపల్లి వరకు భారీ ద్విచక్రవాహనాల ర్యాలీ నిర్వహించారు. అనంతరం పెద్దమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి సభ ప్రాంగణంలో ముదిరాజ్ జెండాను విష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని కుల సంఘాల వారి హక్కుల సాధన కోసం పోరుబాట పడుతున్నాయని ముదిరాజ్‌లు సైతం హక్కుల సాధనకు పోరాడాలన్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు గాంధేయమార్గంలో శాంతియుతంగా నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు. ముదిరాజ్‌లకు చెరువుల్లో చేపలు పట్టే హక్కును కల్పిస్తూ ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నంబరు 06ను రద్దు చేయాలని కొన్ని కులాలు కుట్రలు చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వెనుకబడి ఉన్న కులాలకు సంక్షేమ ఫలాలు అందకుండా చేయడం బాధకరమన్నారు. ఈసందర్భంగా నిర్వహించిన కళాకారుల ధూంధాం కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు నర్సయ్య, డివిజన్ అధ్యక్షుడు ఆత్మేల శ్రీనివాస్, మండల అధ్యక్షులు గంగాప్రసాద్, హన్మాండ్లు, నాగరాజు, కృష్ణ, ధర్మపురి, లక్ష్మణ్, రాములు, గంగాధర్, లక్ష్మి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

TENTH Social Studies

Globalisation

2 Marks Questions

Q: Why do Government try to attract more foreign investment?

A: More foreign investment helps in increasing the economic activities. This helps in employment generation. So the Government try to attract more foreign investment.

Q: Where do MNC's setup offices and factories for production? Give reason.

A: MNC's establish offices and factories for production near the markets or places where skilled and unskilled labours are available or where factors of production is available.

Q: What are the various ways in which countries can be linked?

A: The various ways in which countries can be linked are

★ The movement of goods, services, investment and technology.

★ The movement of people between countries in search of better income, better jobs, better education.

Q: The impact of globalisation has not been Uniform. Explain the statement.

A: ★ It is benifitted to rich persons in the urban areas.

★ Some large Indian companies emerged as MNCs.

★ Thousands of small producers closed their units and met losses.

★ Many employees lost their employment and workers saw their rights erode.

Q: Why do developed countries want developing countries to liberalise their trade and investment? What do you think should the developing countries in return?

A: ★ Developed countries want developing countries to liberalise their foreign trade and foreign investment.

★ So that MNC's owned by these developed countries can expand into developing countries.

★ Developed countries with huge wealth, which is greater than the budgets of many developing countries can influence the world trade balance.

Q: Appreciate the role of WTO in promoting Globalisation.

A: W.T.O. is playing a crucial role in promoting globalisation. It promotes global business and international trade. It is the process of rapid integration of the countries. It provides a global platform to the countries for smoother solution for their problems and to establish greater free trade agreements on goods, services and technology.

Q: MNCs provide better quality products. Do you agree?

A: MNCs setup offices and factories for production in regions where they can get cheap labour and other resources.

★ The production process is divided into small parts and spread out across the globe.

★ This is done so that the cost of production is low and the MNC's can earn greater Profits giving quality products.

Q: What is the difference between foreign trade and foreign investment?

A: Foreign trade: It is any kind of trade (exports & imports) with other countries of the world.

Foreign investment: Private capital investment by firms of one country into those of another country is called foreign investment.

Q: Nearly all major multi nationals are American, Japanese or European such as Nike, Coca-Cola, Pepsi, Honda, Nokia. Can you guess why?

A: To start a MNC, enormous wealth is required. Only developed countries like the above can start MNC's as their wealth sometimes exceeds the entire budget of the developing countries. They are financially strong. So most of the MNC's are from America, Europe and Japan.

Q: What are the problems being faced by the small producers and workers by the impact of Globalisation? (2 Marks)

A: The MNC place orders for production with small producers. The products produced are sold by the MNCs under their own brand names. The MNC's have tremendous power to determine manufacturing conditions for the local producers. The History has shown the most of the local producers have failed to compete with the MNC's. So, either they have sold their units to the MNC's or have been wiped off.

ప్రతిభ

What was the previous name of WTO?

4 Marks Questions

Q: How has liberalisation of trade and investment policies helped the globalisation process?

A: ★ Liberalisation of trade and investment helped the Globalisation process.

★ Its policies removed many barriers and restrictions in Industrialisation.

★ Establishment of MNCs accelerated the globalisation.

★ Quality of goods increased

★ Goods and services availability is greatly increased throughout the world.

★ Due to liberalisation of trade and investment policies transport system developed well.

★ Mobile Phones, internet and computer facilities developed well.

★ We can access any information with low cost internet facilities within seconds.

Q: What were the reasons for putting barriers to foreign trade and investment by the Indian Government? Why did it wish to remove these barriers?

A: ★ To protect the producers within the country from foreign competition.

★ Industries were just coming up, with foreign competition they may not survive.

★ Foreign investment may be influence our economy.

★ Our goods quality is less than compare to foreign goods.



Writer:
K. Srinivasa Rao
Subject Expert

★ Around 1991, Indian government decided that the time had come for foreign competition.

★ It believed that competition would improve our goods quality.

★ Foreign technology help for us.

★ So it wished to removed these barriers.

Q: Globalisation will continue in the future. Can you imagine what the world would be like twenty years from now? Give reasons for your answer.

A: After 20 years the world would undergo a positive change with the features of the following.

★ Improved quality of products

★ More access to information technology

★ Healthy competition

★ Better living standards

★ Increased volume of output, income and employment.

The above changes are going to happen because-

★ Human resources are plenty.

★ Enterpreneurship will grow.

★ Domestic markets of all major countries will experience growth.

★ All major countries will have a broad resource and Industrial base.

Q: Elsewhere we read what may be development for one may be destructive for others. The setting of SEZs has been opposed by some people in India. Find out who are these people why are they opposing it.

A: ★ What may be development for one may be destructive for others.

★ The setting of Special Economic zones has been opposed by some people.

★ SEZs need not pay taxes for first five years

★ SEZs have flexible labour laws.

★ They have world class facilities

★ People are against SEZs as many companies which setup SEZs are not functioning well.

★ They were provided exemptions at the expense of other companies.

Q: How is information technology connected with globalisation? Would globalisation have been possible without the expansion of IT?

A: Information and communication technology has played a major role in spreading out production of service across countries.

★ The development in IT in the areas of computers Tele communications, internet have been changing rapidly.

★ Internet also allows us to send instant e -mail and talk across the world at negligible costs.

★ With the help of IT, Globalisation able to integrate of one's country's economy with world economy.

★ Globalisation would not have been possible without expansion of IT.

Q: Supposing you find two people arguing: One is saying that globalisation has hurt our country's development. The other is telling globalisation is helping India develop. How would you respond to these arguments?

A: Positive Impact

1) Increases in the volume of trade in goods and services.

2) Inflow of private foreign capital and export orientation of the economy.

3) Increases the volume of out put, income and employment

Negative impact

1) It may not help in achieving sustainable growth

2) It may lead to aggravation of income inequalities within countries.

3) Whatever may be the negative impacts of the globalisation I feel that it has now become a process which is catching the fancy of more and more nations. Hence we must become ready to accept globalisation with grace and also maximise economic gains from the world market.

1 Mark Questions

Q: What is Globalisation?

A: Globalisation is a major change that occurred across the globe in the late 20th century. This has political, cultural as well as economic dimensions.

Q: What is Arab spring?

A: Tunisia, Egypt were influenced by each other's revolutions and uprooting of dictators. This was called Arab spring in the media.

Q: Would you say Ford motors is an MNC? Why?

A: Yes, we can say Ford motors is an MNC, because its production units have spread over 26 countries of the world. This is the most important feature of an MNC.

Q: What was the previous name of WTO?

A: The previous name of WTO was GATT (General Agreement on Trade and Tariff)

Q: When was the W.T.O established?

A: The W.T.O was established on 01.01.1995

Q: How many countries are currently the members of the W.T.O.?

A: The W.T.O has 159 member countries as on 2.3.2013

Q: What is tariff?

A: A tax on a duty on imports which can be levied on physical units is called tariff.

Q: What is Privatisation?

A: Privatisation means encouraging private sector and discouraging public sector.

Q: Where is the Headquarters of W.T.O?

A: It is in Geneva - Switzerland.

Q: What is meant by MNC?

A: An MNC is a Multi National Corporation, owns and controls production in more than one nation.

Q: What is liberalisation?

A: Removing barriers or restrictions set by the Government is known as liberalisation.

Q: Why was World Trade Organisation setup?

A: The World Trade Organisation was setup to liberalise international trade.

Q: Define Economic reforms of New Economic Policy 1991.

A: The Economic Reforms of NEP 1991 was called liberalisation of trade and business.

Q: Expand I.B.R.D. and S.E.Z and IMF.

A: I.B.R.D: International Bank for Reconstruction and Development.

S.E.Z: Special Economic Zone

IMF: International Monetary Fund

Q: What is outsourcing?

A: Outsourcing means going out to a source outside the company to buy regular service.

Q: State the new strategies of New Economic Policy.

A: 1) Liberalisation

2) Privatisation

3) Globalisation

Q: Write any two impacts of liberalisation and globalisation in India?

A: 1) There are better services in communication sector.

2) Many food processing companies have taken over the market.

ప్రతిభ

టీఆర్‌టీ-2017

తెలుగు (కంటెంట్)

జాతీయోద్యమ కవిత్వం

దీన్నే స్వాతంత్ర్యోద్యమం అంటారు. 'అందరూ ఒక్కటే' అనే భావమే జాతీయత. ఈ ఉద్యమం దేశభక్తితో కూడింది. ఆంగ్లేయుల పాలనకు వ్యతిరేకంగా, స్వాతంత్ర్య కాంక్షకు ప్రతిబింబంగా జాతీయోద్యమం ప్రారంభమైంది. దీనికి అనుగుణంగా తెలుగు కవులు తమ కలాలను ఝుళిపించి 'మేము సైతం' అన్నారు. తమ పాటలు, కావ్యాల ద్వారా ప్రజలను జాగృతపరిచారు. దేశభక్తిని రగిలించారు.

'భరత ఖండంబు చక్కని పాడియావు
హిందువులు లేగదూడలై ఏడ్చుచుండ
తెల్లవారను గడుసరి గొల్లవారు
పితుకుచున్నారు మూతులు బిగియగట్టి'

అనే చిలకమర్తి వారి పద్యం తెలుగువారిని ఉద్రేకపరిచింది. ఇందులో ఆంగ్లేయుల దోపిడీని అందరికీ అర్థమయ్యేలా వెల్లడించారు. చిలకమర్తివారే జైలుకు వెళ్లడం మాతృభక్తికి నిదర్శనమంటూ - 'చెరసాలల్ పృధుచంద్రశాలలెయగున్... ' అని చాటారు. రాయప్రోలు సుబ్బారావు దేశభక్తితో కూడిన పద్యాలు, గేయాలు ఎన్నో రాశారు. ఆంధ్రావళి, జడకుచ్చులు లాంటి రచనలు చేసి 'కోకిలస్వామి' అనిపించుకున్నారు. రాయప్రోలు వారి...

'ఏ దేశమేగినా ఎందుకాలిడిన
ఏ పీఠమెక్కినా ఎవ్వరెదురైన
పొగడరా నీ తల్లి భూమి భారతిని
నిలుపరా నీ జాతి నిండు గౌరవము'

గేయం నేటికీ ప్రచారంలో ఉంది.

తుమ్మల సీతారామమూర్తిని 'మహాత్ముడి ఆస్థాన కవి' అంటారు. 'తెనుగులెంక' (లెంక అంటే సేవకుడు) అనే బిరుదు సంపాదించారు. వీరి 'రాష్ట్ర గానం', 'మహాత్మకథ', 'ధర్మజ్యోతి' లాంటి రచనలు స్వాతంత్ర్యోద్యమానికి ఊపిరినిచ్చాయి.

జాతీయోద్యమంలో అంటరానితనం నిర్మూలన, ఖాదీ ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా, మద్యపాన నిషేధం లాంటివి అంతర్భాగాలయ్యాయి. వీటి గురించి తెలుగు కవులు ప్రచారం చేశారు. అంటరానితనాన్ని తీవ్రంగా నిరసిస్తూ మంగిపూడి వేంకటశర్మ 'నిరుద్ధ భారతం' రాశారు. అస్పృశ్యతపై రాసిన తొలి ఖండ కావ్యమిది. విశ్వనాథ, తుమ్మల, దాశరథి, వానమామలై వరదాచార్యులు, పుట్టపర్తి నారాయణాచార్యులు... ఇలా ఎందరో తమ కలాలతో ఆంగ్లేయులపై నిప్పులు కురిపించారు.

'మాతలకు మాత సంకల సంపత్సమేత
మా భరతమాత'

అన్న జాషువా 'బాపూజీ', 'నేతాజీ' లాంటి ఖండ కావ్యాలే కాకుండా, 'గబ్బిలం' సగమంతా దేశభక్తిని చాటేదే. గడియారం వేంకటశేషశాస్త్రి 'శివభారతం', దుర్భాక రాజశేఖర శతావధాని 'రాణా ప్రతాపసింహ', విశ్వనాథ 'ఝాన్సీలక్ష్మి' ఆ రోజుల్లో ఉత్తేజపరిచాయి. 'జాతీయ గేయ కవిసార్వభౌమ'గా పేరొందిన గరిమెళ్ల సత్యనారాయణ రాసిన 'మాకొద్దీ తెల్లదొరతనము దేవా..' అనే 120 పంక్తుల గేయం ఆంగ్లేయులను గడగడలాడించింది. తెలుగువారిని ఉద్రేకపరిచింది. ఉన్నవ లక్ష్మీనారాయణ - మాలపల్లి, వట్టికోట ఆళ్వారుస్వామి - ప్రజల మనిషి, మహీధర రామమోహనరావు - కొల్లాయి గట్టితేనేమి, వేంకట పార్వతీశ కవులు - మాతృ మందిరం... మొదలైన నవలలు స్వాతంత్ర్య పోరాటానికి సమాయత్తం చేశాయి. దామరాజు పుండరీకాక్షుడు రాసిన 'స్వరాజ్యసోపానాలు', 'గాంధీ మహోదయం', కొప్పరపు సుబ్బారావు రాసిన 'రోషనార', వేదం వెంకట్రాయశాస్త్రి రాసిన 'ప్రతాపరుద్రీయం' లాంటి నాటకాలు మరింత దేశభక్తికి తోడ్పడ్డాయి. శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి, గోపీచంద్, గంగినేని వెంకటేశ్వరరావు, బొల్లిముంత శివరామకృష్ణ, నెల్లూరి కేశవస్వామి మొదలైన వారంతా తమ కథల ద్వారా చైతన్యం కలిగించారు. కనుపర్తి వరలక్ష్మమ్మ 'గాంధీ దండకం' రాస్తే మంగిపూడి 'గాంధీ శతకం' రాశారు. గాంధీపై వచ్చినంత కవిత్వం మరో నాయకుడిపై రాలేదు. జాతీయ పతాకం, రాట్నం కవితా వస్తువులయ్యాయి. జాతీయ పతాకాన్ని తెలుగువాడైన పింగళి వెంకయ్య రూపొందించడం గర్వకారణం. గురజాడ 'దేశభక్తి' గేయం అంతర్జాతీయ గేయంగా ప్రశంసలు పొందింది.

జాతీయోద్యమ కవిత్వంపై ఆచార్య మద్దూరి సుబ్బారెడ్డి అక్షరాలా పరిశోధన చేసి, గ్రంథం వెలువరించారు. ఆంధ్ర రాష్ట్రోద్యమం, తెలంగాణ సాయుధ పోరాటం జాతీయోద్యమంలో భాగంగానే భావించాలి.

మీ అభిప్రాయాలు పంపాల్సిన మెయిల్ ఐడీ...
pratibhadesk@eenadu.net

తెలుగు సాహిత్యంలో చాలా ఉద్యమాలు వెలువడ్డా ఎక్కువగా కవిత్వోద్యమాలు సాహిత్యాన్ని ప్రభావితం చేశాయి. ఉద్యమం అంటే తీవ్రమైన ప్రయత్నం. ఇది కార్యరూపంగా కూడా ఉంటుంది. ఆధునిక ఉద్యమాల్లో జాతీయోద్యమం, భావ కవిత్వోద్యమాలు సమాంతరంగా కొనసాగాయి.

'కిన్నెరసాని' ఎవరి ఊహా ప్రేయసి ...?



రచయిత
ద్వానా శాస్త్రి
విషయ నిపుణులు

భావ కవిత్వోద్యమం

ఆంగ్లంలోని కాల్పనికోద్యమం భావ కవిత్వ ఉద్యమానికి మూలం. ఫ్రాన్స్, జర్మనీ, ఇంగ్లండ్ దేశాల్లో దీని ప్రభావం బాగా ఎక్కువ. 'లిరికల్ పొయెట్రీ' పేరు కూడా భావ కవిత్వానికి వాడుతున్నారు. భావ కవిత్వానికి ఆ పేరు పెట్టిన వారు గాడిచర్ల హరిసర్వోత్తమరావు. ఈ కవిత్వం 1910 లో ప్రారంభమై దాదాపు 1935 వరకు కొనసాగింది. ఆంగ్ల కవులైన జాన్సన్, షెల్లీ, వర్డ్స్‌వర్త్, కీట్స్, బైరన్, షేక్‌స్పియర్‌ల ప్రభావం తెలుగు కవులపై బాగా ఉంది. 'భావ కవిత్వం' అనే పేరుపై వాదోపవాదాలు జరిగాయి. భావం లేని కవిత్వం ఉండదు కదా! ఇందులో అస్పష్టత ఎక్కువ కాబట్టి 'అభావ కవిత్వం' అంటే సముచితంగా ఉంటుందన్నారు. 'వస్తువు, భావం, భాషలలో భావానికే ప్రాధాన్యం ఎక్కువ కాబట్టి భావ కవిత్వం అనే పేరు సమంజసమే' అన్నారు సి. నారాయణరెడ్డి.

భావ కవిత్వ లక్షణాలు:

★ ప్రకృతి ప్రీతి ★ ప్రణయారాధన
★ స్వేచ్ఛా ప్రయత్నం ★ ఆత్మాశ్రయరీతి
★ అపూర్వత లేదా అద్భుతతత్వం

డా. సి. నారాయణరెడ్డి 'ఆధునికాంధ్ర కవిత్వం - సంప్రదాయములు - ప్రయోగములు' అనే సిద్ధాంత వ్యాసంలో దేశభక్తి కవిత్వం - సంఘ సంస్కరణ కవిత్వం - స్మృతి కవిత్వం అనేవి కూడా చేర్చారు.

భావ కవిత్వంలో ప్రణయ తత్వానికే పెద్దపీట. ఇది ప్రబంధాల్లోని శృంగారం లాంటిది కాదు. భావ కవిత్వం ఉదాత్త ప్రణయానికి ప్రాధాన్యంతో వెలువడింది. స్త్రీని ఒక ఆరాధ్య దేవతగా భావిస్తారు. ప్రేయసిగా ఆదరిస్తారు. సహచరిగా గౌరవిస్తారు. రాయప్రోలు సుబ్బారావు 'తృణ కంకణం' కావ్యంతో భావ కవిత్వం మొదలైంది. ఈయన 'అమలిన శృంగార సిద్ధాంతం' ప్రతిపాదించారు. ఇందులో శారీరకమైన ఆకర్షణ కంటే స్నేహ మాధుర్యం ఎక్కువ. సంయోగ శృంగారంలో కంటే వియోగ శృంగారంలో పరవశిస్తారు. ఇందులో ఆత్మాశ్రయత్వం ఉంటుంది. ఒక్కొక్క కవి ఒక్కొక్క ఊహా ప్రేయసిని ఊహించుకుంటాడు.

దేవులపల్లి కృష్ణశాస్త్రి	- ఊర్వశి
నాయని సుబ్బారావు	- వత్సల
అడవి బాపిరాజు	- శశికళ
శివశంకరశాస్త్రి	- హృదయేశ్వరి
విశ్వనాథ	- కిన్నెరసాని

జాతీయోద్యమంలో వెలువడిన గీతాలు, కవులు

★ శ్రీగాంధీ నామం మరువాం మరువాం
సిద్ధము జైలుకు వెరువాం వెరువాం
- దామరాజు పుండరీకాక్షుడు

★ కొల్లాయిగట్టితేనేమి? మాగాంధి
కోమటై పుట్టితేనేమి?
- బసవరాజు అప్పారావు

★ గాంధీలాలీ మోహన గాంధీ లాలీ
కరుణాసాంద్రా మోహన దాస
- కనుపర్తి వరలక్ష్మమ్మ

★ దండాలు దండాలు భారతమాత
అవి అందుకొని దీవించు భారతమాత
- వడ్డాది సీతారామాంజనేయ కవి

★ జండాయెత్తర - జాతికి ముక్తిర
నిండగు శక్తిర - నిల్పర కీర్తి
- గురజాడ రాఘవశర్మ

★ పరదేశీయులు తొలగండి
ఈ భారతదేశం మా దేశం
- వానమామలై వరదాచార్యులు

భావ కవిత్వంలో వెలువడిన ముఖ్యమైన కావ్యాలు

రాయప్రోలు సుబ్బారావు	తృణకంకణం, కష్టకవుల, వనమాల
దేవులపల్లి కృష్ణశాస్త్రి	కృష్ణపక్షం, ఊర్వశి, ప్రవాసం
నాయని సుబ్బారావు	సౌభద్రుని ప్రణయయాత్ర
వేదుల సత్యనారాయణశాస్త్రి	దీపావళి
నండూరి సుబ్బారావు	యెంకి పాటలు
విశ్వనాథ సత్యనారాయణ	కిన్నెరసాని పాటలు
దువ్వూరి రామిరెడ్డి	కృషీవలుడు, వనకుమారి
పింగళి, కాటూరి	సౌందరనందం
వేంకట పార్వతీశ కవులు	ఏకాంత సేవ

దేవులపల్లి కృష్ణశాస్త్రిపై ఆంగ్ల కవి షెల్లీ ప్రభావం ఎక్కువ. అందుకని ఆయన్ను 'ఆంధ్రా షెల్లీ' అంటారు. 'కృష్ణపక్షం'లో ఆత్మాశ్రయత్వం ఎక్కువ. కవి తన అనుభవాలను, కోరికలను, బాధలను నిర్భయంగా ప్రకటిస్తాడు. భావకవిత్వంలో దేశభక్తి, స్మృతి కవిత్వాలకు చెందినవి ఉంటాయనడానికి మచ్చుకి కొన్ని: విశ్వనాథ - వరలక్ష్మీ త్రిశతి, ఆంధ్రప్రశస్తి, దువ్వూరి రామిరెడ్డి - భగ్న హృదయం, నాయని సుబ్బారావు - మాతృ గీతాలు.

భావకవులు కొత్త భావచిత్రాలు ప్రయోగించి భావ నవ్యత తీసుకువచ్చారు. 'రేయి కడుపున చీకటి ఛాయవోలె' అనేది ఇలాంటి భావ చిత్రమే. కొత్త పదబంధాలు సృష్టించారు. మూగకనులు - మంచుమంట - లేత గుసగుసలు - వలపుటాకలి మొదలైనవి.

భావ కవిత్వంపై ప్రతి విమర్శ ఎక్కువగా వచ్చింది. ఇది కవి సొంత గోడు అన్నారు. అస్పష్టత హద్దులు మీరిందన్నారు. ఏడుపుగొట్టు కవిత్వం అన్నారు. భావకవిత్వం 'అంధానుకరణ' తప్ప ఏమీలేదన్నారు. అక్కిరాజు ఉమాకాంతం అనే పండితుడు 'నేటికాలపు కవిత్వం' అనే పుస్తకంలో భావ కవిత్వంపై దుమ్మెత్తి పోశారు. భావ కవిత్వం 'పులుముడు కవిత్వం'గా నిరసించారు. ఇంత వ్యతిరేకత వెలువడినా ఆధునిక కవిత్వంలో భావ కవిత్వం ఒక వినూత్నరీతిగా నిలదొక్కుకుంది. 'కొత్తపాతల మేలు కలయికతో సంప్రదాయ ప్రయోగముల సముచిత మేళనముతో తెలుగునాట వెలుగులు చిమ్మినదీ భావకవిత్వము' అని సినారె ప్రకటించారు.

భావకవులు - వారి ముఖ్యమైన కవిత్వ పంక్తులు

దేవులపల్లి కృష్ణశాస్త్రి	'ఆకులో ఆకునై పూవులో పూవునై .....' 'నవ్వీపోదురుగాక నాకేటిసిగ్గు' 'నా మరణశయ్య పరచుకున్నాను నేనె'
నాయని సుబ్బారావు	'దైవతమ నీవు, నీదు ప్రత్యక్షమునకు గడియలెంచుచునుండు భక్తుడను నేను'
నండూరి సుబ్బారావు	'గుండె గొంతుకలోన కొట్లాడుతాదిరా కూకుండనీదు కూసింతసేపు'
బసవరాజు అప్పారావు	'కోకిలా కోకిలా కూయబోకే గుండెలు బద్దలు చేయబోకే'
రాయప్రోలు సుబ్బారావు	'సరససాంగత్య సుఖవికాసములకన్న దుస్సహ వియోగభారమెమధురము సకియ'
గురజాడ అప్పారావు	'ప్రేమనిచ్చిన ప్రేమ వచ్చును ప్రేమనిలిపిన ప్రేమనిలుచును'
విశ్వనాథ సత్యనారాయణ	'జలజలా పొంగింది - బిలబిలా నడిచింది పరికిణీతొక్కాడు పదియేళ్ళకన్నిలా'

అభ్యాస ప్రశ్నలు

1. 'చెరసాలల్ పృధు చంద్రశాలలె యగున్ ....' అన్నదెవరు?
1) రాయప్రోలు 2) గరిమెళ్ల
3) చిలకమర్తి 4) మంగిపూడిశర్మ

2. 'మహాత్ముడి ఆస్థాన కవి'గా పేరుగాంచింది ఎవరు?
1) తుమ్మల సీతారామమూర్తి 2) జాషువా
3) విశ్వనాథ 4) గురజాడ

3. 'జాతీయ గేయ కవిసార్వభౌమ' ఎవరు?
1) వానమామలై వరదాచార్యులు 2) విశ్వనాథ
3) దాశరథి 4) గరిమెళ్ల

4. 'నిరుద్ధ భారతం' రాసిన కవి ఎవరు?
1) కుసుమ ధర్మన్న 2) బోయి భీమన్న
3) మంగిపూడి వేంకటశర్మ 4) ఎవరూకాదు

5. కనుపర్తి వరలక్ష్మమ్మ రచన ఏది?
1) గాంధీ దండకం 2) గాంధీ నాటకం
3) బాపూజీ కావ్యం 4) నేతాజీ కావ్యం

6. 'కొల్లాయి గట్టితేనేమి మా గాంధి కోమటై పుట్టితేనేమి' రాసినవారు?
1) బసవరాజు అప్పారావు
2) తుమ్మల సీతారామమూర్తి
3) జాషువా 4) కాళోజీ

7. 'జాతీయోద్యమ కవిత్వం'పై సిద్ధాంత గ్రంథం రాసిందెవరు?
1) రాయప్రోలు 2) మద్దూరి సుబ్బారెడ్డి
3) జి. ఎన్. రెడ్డి 4) ఆరుద్ర

8. 'శ్రీగాంధి నామం మరువాం మరువాం ...' అనే గేయం రచించిన కవి ఎవరు?
1) దామరాజు పుండరీకాక్షుడు 2) గరిమెళ్ల
3) వడ్డాది సీతారామాంజనేయ కవి 4) ఎవరూకాదు

9. భావ కవులపై ఏ ఆంగ్ల కవి ప్రభావం ఉంది?
1) షెల్లీ 2) కీట్స్ 3) వర్డ్స్‌వర్త్ 4) అందరూ

10. 'అమలిన శృంగార సిద్ధాంతం' అంటే ఏమిటి?
1) దాంపత్య శృంగారం
2) దేవతా స్త్రీల శృంగారం
3) స్నేహపూర్వకమైన శృంగారం
4) వియోగ శృంగారం

11. భావ కవిత్వపు కాలం ఏది?
1) 1910–25 2) 1910–35
3) 1915–35 4) 1900–25

12. 'శశికళ' ఎవరి ఊహా ప్రేయసి?
1) దేవులపల్లి 2) విశ్వనాథ
3) అడివి బాపిరాజు 4) ఎవరూకాదు

13. 'గుండె గొంతుకలోన కొట్లాడుతాదిరా ....' అన్న కవి రాసిన కావ్యం ఏది?
1) యెంకి పాటలు 2) నీలగిరి పాటలు
3) కిన్నెరసాని పాటలు
4) బసవరాజు గేయ సంపుటి

14. భావ కవిత్వంలోని కొత్త పదబంధానికి ఉదాహరణ ఏది?
1) మంచుమంట 2) వలపుటాకలి
3) మూగకనులు 4) అన్నీ

15. 'నేటి కాలపు కవిత్వం' రచించిందెవరు?
1) సి. ఆర్. రెడ్డి 2) దేవులపల్లి
3) అక్కిరాజు 4) రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ


సమాధానాలు

1–3	4–3	7–2	10–3	13–1
2–1	5–1	8–1	11–2	14–4
3–4	6–1	9–4	12–3	15–3.

హాయ్! బుజ్జీ!!







ఈ పిట్టలు అపార్టుమెంట్లు కట్టేస్తాయ్!

పక్షి గూళ్లు చూసే ఉంటారు... ఏ చూరుకో చెట్లపైనో కనిపిస్తుంటాయి... గుప్పెడంతే ఉంటాయా గూళ్లు... అయితే ఓ రకమైన పక్షులున్నాయి... అవి ఏకంగా అపార్టుమెంట్లు కట్టేస్తాయి... ఆశ్చర్యపరిచే ఆ సంగతులేంటో చదివేయండి మరి!

ఓ పది, ఇరవై కుటుంబాలతో మనం అపార్టుమెంట్లు కట్టుకుంటాం. ఒకే పెద్ద భవంతిలో వాటాల్ని పంచుకుంటాం. గదులు కేటాయించుకుంటాం. ఇలా చేసేది మనమేనా? సోషల్ వీవర్ పక్షులూ చేసేస్తాయి. అయితే అపార్టుమెంట్లు అనగానే మనలా ఇసుక, సిమెంటుతో కట్టినవి కాదండోయ్... చెట్లపైన చిన్న చిన్న కర్రలు... గడ్డి ఆకులు వంటి వాటితోనే. అయితే మిగతా పక్షి గూళ్లలా ఇవి చిన్నగా ఉండవు. భారీ పరిమాణంలో ఉంటాయి. లోపల అంతరాలు అంతరాలుగా వందల సంఖ్యలో గదులుంటాయి. ఒక్కమాటలో చెప్పాలంటే బోలెడు పక్షులు కలిసి ఒకే పెద్ద పక్షి గూడుని నిర్మించుకుంటాయన్నమాట.

■ ఈ గూళ్ల కొలతలు వింటే అయ్య బాబోయ్ అనేస్తారు. ఇరవై అడుగుల వెడల్పు, పది అడుగుల ఎత్తు, వెయ్యి కిలోల బరువుతో ఉంటాయివి. 100 జంటల పక్షులుండేంత పరిమాణం ఈ గూళ్లది.



> ■ ఆశ్చర్య పరిచే సంగతి తెలుసా? చెట్లు, విద్యుత్తు స్తంభాలపై కట్టుకునే ఈ గూళ్లు గాలి వానకో, వాన నీటికో అంత సులువుగా కూలిపోవట. ఏకంగా ఏళ్లకు ఏళ్లు దృఢంగా స్థిరంగా ఉంటాయట.

ఈ గూళ్లతో ఏకంగా చెట్టే పడిపోగలదు.

■ అద్భుతమైన ఈ గూటికి... ఎండిపోయిన చెట్ల కొమ్మలే సిమెంట్. మనం ఇంటిని అలంకరించుకున్నట్టే ఈ పక్షులు కూడా గూటి లోపల నిర్మాణానికి గడ్డి, దూది, ఆకులు, ఈకల్ని వాడేస్తాయి. పది అంగుళాల పొడవుతో మూడు అంగుళాల వెడల్పుతో ద్వారమూ నిర్మించుకుంటాయి. వీటికి ఎంత తెలివంటే... పాముల్లాంటి శత్రువులు లోపలికి చొరబడకుండా ముళ్లతో ప్రత్యేకపర్పాటు చేసుకుంటాయి.


■ అంతేకాదూ... ఈ గూళ్ల మధ్యలో హాలు లాంటి విశాలమైన గది దాని చుట్టూ బోలెడు బుల్లి గదులు ఉంటాయి. వీటి ప్రత్యేకతలు ఏమిటంటే... గూడు మధ్యలోని పెద్ద గది ఉష్ణాన్ని నిలిపి ఉంచుకుంటూ రాత్రుల్లో వెచ్చగా ఉంటుంది. పగటిపూట బయట వాతవరణ ఉష్ణోగ్రత ఎక్కువగా ఉంటుందిగా... దానికి తగ్గట్టు చుట్టూ ఉన్న గదులు పగటిపూట 7 నుంచి 8 డిగ్రీల సెల్సియస్‌తో చల్లగా ఉంటాయట. ఏమైనా భలే ఏర్పాటులెండి.

■ వీటిని చూస్తే మనకే కాదూ ఇతర జాతి పక్షులకూ ముచ్చటేస్తుందేమో... అందుకే పిగ్మీ ఫాల్కన్, రెడ్ హెడ్డెడ్ ఫించెస్ వంటి పక్షులూ ఈ గూళ్లను ఎంచక్కా వాడేసుకుంటాయి.

■ ఐదున్నర అంగుళాల పొడవు, 26 నుంచి 32 గ్రాముల బరువుండే ఈ పక్షుల చిరునామా ఆఫ్రికా.

■ ఈ చిట్టిపొట్టి పిట్టలు... కీటకాలు, పురుగులు, విత్తనాల్లాంటివి తిని పొట్ట నింపుకొంటాయి. ఇవి నీటిని తాగవట. పదార్థాల నుంచే అవసరమయ్యే తేమను గ్రహిస్తాయట.

అంకెల్లో బొమ్మ



ఆణిముత్యం

మౌనంగా ఉండటం అంటే మనం ఇంకో మార్గం ద్వారా మన వాదనను కొనసాగించడమే


– చేగువేరా

నేర్చుకుందాం!

Lose = కోల్పోవడం

Loose = వదులుగా ఉన్న

దారేది?




బావిలో నీరు వేడిగా ఉంటుందేం?

ఎందుకు ఏమిటి ఎలా

ప్రశ్న: **బావిలో నీరు చలికాలంలో వేడిగా, వేసవి కాలంలో చల్లగా ఎందుకుంటుంది?**

జవాబు: నీటికున్న ఉష్ణ వాహకత్వ లక్షణం వల్ల ఈ తేడా వస్తుంది. నీటి ఉష్ణవాహకత చాలా తక్కువ. వేసవికాలంలో పగలు చాలా వేడిగా ఉంటుంది. అయినా ఆ వేడిని నీరు గ్రహించి వేడిగా కావడానికి సాయంత్రం వరకూ పడుతుంది. అందుకే వేసవి కాలంలో పగలు బావి నీళ్లు చల్లగా ఉంటాయి. రాత్రి పూట కాస్త వెచ్చగా అనిపిస్తాయి. అదే విధంగా చలికాలంలో పగటిపూట ఉన్న చల్లదనాన్ని మెల్లగా పొందుతాయి. కానీ పగటి పూట ఉన్న ఎంతోకొంత ఎండ వల్ల వచ్చిన వేడిని గ్రహించడానికి



సాయంత్రం వరకూ పడుతుంది. ఆ వేడి మరుసటి రోజు పగటి పూట వరకూ అంతో ఇంతో ఉంటుంది. చలికాలంలో రాత్రి పూట బయట ఉన్న చలి వల్ల, బావి నీటికున్న అధమ ఉష్ణ వాహకత్వం వల్ల తన దగ్గరున్న వేడిని అంత తొందరగా కోల్పోదు. అందువల్ల పగటి పూట బావి నీరు కొంత వెచ్చగా అనిపిస్తుంది. ఒక్కోసారి మనం బయట ఉన్న లోహ పదార్థాల్ని తాకి, బావిలో నీటిని తాకితే అవి వెచ్చగా, లోహపు వస్తువులు చల్లగా అనిపిస్తాయి. అందుకు కారణం లోహపు వస్తువు వేడిగా ఉందని, బావిలో నీరు చల్లగా ఉందని భావించకూడదు. మన శరీరం నుంచి వేడిని స్వీకరించేతత్వం లోహపు వస్తువులకు ఎక్కువగా ఉండటం వల్ల అవి చల్లగా, నీటికి ఆ తత్వం తక్కువగా ఉండటం వల్ల సాధారణంగా అలా అనిపిస్తాయి.

- ప్రొ॥ ఎ.రామచంద్రయ్య, నిట్, వరంగల్; ఎడిటర్, చెకుముకి, జనవిజ్ఞాన వేదిక(తెలంగాణ)

సబ్జెక్ట్ ల్యాబ్ ఇంగ్లిష్

ఆంగ్ల అచ్చులైన a, e, i, o, u లను బొమ్మల ఆధారంగా సరైన చోట నింపితే పదాలు అర్థవంతమవుతాయి.

1) _ pple
2) s _ t
3) d _ g
4) r _ d
5) b _ nch
6) v _ n
7) b _ s
8) p _ g

జర్మనీ రాజధాని?

స్కూల్ సవాల్

1. మన దేశంలో 'సిటీ ఆఫ్ సెవెన్ ఐలాండ్స్' అని ఏ నగరాన్ని పిలుస్తారు?
2. 'రాజతరంగిణి' రాసిందెవరు?
3. జర్మనీ రాజధాని ఏది?



దారిశెట్టి సాన్వి, కృష్ణవేణి పాఠశాల, సిర్పూర్ కాగజ్‌నగర్

జవాబులు: స్కూల్ సవాల్: 1. ముంబయి 2. కల్హణుడు 3. బెర్లిన్

సబ్జెక్ట్ ల్యాబ్ - ఇంగ్లిష్: 1-A 2-I 3-O 4-E 5-E 6-A 7-U 8-I

కాలమానిని ఆవిష్కరణ

కంఠేశ్వర్, న్యూస్‌టుడే: తెలంగాణ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం(టీ ఎస్సీ, ఎస్టీ యూఎస్) 2018 కాలమానిని జిల్లా విద్యాశాఖాధికారి నాంపల్లి రాజేశ్ ఆవిష్కరించారు. సోమవారం నగరంలోని జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో డీఈఓ మాట్లాడుతూ.. నిజామాబాద్ జిల్లాను పదో తరగతి ఫలితాల్లో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలబెట్టడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అనంతరం సంఘం నాయకులు డీఈవోకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు భానావత్ స్వామినాయక్, సంగీత్‌రావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నారాయణనాయక్, ప్రభాకర్, మోతిలాల్, సుధాకర్, అమర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.



కాలమానిని ఆవిష్కరిస్తున్న డీఈఓ నాంపల్లి రాజేశ్

బాన్సువాడలో కిడ్నాప్ కలకలం

బాన్సువాడ పట్టణం, న్యూస్‌టుడే: బాన్సువాడ పట్టణంలో గుర్తు తెలియని వ్యక్తులు పాఠశాల విద్యార్థినిని సోమవారం కిడ్నాప్‌నకు ప్రయత్నించడం కలకలం సృష్టించింది. వివరాల ప్రకారం.. తాడ్కోల్ రోడ్‌లోని ఓ ప్రైవేటు పాఠశాల విద్యార్థిని సాయంత్రం ఇంటికి వస్తుండగా టాటా ఏస్ వాహనంలో గుర్తు తెలియని వ్యక్తులు విద్యార్థినిని లాగి వాహనంలో ఎక్కించే ప్రయత్నం చేశారు. తేరుకున్న విద్యార్థిని చేతులు వదులించుకొని పరుగులు తీసింది. ఈ విషయాన్ని ఉపాధ్యాయులతో కలిసి బాన్సువాడ పోలీసుస్టేషన్‌కు వచ్చి సమాచారం ఇచ్చారు. ఈ విషయమై సీఐ శేఖర్‌రెడ్డి వివరణ కోరగా విద్యార్థిని వచ్చి చెప్పింది వాస్తవమేనని, దీనిపై విచారణ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: మంగళవారం గోంగూర దానంచేస్తే ఆర్థిక విషయాలు అనుకూలిస్తాయా?, వాస్తుదోషాలు ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం చూపిస్తాయి?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: అమ్మో! ఒకటో తారీఖు (శ్రీకాంత్, రాశి).

మధ్యాహ్నం

12-00: తెలుగు'రుచి': ఘుమఘుమలు 'బెండకాయ కొబ్బరి వేపుడు', మీ చేతి వంట 'మల్లైకోఫ్తా కర్రీ', 'ఆలూకార్న్ సూప్', జస్ట్ ఎ మినిట్ 'గుమ్మడి పరోటా' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ: (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు(విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: జబర్దస్త్ (రిపీట్), 06-00: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్) 06-30: తేనె మనసులు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: సైసై సయ్యారే: దర్శకేంద్రుడి పాటల సందడి..., 10-30: 'ఫన్' డే (స్పెషల్ కామెడీ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం

12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు రిపీట్
01:15 పిట్టగోడ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 పోవే..పోరా రిపీట్

సాయంత్రం

04:30 నా షో నా ఇష్టం రిపీట్
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి 07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 అల్లరే అల్లరి
08:30 సరదాగా కాసేపు
09:00 పటాస్
09:30 మహాతల్లి
09:45 ఫ్రూట్స్
10:00 నా షో నా ఇష్టం రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస: సాఫ్ట్ స్కిల్స్ ఎవరికి ఎంత అవసరం - పార్ట్ 1 (ఉ. 6:00, రా. 11:30)
- ★ యోగమంత్ర (ఉ. 7:00, సా. 6:00, రా. 10:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 6:30, రా. 10:00)
- ★ అమృతం: వండర్ వెజిటబుల్స్ (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ. 8:30, మ. 1:00, రా. 8:30)
- ★ కౌంట్ యువర్ కేలరీస్ (మ. 1:30)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్: మహిళల్లో గుండె జబ్బులా? ఎలా అడ్డుకుందాం? (ఉ. 9:30)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్: స్త్రీలలో మూత్రనాళ సమస్యలా? ఎటువంటి జాగ్రత్తలు అవసరం? (మ. 2:00, రా. 7:00)
- ★ అంతరంగం: కొత్త సంవత్సరంలో తీసుకునే సంకల్పాలను..మీరు మధ్యలోనే వదిలేయకుండా ఉండాలంటే ఏంచేయాలి? (ఉ. 10:00)
- ★ అంతరంగం: మీ పిల్లల ఫోన్లను చెక్ చేయాలనుకుంటున్నారా? మరి వారిని ఎలా మ్యానేజ్ చేయాలి? (మ. 2:30, రా. 9:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. నూతన సంవత్సరం - ఆరోగ్య సంకల్పాలు, 2. పూర్ణాయుషుకు పోషకాహారం, 3. లాలాజలం..ఓ దివ్యౌషధం (ఉ. 10:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. రక్తంలో పూడికలు ఏర్పడడానికి కారణాలు, 2. మనం హోటళ్ళో తినగా మిగిలిన ఆహారాన్ని ప్యాక్ చేసి ఇంటికి తీసుకొని వెళ్లడం మంచిదేనా?, 3. శరీరంలో వాపుల వెనుక దాగున్న వాస్తవాలు (మ. 3:00, రా. 9:00)
- ★ డా. ఈటీవీ: గుండె ఆరోగ్యం (ఉ. 11:00)
- ★ డా. ఈటీవీ: చర్మ సంరక్షణ (ఉ. 11:15)
- ★ డా. ఈటీవీ: మధుమేహం (మ. 3:30, రా. 7:30)
- ★ డా. ఈటీవీ: ENT (మ. 3:45, రా. 7:45)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలీషాపింగ్ 7-00: సన్‌రైజ్ సినిమా: దొంగపెళ్ళి (శోభన్‌బాబు, విజయశాంతి) 10-00: మార్నింగ్ షో: బాలమిత్రుల కథ (మాస్టర్‌దేవానంద్, మాస్టర్ సురేంద్ర) మధ్యాహ్నం: 1-00: మాటీ్న: ఘటోత్కచుడు (ఆలీ, రోజా) సాయంత్రం: 4-00: ఈవినింగ్‌షో: హృదయం (మురళి, హీరా) రాత్రి: 7-00: ఫస్ట్‌షో: బాగ్దాద్ గజదొంగ (ఎన్టీఆర్, జయలలిత) 10-00: మై ఛాయిస్ (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కోడిగుడ్డు శెనగల ఛాట్ & గోధుమగడ్డి బాదం పాన్‌కేక్, ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలీ చెనా ముల్లంగి పరాటా & మష్రూమ్ మఫిన్స్, ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (పంజాబీ క్యూసైన్) - చోలే ఆలూ ఔర్ గోబీ కా టిక్కీ ఛాట్, ఉ.9.30: సూపర్ భీమ్ - గేమ్ షో, ఉ.11.00: గోరుముద్దలు - కర్డ్ అండ్ ఓట్స్ సెరియల్, ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - స్పినాచ్ ఎగ్ పొంగణాలు, ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్" - మటన్ దమ్ బిర్యానీ & కార్జం వేపుడు, మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - అవలక్కి ఎర్రియప్ప, మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్ - అరవి కబాబ్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - గుమ్మడికాయ హల్వా, మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్ - గుమ్మడికాయ గింజలతో సూప్, మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పారిస్ క్యూసైన్) - పార్స్లీ ఫ్రైడ్ చికెన్ & చికెన్ కర్రీ విత్ పొటాటోస్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) ఇండియన్ కేక్, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ - స్టఫ్డ్ ఎగ్ విత్ చికెన్ & చాక్లెట్ ఎక్లైర్స్, మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ - పెరుగు మర్చీ మటన్ బిర్యానీ & కాజు మటన్ ఫ్రై, మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్" - ఉల్లి పునుగులు, మ.2.45, రా.10.30: ఎట్‌హోమ్ - మ్యాంగో స్క్వాష్ & క్లాసీ రంచ్ డ్రెస్సింగ్, మ.3.30: ఆహారవీధిలో - ప్రముఖ రెస్టారెంట్‌లో.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థ యాత్ర: శ్రీ లక్ష్మీనారాయణ దేవాలయం, మధురవాడ, విశాఖపట్నం, 5-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రి), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థ యాత్ర: శ్రీ గోదారంగనాథస్వామి ఆలయం, ఎదులాబాద్, మేడ్చల్ జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360°, 09-00 ఈటీవీ న్యూస్, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 02-01-2018

SVBC: **ఉదయం:** 05-30 తిరుప్పావై - గోదాస్తుతి, 06-30 శుభోదయం నిత్యపూజలివిగో, 07-00 విష్ణు సహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (అష్టాదళ పాదపద్మారాధన సేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయె - ఆంజనేయ స్వామి, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ శ్రీపద్మావతి అమ్మవారికల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ +ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:**12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 భగవద్గీత - బాలవికాసం, 03-30 అద్భుత ఆలయాలు - మురుడేశ్వర్ (రిపీట్), **సాయంత్రం:** 04-00 శ్రీదేవీ కటాక్షం, 04-30 విలువలు - విజ్ఞానం, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + స్పెషల్ న్యూస్ + ఆళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + శివపంచాక్షరి + లింగాష్టకం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు - భక్తిచైతన్యం, 08-30 మల్లికార్జున సుప్రభాతం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - గుహ్య అగస్త్యేశ్వరస్వామి ఆలయం, 09-30 శివమహాపురాణం - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీరామ రసవాహిని - సాటులూరి గోపాలకృష్ణమాచార్యులు.

భక్తి TV: **ఉదయం:** 06-00 శ్రీ లలితాసహస్రం, 06-30 హనుమాన్ చాలీసా, 07-00 అర్చన, 07-30 శ్రీ కనకధారస్తోత్రం 08-00 పుణ్యక్షేత్రం, 08-30 ఆరుద్ర దర్శనం (లైవ్), 11-00 ధర్మ సందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీ కనకధారస్తోత్రం, 05-30 హనుమాన్ చాలీసా, 06-00 శ్రీ లలితాసహస్రం, **రాత్రి:** 07-00 భక్తి విశేషాలు, 07-30 అమృత కలశం 08-00 ఆరుద్ర దర్శన మహోత్సవం 08-30 శ్రీమద్భగవద్గీత, 09-00 దుర్గాసప్తశతి 09-30 మహా భారత పాత్రలు, 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తి విశేషాలు, 11-00 గోదామృతం.

జీ తెలుగు: **ఉదయం:** 07-00 టెలిషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: చందమామ, 11-30 వారెవా, **మధ్యాహ్నం:** 12-00 రారండోయ్ వేడుకచేద్దాం, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 కళ్యాణ వైభోగం రిపీట్, **సాయంత్రం:** 04-00 డ్రామా జూనియర్స్ రిపీట్, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటమ్మాయి, 06-30 పున్నాగ, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 ఎవరే నువ్వు మోహిని 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్).

మా: **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: పోకిరి, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లి కూతురు, 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం, 02-30 సినిమా: లీడర్, **సాయంత్రం:** 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, **రాత్రి:** 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్ర బంధం, 10-00 నీలికలువలు, 10-30 స్టార్ మా పరివార్ అవార్డ్స్.

జెమిని: **ఉదయం:** 06-00 టెలీషాపింగ్, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం (రిపీట్), 08-30 సినిమా: నేనున్నాను, 11-30 నాగిని 2 (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 షిరిడి సాయి, 03-00 సినిమా: శంభో శివ శంభో, 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 జై జై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 జూలకటక, 10-30 సినిమా: మిస్టర్ ఫర్ఫెక్ట్.

HBO: **ఉదయం:** 06-00 స్నిచ్, 07-54 రాక్ ఆఫ్ ఏజెస్, 09-53 టీనేజ్ మ్యుటెంట్ నింజా టర్టిల్స్: ఔట్ ఆఫ్ ది షాడోస్, 11-52 300: రైజ్ ఆఫ్ యాన్ అంపైర్, **మధ్యాహ్నం:** 01-24 బ్యాట్‌మ్యాన్ వర్సెస్ సూపర్‌మ్యాన్: డాన్ ఆఫ్ జస్టిస్.

రబీ మొక్కజొన్నలో చీడల నివారణ

రబీలో సాగుచేసిన మొక్కజొన్నలో పలు చీడపీడలు ఆశించి నష్టపరుస్తున్నాయి. వాటిని సకాలంలో గుర్తించి తగునివారణ చర్యలు చేపడితే మంచి దిగుబడులు సాధించవచ్చని కేవీకే శాస్త్రవేత్త ఎస్.నర్సింహారెడ్డి సూచించారు. మొక్కజొన్నకు పూతకు ముందు నుంచి గింజ పోసుకునే వరకు నీటి తడులు అందించాలి. మొక్కజొన్నలో రసం పీల్చే పురుగులు, కాండం తొలిచే పురుగులు ఎక్కువగా ఆశిస్తున్నాయి.



కాండం తొలిచే చారల పురుగు: ఇవి లార్వా దశలో ఆకుముడతలో దాగిఉండి ఆకులోని పచ్చని భాగాన్ని తిని నష్టం కల్గిస్తాయి. తర్వాత దశలో కాండం అడుగుభాగాన చేరి కాండాన్ని తొలిచి రంధ్రం చేస్తాయి.

గులాబీ రంగు పురుగు: ఇది ఆకుల పత్రహరితాన్ని గోకి తినడం వల్ల ఆకులు పలుచగా మారతాయి. పెరిగిన లార్వా కాండానికి రంధ్రం చేసి మొవ్వు భాగాన్ని తిని మొక్క చనిపోయేటట్లు చేస్తుంది. ఈ పురుగుల నివారణకు పురుగాశించిన మొక్కలను పీకి నాశనం చేయాలి. మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ., లీటరు నీటికి కలిపి మొక్క మొలిచిన 15 రోజుల్లోపు పిచికారి చేయాలి. ఉధృతి ఎక్కువగా ఉంటే 30 రోజుల తర్వాత ఆకు సుడుల్లో కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలను వేయాలి.

రసం పీల్చే పురుగు: 25 నుంచి 30 రోజుల పైబడిన పైరుపై పేనుబంక నల్లి ఆశించి దిగుబడులను తగ్గిస్తాయి. వీటి తల్లిపురుగులు మొక్క ఎదిగే భాగాల నుంచి, ఆకుల నుంచి రసం పీల్చడం వలన ఆకులు లేత పసుపు రంగుకు మారి మొక్కలు గిడసబారిపోతాయి. ఇవి విసర్జించే తేనెలాంటి జిగురు పదార్థంపై నల్లని బూజు ఏర్పడి కిరణజన్య సంయోగక్రియకు ఆటంకం కలుగుతుంది. వీటి నివారణకు ఎసిఫేట్ 1.5 మి.లీ. లేదా మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. లేదా డైమిథోయేట్ 2 మి.లీ, లీటరు నీటికి చొప్పున కలిపి పైరుపై పిచికారి చేయాలి.

మొవ్వుతొలిచే పురుగు: ఈ పురుగుల వల్ల 90 శాతం పంటకు నష్టం కలిగే ప్రమాదం ఉంది. ఈగ ఆకు అడుగు భాగాలలో తెల్లని, సన్నటి పొడవాటి గుడ్లను విడివిడిగా పెడుతుంది. ఈ గుడ్లు 3 రోజుల్లో పొదిగి పిల్లపురుగు మొవ్వు భాగం నుంచి మొక్కలోకి ప్రవేశించి తినడం వలన మొవ్వు ఎండిపోతుంది. ఎండిన మొవ్వులను పీకితే తేలికగా వస్తాయి. నివారణకు కార్బోఫ్యూరాన్ 3జి గుళికలను మొవ్వు తొలిచే ఈగ నివారణకు చాళ్లలో విత్తేటపుడు ఒక మీటరు కు 2 గ్రాముల చొప్పున వాడాలి.

కంకినల్లి: పూతదశ నుంచి గింజలు గట్టిపడే దశవరకు కంకినల్లి బెడద ఎక్కువగా ఉంటుంది. పసుపు పచ్చ రంగులో ఉన్న వందల కొద్ది నల్లులు కంకిని ఆశించి రసం పీల్చి నష్టపరుస్తాయి. గింజలు కట్టక 10-80 శాతం నష్టం జరుగుతుంది. గాలిలో తేమ ఎక్కువగా ఉన్నపుడు నల్లిసోకిన కంకులపై బూజు తెగులు ఎక్కువగా రావడానికి అవకాశం ఉంది. దీని నివారణకు కార్బరిల్ 5 శాతం పొడి మందును ఎకరానికి 8 కిలోల చొప్పున కంకులపై చల్లాలి.

– న్యూస్‌టుడే, గరిడేపల్లి

చెరకులో చెదపురుగులు

ముచ్చెలు నాటినప్పటి నుంచి చెరకులో అయిదారు కణుపులు ఏర్పడే వరకు చెదపురుగుల తాకిడి ఉంటుంది. సారవంతమైన నల్లరేగడి భూముల్లో ఈ చెదపురుగులు తక్కువగా ఉన్నప్పటికీ, తేలికపాటి ఇసుక, గరప నేలల్లో ఎక్కువగా ఉంటాయి. నీటి వనరులు తక్కువగ ఉండే భూముల్లో ఇవి ఎక్కువగా ఆశిస్తాయి. ఇవి భూమిలోని ముచ్చెలను కూడా తొలుస్తాయి. కనుక మొలకభాగం (కన్నులు) కూడా చెదపురుగులకు ఆహారమైపోతుంది. దాంతో సాళ్ళలో ఖాళీలు ఏర్పడుతాయి. ఈ విషయాన్ని గమనించడానికి నెల రోజులు పడుతుంది. అప్పటికీ చెదపురుగులే దీనికి కారణమని గ్రహించలేం. విత్తన లోపమని భ్రమపడతాం లేదా విత్తనం నేలలో ఎక్కువ లోతుకు పోయి ఉంటుందని భావిస్తాం. ముచ్చెలు నాటిన వారం రోజుల్లోపు మొలకలు కనిపించక పోతే, అక్కడ మట్టిని పెకిలించి చూడాలి. ముచ్చెలు డొల్లలుగా ఏర్పడి చెదపురుగులు కనిపిస్తాయి. అలా ఖాళీలు ఏర్పడిన చోట మళ్ళీ ముచ్చెలు నాటినప్పటికి ఉపయోగం ఉండదు. కాబట్టి చెరకు సాగుకు ముందుగానే చెదపురుగుల నివారణ చర్యలు చేపట్టాలి.

నివారణ చర్యలు: 5 శాతం ఆల్డ్రిన్, 5 శాతం క్లోరిన్‌గానీ, 5 శాతం హెప్టాక్లోర్ గానీ, ఎకరాకు 10 కిలోలు చొప్పున విత్తడానికి ముందే సాళ్ళలో చల్లడం ద్వారా చెదలను సమర్థవంతంగా అరికట్టవచ్చు. సహజంగా 6-8 కణుపులు ఏర్పడినపుడు చెదపురుగులు పెరుగుతున్న గడలను ఆశించి నష్టపరుస్తాయి. ఆ దశలో వెంట వెంటనే నీరు పారించడం వల్ల చెదపురుగుల ఉధృతిని తగ్గించవచ్చు. ఆ దశలో చెరకునకు నీటి అవసరం ఎక్కువ కాబట్టి ఎక్కువ నీరందించినా నష్టం ఉండదు.

– ఎ.నవీన్‌రెడ్డి, ఈనాడు వ్యవసాయ విభాగం


నిజామాబాద్ నగరంలోని నీలకంఠేశ్వర ఆలయంలో భక్తుల రద్దీ




మద్దికుంట భుగ్గ రామేశ్వరాలయంలో..

ఆలయాల్లో విశేష పూజలు

నూతన సంవత్సర వేడుకలు

నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ..అన్ని శుభాలు జరుగాలని వేడుకుంటూ.. సోమవారం జిల్లావ్యాప్తంగా ఆలయాల్లో విశేష పూజలు చేశారు. ఉదయం నుంచే అర్చనలు, పంచామృతాభిషేకాలు, మంగళహారతులతో వేడుకున్నారు. సామూహికంగా పారాయణాలు, భజనలు, భక్తిగీతాలాపనలు చేశారు. ఆర్మూర్, నందిపేట్, నవీపేట్, బోధన్, మాధవనగర్ సాయిబాబా ఆలయం, జిల్లాకేంద్రంలోని నీలకంఠేశ్వరాలయం, శంభుని గుడి,జెండాబాలాజీ ఆలయం, సుభాష్‌నగర్ రామాలయం, బ్రహ్మపురి చక్రంగుడి తదితర ఆలయాల్లో భక్తుల సందడి నెలకొంది.

కామారెడ్డి జిల్లా . అడ్లూర్‌లోని సరస్వతీ ఆలయం, దేవునిపల్లి శివాలయం, లింగాయిపల్లి హనుమాన్ ఆలయం, ఉగ్రవాయి ప్రేమసాయి మందిరంలో భక్తులు ప్రత్యేక పూజలు చేపట్టారు. రామారెడ్డి మండలం మద్దికుంట అటవీ ప్రాంతంలో కొలువైన బుగ్గ రామలింగేశ్వర స్వామికి సోమవారం ఘనంగా రుద్రాభిషేక పూజలు నిర్వహించారు.

– న్యూస్‌టుడే, బృందం


గర్భగుడిలో భక్తుల పూజలు




నిజామాబాద్ నగరంలో భక్తుల బారులు, మద్దికుంటలో అన్నదానంలో పాల్గొన్న భక్తులు

ఘనంగా యల్లలింగ మహారాజ్ జయంతి

పెద్దగుల్లా (జుక్కల్), న్యూస్‌టుడే: వేలాది మంది భక్తుల మధ్య భగవంతుని నామస్మరణతో సోమవారం పెద్దగుల్లా గ్రామం మారుమోగింది. కర్ణాటకలోని బెళగావి జిల్లా రాయబాగలోని మొగల్‌ఖోడ్ మఠానికి చెందిన యల్లలింగ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని పెద్దగుల్లాలోని యల్లలింగ మఠ సంస్థానంలో అఖండ హరిమాన సప్తాహం నిర్వహించారు. వారం రోజుల పాటు నిత్య భజనలు, కీర్తనలు, ప్రవచనాలు చేసి సోమవారం పాల్కీ ఊరేగింపు, గాథేపూజ కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా భక్తులు పాల్కీ ఊరేగింపులో నెత్తిమీద కలశాలను ఎత్తుకుని బాజభజంత్రీలతో ఊరేగింపుగా బయల్దేరారు. గుర్రాలు చేసిన నృత్యాలు అలరించాయి. అనంతరం యల్లలింగ మఠంలో మఠాధిపతి చంద్రకళ అమ్మ గాథపూజ చేశారు. వార్‌కారీలు భజనలు, కీర్తనలు చేశారు. వేలాది సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. కర్ణాటకలో ప్రసిద్ధిగాంచిన యల్లలింగ మహారాజ్ భక్తులు కర్ణాటకలోని బీదర్, ఔరాద్‌లతో పాటు ఆయా ప్రాంతాల నుంచి తరలివచ్చారు. భక్తులకు అన్నదాన ప్రసాదం ఇచ్చారు. మంగళవారం కాలకీర్తనతో హరినామ సప్తాహం ముగుస్తుందని భక్తులు తెలిపారు.



పెద్దబాస్‌ను కలవడానికి వరుస


సీపీ కార్తికేయకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న ఎస్.ఐ., సీఐలు.

క్లిక్... క్లిక్

నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలపడానికి జిల్లాలోని ఏసీపీ, సీఐ, ఎస్ఐ స్థాయి అధికారులందరు సోమవారం జిల్లా కేంద్రంలోని సీపీ కార్తికేయను కలవడానికి వరుస కట్టారు. వివిధ మండలాల నుంచి జిల్లా కేంద్రానికి తమ వాహనాల్లో వచ్చిన సందర్భంగా సీపీ కార్తికేయ క్యాంపు కార్యాలయం ముందు నిలిపిన దృశ్యాలు.

ఈనాడు, నిజామాబాద్

ఆర్మూర్

చెరువులో పడి ఒకరు మృతి

బజార్‌కొత్తూర్(నందిపేట్), న్యూస్‌టుడే: మండలంలోని బజార్‌కొత్తూర్ గ్రామానికి చెందిన కుంటాల గోపి(46) చెరువులో పడి మృతి చెందాడు. ఎస్సై సంతోష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం గోపి వృత్తిలో భాగంగా రోజు మాదిరిగానే సోమవారం చెరువులో దుస్తులు ఉతక డానికి వెళ్లారు. ఆ సమయంలో ఫిట్స్ రావడంతో చెరువులో పడి మృతి చెందాడు. భార్య గంగామణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు.

బ్రహ్మకుమారీలచే వేడుకలు

సుభాష్‌నగర్, న్యూస్‌టుడే: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సోమవారం సలీం పారంలో బ్రహ్మకుమారీ నాందేవ్‌వాడ కేంద్రం ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. కేంద్రం ఇన్‌చార్జి సునీత బహెన్‌జీ నేతృత్వంలో సామూహికంగా పారాయణాలు, భజనలు చేశారు. శివబాబా ప్రవచనాలను వినిపించారు.


శ్వాస పరీక్షలు నిర్వహిస్తున్న ఎస్సై సంతోష్‌కుమార్

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు

నందిపేట్, న్యూస్‌టుడే: నందిపేట్ మండలంలో ఆదివారం రాత్రి మద్యం తాగి వాహనాలు నడిపిన ఐదుగురిపై ఎస్సై సంతోష్‌కుమార్ కేసులు నమోదు చేశారు. ఉన్నతాధికారుల ఆదేశానుసారం రాత్రి ఆయన నందిపేట్‌లో శ్వాస పరీక్షలు నిర్వహించారు. ఇందులో ఐదుగురు మద్యం తాగి వాహనాలు నడిపిస్తున్నట్లు తేలడంతో వారిపై కేసులు నమోదు చేశారు.

యువతి అదృశ్యం

గోవింద్‌పేట్ (ఆర్మూర్ గ్రామీణం), న్యూస్‌టుడే: ఆర్మూర్ మండలం గోవింద్‌పేట్‌కు చెందిన జోగు మౌనిక అనే యువతి కనిపించకుండా పోయింది. సోమవారం ఆర్మూర్ సీఐ సీతారాం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... గోవింద్‌పేట్‌కు చెందిన జోగు కృష్ణ కూతురు జోగు మౌనిక. గత నెల 15న నందిపేట్ మండలం వెల్మల్ గ్రామంలో ఉంటున్న తన అక్క దగ్గరకు వెళతానని ఇంట్లో చెప్పి వెళ్లింది. వెల్మల్‌కు చేరుకోకపోవడంతో కుటుంబ సభ్యులు చుట్టుపక్కల గ్రామాల్లో, బంధువుల ఇళ్లలో వెతికినప్పటికీ ఆచూకీ దొరకలేదు. కృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నామని సీఐ తెలిపారు.


మౌనిక

అభివృద్ధికి సమష్టిగా కృషి

ఆర్మూర్ గ్రామీణం, న్యూస్‌టుడే: కాలనీ సమస్యల పరిష్కారానికి కార్యవర్గ సభ్యులందరం సమష్టిగా కృషి చేస్తామని ఆర్మూర్ మండలం పెర్కిట్ విశాఖనగర్ కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు పేర్కొన్నారు. సోమవారం కాలనీ శాశ్వత గౌరవ అధ్యక్షులు విశాఖ గంగారెడ్డి అధ్యక్షతన సమావేశమై కాలనీ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోగా సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. అధ్యక్షులుగా రాజేశ్వర్, ప్రధాన కార్యదర్శిగా లక్ష్మీనర్సయ్య, కోశాధికారిగా మల్లరాజేందర్, అకౌంటెంట్‌గా రఘోత్తంరెడ్డి, ఉపాధ్యక్షులుగా బెన్ని, నారాయణ, పోశెట్టి, సంయుక్త కార్యదర్శులుగా శివ, నవీన్, సాంస్కృతిక కార్యదర్శులుగా రాములు, శ్యాంలు ఎన్నికయ్యారు. వీరిని కాలనీవాసులు అభినందించారు. నూతన కార్యవర్గం రెండేళ్ల పాటు బాధ్యతలు నిర్వహించనున్నట్లు సభ్యులు తెలిపారు.


ప్రమాణ స్వీకారం చేస్తున్న విశాఖనగర్ కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు

మలుపులు ప్రమాదాల తలుపులు

మాక్లూర్ గ్రామీణం న్యూస్‌టుడే

అధికారుల నిర్లక్ష్యం కారణంగా నిత్యం ప్రమాదాల జరుగుతున్నా పట్టించుకునే వారే కరవయ్యారు. మండల పరిధిలోని దాస్‌నగర్ నుంచి రాంచంద్రపల్లి వరకు ఉన్న 63వ జాతీయ రహదారిపై మలుపులు ప్రమాదాలకు నిలయంగా మారాయి. మానిక్‌బండార్ నుంచి రాంచంద్రపల్లి వరకు రహదారుల పనులు జరుగుతుండటంతో వాహనాలు అదుపు తప్పి తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. నగరం నుంచి వేలాది మంది విద్యార్థులు, ఉద్యోగ, వ్యాపార నిమిత్తం వచ్చే వాళ్లు నిజామాబాద్, ఆర్మూర్ తదితర ప్రాంతాలకు వెళ్లే వారితో 63వ జాతీయ రహదారి కిటకిట లాడుతుంటుంది. తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. మలుపుల వద్ద కనీసం సూచిక బోర్డులు సైతం లేకపోవడం గమనార్హం. అధికారులు ఇప్పటికైనా స్పందించి మలుపుల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.


దాస్‌నగర్ వద్ద ప్రమాదకరంగా ఉన్న మూలమలుపు


మామిడిపల్లి వద్ద...

- ఇటీవల గుత్ప మూలమలుపు వద్ద కారు, ఆటోను ఢీకొట్టడంతో ఆటోలో ప్రయాణిస్తున్న ఇద్దరు మృతి చెందారు. మిగతా ఏడుగురికి తీవ్రగాయాలయ్యాయి.
- మామిడిపల్లి మూలమలుపు వద్ద ద్విచక్ర వాహనం, కారు ఢీకొన్న ప్రమాదంలో ఒకరు మృతి చెందారు.
- దాస్‌నగర్ సమీపంలోని అతి ప్రమాదకరంగా ఉన్న మూలమలుపు వద్ద బస్సు, ద్విచక్ర వాహనం ఢీకొని ఇంజినీరింగ్ విద్యార్థి మృతి చెందాడు.
- మాక్లూర్ వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది.
- ఒడ్యాట్‌పల్లి మలుపు వద్ద ప్రయాణికులతో వెళ్తున్న ఆటో బోల్తా కొట్టి ఇద్దరు మహిళలకు తీవ్ర గాయాలయ్యాయి.

కొత్త వారికి ఇబ్బందే...

మండలంలో రహదారులు అధ్వానంగా ఉండడంతో కొత్తగా ఇటువైపు వచ్చేవారికి ఇబ్బందులు తప్పడం లేదు. స్థానికులైతే ఎక్కడ గుంత ఉంటుందో, ఎక్కడ మలుపు ఉంటుందో అన్న విషయాన్ని తెలుసుకొని ముందుకు సాగుతారు. అదే కొత్తగా వచ్చేవారు రాత్రి సమయాల్లో పరిస్థితిని అంచనా వేయకపోవడంతో వాహనాలు అదుపు తప్పుతున్నాయి ఇప్పటికైనా పంచాయతీరాజ్ ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించి రహదారులకు మరమ్మతులు చేసి సూచికలను ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

పై అధికారులకు సమస్యను తెలియజేస్తాం:

అన్వర్, ఆర్‌అండ్‌బీ ఏఈ

ఆర్మూర్ నియోజకవర్గంలో వివిధ మండలాల్లోని గ్రామాల రహదారులకు ఇరువైపులా ఏపుగా పెరిగిన ముళ్ల పొదలను తొలగించే దిశగా చర్యలు చేపడతాం. ప్రమాదాలు చోటు చేసుకోకుండా సూచికలను ఏర్పాటు చేస్తాం. పై అధికారులకు సమస్య గురించి తెలియజేస్తాం.


గుత్ప మూలమలుపు వద్ద ప్రమాదంలో దెబ్బతిన్న కారు

కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం

బాద్గుణ(నందిపేట్), న్యూస్‌టుడే: మండలంలోని బాద్గుణ గ్రామంలో సోమవారం సర్వసమాజ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్, ఎంపీ కవిత, ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం సర్వసమాజ్ నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి తమ గ్రామ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేశారన్నారు. స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.


కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న ప్రజలు

సీఎంఆర్ లక్ష్యం 64 శాతం పూర్తి

ఇందూరు సిటీ: జిల్లాలో సీఎంఆర్ లక్ష్యం సోమవారం నాటికి 64 శాతం పూర్తయింది. ఈ సీజన్‌లో మొత్తం 1.51 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని రైతుల నుంచి కొనుగోలు చేశారు. ఈ మొత్తాన్ని మిల్లర్లకు సీఎంఆర్ కింద అప్పగించగా 65 వేల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని అందించారు. మరో 35 వేల మెట్రిక్ టన్నులు అందించాల్సి ఉంది.

ఆంక్షలు లేకుండా జీవన భృతి ఇవ్వాలి

శివాజీనగర్: బీడీ పరిశ్రమలో పని చేస్తున్న బీడీ ప్యాకింగ్, బట్టి, టేకేదారులు, బీడీ కార్మికులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా అందరికి జీవనభృతి ఇవ్వాలని బీడీ, సిగార్స్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యనిర్వాహణ అధ్యక్షురాలు నూర్జహాన్ ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. సోమవారం నగరంలోని సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. బీడీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 3న కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపడతామన్నారు. జిల్లాలో అనేక మంది మహిళలు బీడీ పరిశ్రమపై ఆధారపడి బతుకుతున్నారన్నారు. బీడీ పరిశ్రమలో పని చేసే కార్మికులకు, ప్యాకింగ్ కార్మికులకు 10 రోజులు మాత్రమే పని దొరుకుతుందని దీంతో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ధర్నా కార్యక్రమంలో అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో యూనియన్ కార్యదర్శి గంగాధర్, బీడీ కార్మికురాలు సునీత పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా కార్యనిర్వాహణ అధ్యక్షురాలు నూర్జహాన్

నేడు ఎమ్మెల్సీచే సామాజిక భవనానికి శంకుస్థాపన

ఆలూర్ (ఆర్మూర్ గ్రామీణం), న్యూస్‌టుడే: ఎమ్మెల్సీ ఆకుల లలిత మంగళవారం (నేడు) ఆర్మూర్ మండలం ఆలూర్‌లో దేవాంగ సంఘం సామాజిక భవనానికి శంకుస్థాపన చేయనున్నట్లు కాంగ్రెస్ నాయకులు కల్లెం భోజారెడ్డి సోమవారం తెలిపారు. గ్రామంలో దేవాంగ సంఘం భవనం నిర్మాణానికి ఎమ్మెల్సీ రూ. 5 లక్షలు మంజూరు చేయించారని, ఉదయం పదిన్నర గంటలకు శంకుస్థాపనకు దేవాంగ సంఘం సభ్యులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు చౌల శ్రీనివాస్, రేగుల్ల శంకర్, కామని ప్రసాద్, రమేష్, నవీన్, గంగామోహన్‌లు తెలిపారు.



కాలమానిని ఆవిష్కరిస్తున్న ఏసీపీ శివకుమార్

కాలమానిని ఆవిష్కరణ

ఆర్మూర్, న్యూస్‌టుడే: ఈశ్వరీయ ప్రజాపిత బ్రహ్మకుమారి సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర కాలమానిని సోమవారం ఆర్మూర్‌లో ఏసీపీ శివకుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంస్థ కార్యకలాపాలను అభినందించారు. సంస్థ ప్రతినిధి దీప, సుంకె శ్రీనివాస్, కుంట గంగామోహన్ పాల్గొన్నారు.

ఆర్మూర్

జీవో జారీ సరే.. బాధ్యతల స్వీకరణ లేదే..

కార్పొరేషన్, న్యూస్‌టుడే: నగర పాలక సంస్థ ఏసీపీ-1గా జలేందర్‌రెడ్డిని నియమిస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేసి చాలా రోజులు అవుతున్న ఆయన బాధ్యతలు చేపట్టడం లేదు. ఇది వరకు ఏసీపీగా పని చేసిన ఉమా దేవి సెలవుపై వెళ్లడంతో డీటీసీపీ జలేందర్‌రెడ్డికి ఏసీపీగా అదనపు బాధ్యతలు అప్పగించారు. నిజామాబాద్, కామారెడ్డి డీటీసీపీగా విధులు నిర్వహిస్తున్నారు. మున్సిపల్ బాధ్యతలు చేపడితే విధులు నిర్వహించడం భారంగా మారుతుంది. ఇలాంటి తరుణంలో ఆయన బాధ్యతలు చేపట్టలేకపోతున్నారని తెలుస్తోంది.

రైతు సంక్షేమానికి తెరాస కృషి

ఆర్మూర్ (గ్రామీణం), (న్యూస్‌టుడే): పంటల సాగుకు నిరంతర విద్యుత్తును అందిస్తున్న తెరాస ప్రభుత్వం రైతు సంక్షేమానికి కృషి చేస్తుందని ఆర్మూర్ నియోజకవర్గ తెరాస ఇన్‌ఛార్జి రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆర్మూర్ మండలం పెర్కిట్‌లోని ప్రధాన కూడలి వద్ద సోమవారం ఆయన సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఇట్టెడి భాజన్న, మండల తెరాస అధ్యక్షులు ఇట్టెడి లింగారెడ్డి, సొసైటీ ఛైర్మన్ నమ్ము చిన్నారెడ్డి, తెరాస నాయకులు లక్ష్కార్ నారాయణ, గంగారెడ్డి, నయీం, భట్టునరేందర్, కె.సి.ముత్తెన్న, గంగారెడ్డి, రవి, రైతులు పాల్గొన్నారు.



ఆర్మూర్‌లో కేక్ కోస్తున్న మున్సిపల్ ఛైర్ పర్సన్ స్వాతిసింగ్ బబ్లూ, మహిళలు



నందిపేట్‌లోని జూడ చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు



కేక్ కత్తిరించి శుభాకాంక్షలు తెలుపుతున్న సీఐ సీతారాం

అంబరాన్నంటిన సంబరాలు

ఘనంగా కొత్త సంవత్సర వేడుకలు

ఆర్మూర్ పట్టణం, న్యూస్‌టుడే: ఆర్మూర్‌లో మున్సిపల్ ఛైర్ పర్సన్ స్వాతిసింగ్ బబ్లూ ఆధ్వర్యంలో మహిళలు కొత్త సంవత్సర సంబరాలు జరుపుకున్నారు. కేక్ కోసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

ఆర్మూర్ పట్టణం : కొత్త సంవత్సరం సందర్భంగా సోమవారం ఆర్మూర్‌లోని ఆలయాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. సిద్ధులగుట్ట శివాలయంలో అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీశ్రీశ్రీ మంగిరాములు మహారాజ్, శ్రీ నందీశ్వర మహారాజ్‌లకు పాదపూజను చేశారు. ఈ సందర్భంగా అన్న ప్రసాద వితరణ జరిగింది. కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ శేఖర్‌రెడ్డి, సుమన్, కిషన్, చక్రవర్తి, బోండ్ల ఆనంద్, రాముగౌడ్, నర్సయ్య, భక్తులు పాల్గొన్నారు.



మహారాజులకు పాదపూజ నిర్వహిస్తున్న భక్తులు

నందిపేట్ : మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఉదయం దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. క్రైస్తవులు ఆదివారం అర్ధరాత్రి వరకు సంవత్సరాంతర ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం కేక్ కోసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

శాంతి భద్రతలు కాపాడాలి

ఆర్మూర్ (గ్రామీణం), (న్యూస్‌టుడే): ప్రజలతో స్నేహంగా మెదులుతూ శాంతి భద్రతలు కాపాడాలని ఆర్మూర్ సీఐ సీతారాం పోలీసు సిబ్బందికి సూచించారు. సోమవారం ఆర్మూర్ పోలీసుస్టేషన్‌లో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కోసి సిబ్బందికి పంచిపెట్టారు. విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉంటూ శాంతిభద్రతల కోసం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్సైలు యాకూబ్, గోపి, పోలీసులు పాల్గొన్నారు.



ర్యాలీగా వెళ్తున్న అయ్యప్ప భక్తులు

అయ్యప్ప భక్తుల ప్రదర్శన

మాక్లూర్, న్యూస్‌టుడే: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సోమవారం అయ్యప్ప భక్తులు ద్విచక్ర వాహనాలపై ప్రదర్శన నిర్వహించారు. మాక్లూర్‌లోని రామాలయం నుంచి మాదాపూర్ వరకు ర్యాలీగా వెళ్లారు. అక్కడ రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కస్తూర్బా పాఠశాల సమీపంలోని గుట్టకు చేరుకొని జెండా పాతారు. అయ్యప్ప ఆలయ నిర్మాణం విషయమై చర్చించారు. కార్యక్రమంలో గంగారాం, శ్రీనివాస్, రవికాంత్ పాల్గొన్నారు.



అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న సభ్యులు

మహర్‌ల పోరాట స్మృతిగా శౌర్య దివస్

ఆర్మూర్, న్యూస్‌టుడే: భీంకోరేగావ్ యుద్ధం జరిగి 200 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆర్మూర్‌లో సోమవారం శౌర్యదివస్‌ను నిర్వహించారు. మహర్‌ల పోరాటస్మృతిగా ప్రతి సంవత్సరం జనవరి ఒకటిన మాల కులస్తులం శౌర్య దివస్‌ను జరుపుకుంటామని అంబేడ్కర్ యువజన సంఘం ప్రతినిధులు తెలిపారు. ఆర్మూర్‌లో డా॥అంబేడ్కర్ విగ్రహానికి, భీంకోరేగావ్ స్తూపం ప్రతిమకు పూలమాలలు వేశారు. దళిత బహుజన నాయకులు గుమ్మడి చంద్రయ్య, పింజ భూమేశ్వర్, కోల వెంకటేష్, కొక్కెర భూమన్న, సాయిబాబాగౌడ్, నర్సారెడ్డి, సునీల్ పాల్గొన్నారు.



ఆర్మూర్ పురపాలక కార్యాలయం

ఆర్మూర్ పురపాలక అధికారుల ఫోన్ నెంబర్లు:

* కమిషనర్ - ఎ.శైలజ - 98499 04276
* మేనేజర్ - రామకృష్ణ - 98499 81643
* డీఈ - పీరాజు - 98493 71147
* ఏఈ - దీప్‌చంద్ - 98499 04273
* శానిటరీ ఇన్స్‌పెక్టర్ - 98493 71047
* పుర ప్రణాళిక అధికారి - దేవానంద్ - 98499 81642
* బిల్డింగ్ ఇన్స్‌పెక్టర్ - రాజేంద్రప్రసాద్ - 98493 70736
* బిల్డింగ్ ఇన్స్‌పెక్టర్ - హరీష్ - 80998 67771
* రెవెన్యూ అధికారి - వెంకన్న - 98499 81964
* సీనియర్ అసిస్టెంట్ (ఎస్టాబ్లిష్‌మెంట్) - ఎం.ప్రకాష్ - 98493 71291
* సీనియర్ అసిస్టెంట్ (ఇంజనీరింగ్) - శంకర్ - 90595 27277
* మెప్మా టీఎంసీ - ఉదయశ్రీ - 97013 85654

(న్యూస్‌టుడే, ఆర్మూర్)

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

కంఠేశ్వర్, న్యూస్‌టుడే: నగరంలోని జిల్లా విద్యాశాఖా కార్యాలయంలో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ యూనియన్ (టీపీటీఎఫ్) కాలమానిని, దైనందినిని జిల్లా విద్యాశాఖాధికారి నాంపల్లి రాజేశ్ సోమవారం ఆవిష్కరించారు. అనంతరం టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వెనిగళ్ల సురేష్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యలపై డీఈవోతో చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయ సర్వీసులను క్రమబద్ధీకరించాలన్నారు. అన్ని పాఠశాలల్లో అల్పాహారం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సర్వశిక్ష అభియాన్ ద్వారా మంజూరైన పాఠశాల గ్రాంట్లను వెంటనే విడుదల చేయాలన్నారు. జిల్లా విద్యాధికారి నాంపల్లి రాజేశ్‌కు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి పల్ల సత్యనారాయణ, గౌరవ అధ్యక్షుడు గిరిబాబు, లింబాద్రి, భిక్షపతి, అరవింద్, చందర్, ఫారుఖ్ పాల్గొన్నారు.

బస్సుల సమయాలు

హైదరాబాద్ (సికింద్రాబాద్)

ఎక్స్‌ప్రెస్: ఉదయం అయిదు గంటల నుంచి రాత్రి ఏడు గంటల దాకా ప్రతి 15 నిమిషాలకు

సూపర్ లగ్జరీ: 6.00, 7.00, 8.30, 10.00, 14.30, 15.30, 16.00, 18.00

డీలక్స్: 4.00, 5.00, 6.30, 8.30, 13.00, 13.30, 14.15, 16.30

విజయవాడ: 14.00 ★★★ **పామూరు:** 16.00 ★★★ **గుంటూరు:** 18.30 ★★★ **భద్రాచలం:** 16.05, 17.10, 19.45 **గోదావరిఖని:** 15.30 ★★★ **షిర్డి:** 18.30 ★★★ **ముంబయి:** 12.00 **మంచిర్యాల:** 11.30, 13.00, 14.30 **ఆదిలాబాద్:** 8.40, 9.00, 10.30, 10.40, 10.45, 12.00, 12.50, 13,55, 14.00 ★★★ **ముథోల్ (బాసర):** 5.45, 8.00 ★★★ **వేములవాడ:** 6.00 ★★★ **నిర్మల్:** ప్రతి 20 నిమిషాలకు ★★★ **నిజామాబాద్:** ప్రతి అయిదు నిమిషాలకు ★★★ **వరంగల్ (హన్మకొండ):** ఉదయం నాలుగు నుంచి రాత్రి ఎనిమిది గంటల దాకా ప్రతి పది నిమిషాలకు **- న్యూస్‌టుడే, ఆర్మూర్**

చక్కెర పరిశ్రమలను తెరిపించాలి

శివాజీనగర్, న్యూస్‌టుడే: జిల్లాలో ఉన్న చక్కెర పరిశ్రమలకు పూర్వ వైభవం తీసుకురావాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి భాస్కర్ అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెరాస అధికారంలోకి వస్తే నిజామాబాద్ జిల్లాలో చక్కెర పరిశ్రమలకు పూర్వ వైభవం కల్పిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వ పెద్దలు నేటికి నిమ్మకు నీరెత్తనట్టుగా వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. చక్కెర పరిశ్రమలో పని చేసిన కార్మికులకు 2 సంవత్సరాలుగా వేతనాలు లేక దుర్భర జీవితాన్ని వెళ్లదీస్తున్నారని, జిల్లాలోని మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలు స్పందించకపోవడంపై ప్రజల పట్ల ఎంత ప్రేమ ఉందో తెలుస్తుందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి జిల్లాలో మూతబడ్డ చక్కెర పరిశ్రమలను తెరిపించి జిల్లా అభివృద్ధికి తోడ్పాటు అందించాలని డిమాండు చేశారు. ఈ సమావేశంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గంగారెడ్డి, గంగాధర్, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు అభిలాష్, పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షులు వరదయ్య, తదితరులు పాల్గొన్నారు.

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

బోర్గం(మాక్లూర్ గ్రామీణం), న్యూస్‌టుడే: రాష్ట్రంలోని కార్మికులందరికి పీఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని ఇఫ్టూ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసు డిమాండ్ చేశారు. సోమవారం బోర్గం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... బంగారు తెలంగాణ నిర్మిస్తామని మాట్లాడుతున్న కేసీఆర్ రాష్ట్రంలో కార్మికుల సంక్షేమంపై దృష్టి సారించాలని కోరారు. సమావేశంలో నాయకులు సూర్య శివాజీ, దేశెట్టి సాయరెడ్డి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న దాసు

బాన్సువాడ

నేడు తెలంగాణ సాంస్కృతిక సంబరాలు

బాన్సువాడ పట్టణం, న్యూస్‌టుడే: తెలంగాణ సాంస్కృతిక సంబరాలు బాన్సువాడలో మంగళవారం నిర్వహిస్తున్నట్లు మార్కెట్ కమిటీ ఛైర్మన్ నార్లసురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల విద్యార్థులతోపాటు ఆసక్తి గల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి ముఖ్యతిధిగా విచ్చేస్తునట్లు తెలియజేశారు.

నేడు మంత్రి పర్యటన

బాన్సువాడ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని దేశాయిపేట్, చిన్నరాంపూర్, పోచారం, తాడ్కోల్ గ్రామాల్లో మంగళవారం మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి పలు అభివృద్ధి పనులను శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నట్లు తెరాస మండల అధ్యక్షుడు మోహన్‌నాయక్ తెలిపారు. దేశాయిపేట్‌లో మిషన్ భగీరథ పథకంలో ఇంటింటికి నల్లాల ప్రారంభోత్సవం, రాంపూర్‌తండాల గ్రంథాలయం, పోచారంతండాలో పాలీహౌజ్‌కు శంకుస్థాపన, తాడ్కోల్‌లో డ్వాక్రా సంఘ భవనం ప్రారంభం, సీసీ రోడ్లకు శంకుస్థాపన ఉంటాయన్నారు.

కొత్త ఆహార పట్టిక అమలు



కస్తూర్బా పాఠశాలలో భోజనం చేస్తున్న విద్యార్థినులు

బీర్కూర్, న్యూస్‌టుడే: కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో కొత్త ఆహార పట్టిక అమలు చేపట్టారు. సోమవారం బీర్కూర్ మండలంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో కొత్త ఆహార పట్టికను ప్రారంభించి విద్యార్థినులకు భోజనం పెట్టామని పాఠశాల ప్రత్యేకాధికారిణి గీత తెలిపారు. ప్రతి నెలలో 1,3,5వ ఆదివారాల్లో మధ్యాహ్నం, 2,4 బుధవారాల్లో రాత్రి పూట చికెన్‌తో భోజనం, నెలలో 2,4వ ఆదివారాల్లో మధ్యాహ్నం మేక మాంసం, వారంలో ఆరు రోజులు బుధవారం మినహా అరటి పండు లేదా సీజనల్ పండ్లను విద్యార్థినులకు అందిస్తామన్నారు.

చివరి ఆయకట్టుకు సాగు నీరందిస్తాం



కిష్టాపూర్‌లో పెద్ద చెరువును పరిశీలిస్తున్న తహసీల్దారు

బీర్కూర్, న్యూస్‌టుడే: నిజాంసాగర్ ద్వారా విడుదలయ్యే నీటితో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తామని తహసీల్దారు కిష్ట్యానాయక్ అన్నారు. సోమవారం మండలంలోని బీర్కూర్, కిష్టాపూర్, చించోల్లి గ్రామాల్లోని చెరువులు, నిజాంసాగర్ ఉప కాల్వలను రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ..యాసంగిలో పంటసాగు చేసుకునే చివరి ఆయకట్టు రైతులకు సాగునీటిని అందిస్తున్నామన్నారు. 25, 26, 27 నిజాంసాగర్ ఉప కాల్వల ద్వారా చెరువుల్లోకి నీరు నింపుతున్నామన్నారు.

బాన్సువాడలో సినిమా సందడి

బాన్సువాడ గ్రామీణం, న్యూస్‌టుడే: అమృతం టీవీ సీరియల్ హాస్యనటుడు హర్షవర్దన్ దర్శకత్వంలో శ్రీముఖి హీరోయిన్‌గా నిర్మిస్తున్న గుడ్ అగ్లీ బ్యాడ్ సినిమా బాన్సువాడ శివారులో సోమవారం చిత్రీకరించారు. హీరోయిన్ శ్రీముఖి పల్లెవెలుగు బస్సు దిగి రిక్షా కోసం ఎదురుచూస్తున్న సన్నివేశాన్ని దర్శకుడు చిత్రీకరించారు. షూటింగ్ జరుగుతున్న విషయం తెలుసుకున్న స్థానికులు చిత్రీకరణను చూడడానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. హీరోయిన్ను చూడడానికి స్థానికులు ఆరాట పడ్డారు. సెల్ఫీలు దిగడానికి ప్రయత్నించారు. షూటింగ్‌ను రహస్యంగా చిత్రీకరించాలనుకున్న యూనిట్ బృందానికి స్థానికులు రాకతో ఇబ్బందులు ఎదురయ్యాయి.



కొయ్యగుట్ట వద్ద బస్సు దిగి రిక్షా పిలుస్తున్న హీరోయిన్ శ్రీముఖి

పల్లెల్లో విద్యార్థినుల సేవలు

ప్రభుత్వ పథకాలపై గ్రామస్థులకు అవగాహన

బాన్సువాడ గ్రామీణం, న్యూస్‌టుడే: కా కోసం కాదు.. మీ కోసం.. ఇది జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) నినాదం. సేవలోని పరమార్థాన్ని విద్యార్థి దశలోనే గ్రహిస్తే దేశంపై గౌరవం, సమాజం పట్ల బాధ్యత పెరుగుతుంది. గత వారం రోజులుగా మండలంలోని సోమేశ్వర్ గ్రామంలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో విద్యార్థులు శ్రమదాన కార్యక్రమాలు చేపట్టారు. బాన్సువాడ బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు వారం రోజుల పాటు గ్రామంలో ఉంటూ ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన, శ్రమదాన కార్యక్రమాలు చేపట్టారు. ఉచిత నిర్బంధ విద్య, పర్యావరణ పరిరక్షణలో భాగంగా చెట్ల పెంపకం, మరుగుదొడ్లపై సర్వే, ఎయిడ్స్ నిర్మూలన, మొక్కల పెంపకం, మూఢ నమ్మకాలు, బాలిక విద్య, జనాభా నియంత్రణ, నీటి వినియోగం, పారిశుద్ధ్యం, అక్షరాస్యత, పచ్చదనం పరిశుభ్రత తదితర అంశాలపై గ్రామస్థులకు అవగాహన కల్పిస్తున్నారు.



శ్రమదానం చేస్తున్న వలంటీర్లు



ఎన్ఎస్ఎస్ వలంటీర్లు



ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ

మూఢ నమ్మకాలపై..

సరోజ, సీఈసీ



మూఢ నమ్మకాలపై గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ గ్రామస్థులకు అవగాహన కల్పించాం. ఎయిడ్స్ నిర్మూలన, మూఢ నమ్మకాలు, పారిశుద్ధ్యం తదితర వాటిపై ర్యాలీలు తీసి ప్రచారం కల్పించాం. పరిసరాలు పరిశుభ్రతపై అవగాహన కల్పించాం.

స్వచ్ఛ భారత్..

సుజాత, ఎంపీసీ



వారం రోజుల పాటు గ్రామంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేపట్టాం. పాఠశాల, అంగన్‌వాడీ, గ్రామ పంచాయతీ, హనుమాన్ ఆలయంతో గ్రామంలో ప్రధాన కూడళ్ల వద్ద పిచ్చిమొక్కలు, చెత్తాచెదారాన్ని తొలగించాం. గ్రామస్థులు ఆప్యాయత మరువలేనిది.

గ్రామస్థుల స్పందన బాగుంది..

స్రవంతి, బైపీసీ



మేం వారం రోజుల్లో పల్లె ప్రజల జీవనం గురించి చాలానే తెలుసుకున్నాం. సేవా దృక్పథం ఉంటే ఎవరికైనా సహకారం అందుతుందని గ్రామస్థులు నిరూపించారు. సర్వేలతో గ్రామస్థుల్లో చైతన్యం నింపే ప్రయత్నం చేశాం. భవిష్యతులో సేవా కార్యక్రమాల్లో పాల్గొంటా.

వీధులన్నీ శుభ్రం..

మహేశ్వరి, హెచ్ఈసీ



గ్రామంలో వీధులను శుభ్రం చేస్తుంటే గ్రామస్థుల్లో ఒకరకమైన ఆనందం కనిపించింది. మరుగుదొడ్ల వినియోగంపై సర్వే చేశాం. కొద్ది రోజుల్లోనే గ్రామీణ జీవన విధానంపై అవగాహన కలిగింది. ఎక్కడ సేవ చేయాల్సి వస్తే అక్కడికి వెళ్లి సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకుంటా.

కొత్త సంవత్సర వేడుకలు



బాన్సువాడలో అభిషేకం చేస్తున్న గురుస్వాములు

బీర్కూర్, న్యూస్‌టుడే: బీర్కూర్ మండలంలోని ఆయా గ్రామాల్లో ఆదివారం రాత్రి నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. బీర్కూర్ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో యువకులు నృత్యాలు చేస్తు కేరింతలు కొడుతూ ఆనందంగా కొత్త సంవత్సరాన్ని స్వాగతించారు. బీర్కూర్ కస్తూర్బా గాంధీ, బీసీ గురుకుల పాఠశాల, బీసీ బాలుర వసతి గృహంలో విద్యార్థినులు చేసిన నృత్యాలు ఆహుతులను అలరించాయి.

తెలంగాణ తిరుమలకు పోటెత్తిన భక్తులు

బీర్కూర్ శివారులోని తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానానికి వేలాది మంది భక్తులు పోటెత్తారు. ఉదయాన్నే భక్తులు భారీగా తరలివచ్చి వరుసలో నిలబడి శ్రీవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వర స్వామికి అర్చనలు, అభిషేక ప్రత్యేక పూజలు చేశారు. కొత్త సంవత్సరంలో అంత శుభం జరగాలని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. బీర్కూర్, తిమ్మాపూర్ చర్చిలలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.

నెమ్లి, దుర్కి, రాములగుట్ట తండా(నస్రుల్లాబాద్): నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని నస్రుల్లాబాద్ మండలంలోని ఆలయాలు సోమవారం భక్తులతో కిటకిటలాడాయి. నెమ్లి సాయిబాబా ఆలయం, దుర్కి సోమలింగేశ్వరాలయం, రాములగుట్ట తండాలోని రామాలయం, మైలారంలోని రాజరాజేశ్వరాలయాల్లో భక్తుల సందడి నెలకొంది. ఈ ఏడాది అంతా తమకు మంచే జరగాలని కోరుకుంటూ.. ఉదయం నుంచే భక్తులు ఆలయాలకు బారులు తీరారు. ప్రత్యేక పూజలు నిర్వహించి, తమ మొక్కులను తీర్చుకున్నారు.



నెమ్లి సాయి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు



బీర్కూర్ తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానంలో పూజలు చేసేందుకు బారులు తీరిన భక్తులు



తిమ్మాపూర్ చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు చేస్తున్న క్రైస్తవులు

బాన్సువాడ



బిచ్కుంద సీఐగా నాగం రవీందర్

బిచ్కుంద, న్యూస్‌టుడే: బిచ్కుంద సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా నాగం రవీందర్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన నిజామాబాద్ జిల్లా వన్‌టౌన్ సీఐగా పనిచేసి ఇక్కడికి వచ్చారు. బిచ్కుంద సీఐ సర్దార్‌సింగ్ కామారెడ్డి డీసీఆర్‌బీకి బదిలీ అయ్యారు. శాంతిభద్రతలు పరిరక్షించడానికి ప్రాధాన్యం ఇస్తానని తెలిపారు.

నేడు తెలంగాణ సాంస్కృతిక సంబరాలు

బాన్సువాడ పట్టణం, న్యూస్‌టుడే: తెలంగాణ సాంస్కృతిక సంబరాలు బాన్సువాడలో మంగళవారం నిర్వహిస్తున్నట్లు మార్కెట్ కమిటీ ఛైర్మన్ నార్లసురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల విద్యార్థులతోపాటు ఆసక్తి గల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి ముఖ్యతిథిగా విచ్చేస్తున్నట్లు తెలియజేశారు.


ధర్నా చేస్తున్న బాధితులు, గ్రామస్థులు

శిశువు మృతిపై గ్రామస్థుల ఆందోళన

● వైద్య సిబ్బందిపై ఆగ్రహం

● విచారణ జరుపుతామన్న ఎస్‌పీహెచ్‌వో

మోస్రా, వర్ని, (రుద్రూర్), న్యూస్‌టుడే: పండంటి బిడ్డకు జన్మనిస్తానని అనుకున్న తల్లికి కడుపుశోకం మిగిలింది. గర్భంలోనే శిశువు మృతి చెందడంతో కన్నీరు పర్యంతమయ్యింది. దీంతో ఆగ్రహించిన బాధితులు, గ్రామస్థులు ఆందోళన చేశారు. మండలంలోని మోస్రా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి బాధితులు, గ్రామస్థులు సోమవారం తరలివెళ్లారు. ప్రధాన ద్వారం వద్ద బైఠాయించి ధర్నా చేశారు. వైద్య సిబ్బందికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్య సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే సకాలంలో సరైన వైద్యం అందక శిశువు మృతి చెందిందని మండిపడ్డారు. వైద్య సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. వైద్యుడు ఎప్పుడూ ఆరోగ్య కేంద్రంలో ఉండకపోవడంతో ఎన్నో అనర్థాలు చోటు చేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యాధికారి షంషుద్దీన్ సక్రమంగా విధులకు హాజరుకావడం లేదని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని ఆరోపించారు. బాధితులు, గ్రామస్థుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన మేకల నరేష్ భార్య మేకల పద్మ శనివారం పురిటి నొప్పులతో బాధపడుతుండగా.. ఉదయం పది గంటలకు ఆరోగ్య కేంద్రానికి తీసుకొచ్చారు. ఫార్మాసిస్ట్, స్టాఫ్ నర్సు, ఏఎన్ఎం పర్యవేక్షణలో గర్భిణికి చికిత్స చేశారు. మధ్యాహ్నం రెండు గంటల సమయంలో గర్భిణి పరిస్థితి గమనించి నిజామాబాద్ ప్రాంతీయ ఆసుపత్రికి 108 అంబులెన్స్‌లో పంపించారు. అక్కడి వైద్యులు గర్భంలోనే శిశువు హృదయ స్పందన గురించి స్కానింగ్‌లు నిర్వహించారు. అనంతరం ప్రసవం చేశారు. మృతి చెందిన మగ శిశువు జన్మించింది. దీంతో గర్భిణి కుటుంబ సభ్యులు మృతి చెందిన శిశువును గ్రామానికి అదే రోజు తీసుకొచ్చి అంత్యక్రియలు చేశారు. సోమవారం స్థానిక ఆరోగ్య కేంద్రంలో ఆందోళన చేపట్టారు. ఇక్కడి వైద్య పర్యవేక్షణ లోపంతోనే శిశువు మృతి చెందిందని, నాలుగు గంటల పాటు కేంద్రంలో ఉంచుకుని ఎలాంటి మెరుగైన వైద్యం అందించలేదని మండిపడ్డారు. సంఘటన స్థలానికి ఎస్‌పీహెచ్‌వో విద్య చేరుకుని బాధితులతో మాట్లాడారు. విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. అదే సమయంలో వచ్చిన స్టాఫ్ నర్సుపై పలువురు మహిళలు ఆగ్రహించారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని, బాధితులకు ప్రభుత్వం నుంచి న్యాయం చేకూర్చే విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు కేంద్రంలో వైద్య సిబ్బందిని తొలగించి కొత్త సిబ్బందిని ఏర్పాటు చేయాలని గ్రామస్థులు వినతిపత్రం అందజేశారు.

బీర్కూర్ కబుర్లు

బీర్కూర్, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం గర్భిణులకు ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వైద్యాధికారి దిలీప్‌కుమార్ తెలిపారు.

బీర్కూర్: లయన్స్ క్లబ్ ఆఫ్ బీర్కూర్ ఆధ్వర్యంలో మంగళవారం లయన్స్ క్లబ్ కార్యాలయంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు లయన్స్ క్లబ్ మండలాధ్యక్షుడు కిషోర్ చెప్పారు.

బీర్కూర్: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఉపాధి పనులపై క్షేత్ర సహాయకులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీవో భరత్‌కుమార్ పేర్కొన్నారు.

బీర్కూర్: మండల కేంద్రంలోని ఆరోగ్య ఉప కేంద్రంలో మంగళవారం ఆశా నోడల్ మండల సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఆశా నోడల్ మండలాధికారిణి కృష్ణవేణి సోమవారం ఒక ప్రకటనలో సూచించారు.

రైతు సంక్షేమానికి పెద్దపీట

నస్రుల్లాబాద్, న్యూస్‌టుడే: సీఎం కేసీఆర్ రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని ఏఎంసీ ఛైర్మన్ పెరిక శ్రీనివాస్ అన్నారు. సోమవారం నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో సీఎం కేసీఆర్, మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి చిత్రపటాలకు రైతులు, తెరాస నాయకులు క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎంసీ ఛైర్మన్ శ్రీనివాస్ విలేకరులతో మాట్లాడారు. నిరంతరాయంగా 24గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేసేలా నిర్ణయం రైతు తీసుకొని తాను రైతుల పక్షపాతినని మరోసారి చాటుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ సాయిలు యాదవ్, సర్పంచి సాయిలు, ఎంపీటీసీ సభ్యుడు కంది మల్లేష్, తెరాస మండలాధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు మైశాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

హన్మాజీపేట్(బాన్సువాడ గ్రామీణం): రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం వ్యవసాయానికి 24 గంటల విద్యుత్తు సరఫరా చేస్తున్నట్లు రైతు మండల సమన్వయకర్త సంగ్రాం నాయక్ అన్నారు. సోమవారం మండలంలోని హన్మాజీపేట్ గ్రామంలో రైతులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో విద్యుత్తు కోతలతో పంటలు ఎండిపోయి రైతులు అప్పుల పాలయ్యారని, ప్రస్తుతం ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ఎక్కువ శ్రద్ధ వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతు సమన్వయకర్త సుభాష్, రైతులు సుధాకర్‌రెడ్డి, సాయిరాం, సాయిలు, గంగారాం తదితరులు పాల్గొన్నారు.

కోటగిరి: కోటగిరి మండలంలోని తెరాస నాయకులు, రైతులు సోమవారం కేసీఆర్ చిత్ర పటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ప్రభుత్వం వ్యవసాయ రంగానికి 24 గంటల పాటు నిరంతరాయ విద్యుత్‌ను సరఫరా చేయడంతో హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సులోచన, జడ్పీటీసీ సభ్యుడు శంకర్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ శంకర్‌పటేల్, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌రావు, తెరాస మండలాధ్యక్షుడు ఎజాజ్‌ఖాన్, సర్పంచి స్వరూప తదితరులు పాల్గొన్నారు.

రుద్రూర్: సీఎం కేసీఆర్ కృషితో దశాబ్దాల కరెంటు కష్టాలకు చరమగీతం పలికినట్లయ్యిందని మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెరాస నేతలు మాట్లాడారు. అన్నదాతకు అండగా ప్రభుత్వం నిలుస్తుందన్నారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సమావేశంలో తెరాస మండల అధ్యక్షుడు పత్తి లక్ష్మణ్, విండో ఛైర్మన్ పత్తిరాము, మండల యూత్ తెరాస అధ్యక్షుడు లాల్ మహ్మద్, ఉపసర్పంచి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.


రుద్రూరులో...


కేసీఆర్, మంత్రి చిత్ర పటానికి క్షీరాభిషేకం చేస్తున్న రైతులు, తెరాస నాయకులు


హన్మాజీపేట్‌లో..


కోటగిరిలో...

నాటి ఆనవాళ్లకు ఆదరణ కరవు



బీర్కూర్, న్యూస్‌టుడే: నవాబుల కాలంలో నిర్మించిన బురుజులు నేటికి చెక్కు చెదరకుండా చరిత్రకు ఆనవాళ్లుగా మారాయి. చూసేవారిని అబ్బురపరిచే విధంగా బురుజులు ఉన్నాయి. బీర్కూర్ మండల కేంద్రంతో పాటు కిష్టాపూర్, బైరాపూర్, తదితర గ్రామాల్లో ఇప్పటికి అందరిని అబ్బుర పరుస్తున్నాయి. అప్పట్లో ఈ ప్రాంతాన్ని పాలించే రాజులు తమ సంస్థానాలపై ఇతర రాజులు, నవాబులు దండెత్తకుండా కదలికలను ముందుగానే పసిగట్టేందుకు ఈ బురుజుల నిర్మాణం చేపట్టారని చరిత్రకారులు చెబుతున్నారు. బాగా ఎత్తుగా నిర్మించిన ఈ బురుజులపై లోపలికి వెళ్లకుండా పైకి ఎక్కడానికి వీలుగా నిర్మించిన మెట్లు సైతం కూడా చెక్కు చెదరకుండా ఉన్నాయి. గ్రామాల్లో రాత్రుల వేళల్లో దొంగలు రాకుండా సైనికులు బురుజులపై గస్తీని నిర్వహించేవారని పెద్దలు పేర్కొంటున్నారు. ఎంతో చరిత్ర కలిగి ప్రాధాన్యం ఉన్న బురుజులను పరిరక్షించాల్సిన బాధ్యత పాలకులు, అధికారులపై ఉంది. కొన్ని చోట్ల బురుజులు వర్షానికి తడిసి బురుజుల పైనుంచి రాళ్లు కింద పడటంతో ప్రజలు భయాందోళనకు గురైతున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని ఆందోళన చెందుతున్నారు. పర్యాటక శాఖ అధికారులు స్పందించి శిథిలావస్థలో ఉన్న బురుజులను పరిరక్షించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.


బైరాపూర్‌లో బురుజ పైనుంచి పడుతున్న రాళ్లు


కిష్టాపూర్‌లో కూలిన బురుజు

ఘనంగా పడిపూజ

బాన్సువాడ, న్యూస్‌టుడే: బాన్సువాడ అయ్యప్ప ఆలయంలో పడిపూజను ఘనంగా నిర్వహించారు. తేనె, పంచామృతం, నెయ్యి, పాలు, పెరుగు తదితర వస్తువులతో అభిషేకాలను అర్చకులు సోనిశర్మ చేయించారు. ఈ సందర్భంగా భజన, అన్నదానం చేశారు. ఇందులో జ్ఞాన సరస్వతి ఆలయ కమిటీ అధ్యక్షుడు పోచారం శంభురెడ్డి, సొసైటీ ఛైర్మన్ ఎర్వల కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ నార్ల సురేష్, జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ శ్రీనివాస్‌యాదవ్, మాసాని శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రుద్రూర్: మండల కేంద్రంలోని వీరభద్ర ఆలయంలో అయ్యప్ప దీక్షాధారులు సోమవారం పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప నామస్మరణతో ఆలయం మారుమోగింది. భజనలు, భక్తిపాటలతో దీక్షాధారులు ఆలయంలో భక్తి పారవశ్యాన్ని నింపారు. అనంతరం గురుస్వాములు ఇరుముడులు వేశారు.


ఇరుముడులతో అయ్యప్ప దీక్షాధారులు